మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 214 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 4-11-2026 పేజీలు 15 వేల 5/-

మహారాష్ట్రను ఒప్పించాల్సిందే

152 మీటర్లు కుదరకపోతే 150 మీటర్లు

ఆ రాష్ట్రం అడిగిన వివరాలన్నీ ఇవ్వండి

తుమ్మిడిహెట్టిపై సమీక్షలో సీఎం రేవంత్



హైదరాబాద్, నవంబరు 3: మీడియా టుడే

తుమ్మిడిహెట్టి బ్యారేజీని 152 మీటర్లతో, లేదంటే 150 మీటర్లతోనైనా కట్టేందుకు మహారాష్ట్రను ఒప్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ముంపుపై ఆ రాష్ట్రం సంతృప్తి చెందేలా అవసరమైన గణాంకాలు, సమాచారం మొత్తం అందించాలని స్పష్టం చేశారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి తుమ్మిడిహెట్టి బ్యారేజీపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. మహారాష్ట్రతో ఇటీవల జరిపిన చర్చలు, సంబంధిత అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్దేశిత లక్ష్యం మేరకు నీటిని తరలించాలంటే తుమ్మిడిహెట్టి వద్ద వార్ధా, వైన్‌గంగ సంగమ ప్రాంతంలో లంబాకారంలో 152 మీటర్లతో బ్యారేజీ కట్టాల్సి ఉంటుందని సీఎం గుర్తు చేశారు. 150 మీటర్లతోనైనా నిర్మాణానికి మహారాష్ట్ర సమ్మతి పొందాలని, ఆ దిశగానే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆ రాష్ట్రంతో సంప్రదింపులు జరపాలని, ఈ ప్రక్రియలో జాప్యం వద్దని స్పష్టం చేశారు. ఇక ముంపునకు సంబంధించిన సమగ్ర వివరాలపైనే దృష్టి సారించాలని సీఎం అధికారులకు సూచించారు. పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలన్నారు. 148 మీటర్ల ఎత్తుతో కడితే ఏ మేరకు ముంపు ఉంటుంది, 149, 150, 152 మీటర్లతో కడితే ఎలా ఉంటుందన్న కచ్చితమైన లెక్కలను మహారాష్ట్రకు అందించాలని ఆదేశించారు. 152 మీటర్లతో కట్టినా, 150 మీటర్లతో కట్టినా గ్రామాలకు ముంపు ఉండదని, వార్ధా, వైన్‌గంగ సంగమ ప్రాంతంలో నిర్మిస్తేనే ముంపు తీవ్రత తక్కువగా ఉంటుందని అధికారులు సీఎంకు నివేదించారు. దీనిపై కేంద్ర సంస్థల అధ్యయన నివేదికలను మహారాష్ట్రకు అందించాలని సీఎం ఆదేశించారు. మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో ఉంచడానికి సిద్ధమని స్పష్టం చేశారు. భూముల ముంపుపై మహారాష్ట్ర సర్వే చేయించుకున్నా అభ్యంతరం లేదని, దానికి సహకరించాలి అధికారులకు సూచించారు.

నిరసన పేరుతో స్థలాన్ని శాశ్వతంగా ఆక్రమించలేరు

ఢిల్లీలో గత నెల ఆందోళనలపై సుప్రీం కోర్టు అభ్యంతరం



న్యూఢిల్లీ, నవంబరు 3: మీడియా టుడే

నిరసన తెలిపే హక్కు అందరికీ ఉన్నా, ఆ పేరుతో ఏ స్థలాన్నీ నిరవధికంగా ఆక్రమించుకోవడం కుదరదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నిరసనల కోసం నిర్దేశించిన ప్రాంతాలకు సైతం నిర్దిష్ట కాలపరిమితి ఉండాలని అభిప్రాయపడింది. సీఈసీ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా అక్టోబరులో ఢిల్లీలో జరిగినఆందోళనలకు సంబంధించిన పిటిషన్లను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చీ, జస్టిస్ మోహనలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారించింది. “ఒక స్థలాన్ని ఎల్లకాలం ఆక్రమించుకోలేరు. ఇతర నిరసనకారులూ ఉన్నారు. అందరికీ నిరసన హక్కు ఉంది” అని సీజేఐ వ్యాఖ్యానించారు. రైతులు, కార్మికులు, కార్మిక సంఘాలు, నిరాశ్రయులు ఎక్కడికి వెళ్లాలని ఆయన ప్రశ్నించారు. నిరసనలకు ఇచ్చే అనుమతి ఉత్తర్వుల్లో షరతులు స్పష్టంగా ఉండాలని కూడా సూచించారు. నిరసన హక్కు, వ్యాపార హక్కు రెండూ రాజ్యాంగం గుర్తించినవేనని సీజేఐ అన్నారు. ఇక్కడ వ్యాపారమంటే దుకాణాలే కాదని, రోజు కూలీ బతుకు దెరువు కూడా అని గుర్తు చేశారు. అనుమతిని ఇచ్చినా, నిరాకరించినా అందుకు కారణాలతో ఉత్తర్వు ఉండాలని, నిరసనలను పూర్తిగా అడ్డుకోజాలరని ధర్మాసనం తెలిపింది. ఢిల్లీ వ్యాపార సంఘాల తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. నిరసనల వల్ల రూ.2 వేల కోట్ల ఆదాయ నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. రామ్‌లీలా మైదాన్‌కు మైలు దూరంలోనే హోల్‌సేల్ మార్కెట్లు ఉన్నాయని, కనీసం 50 లక్షల మంది అక్కడ నివసిస్తున్నారని తెలిపారు. నిరసనలు కొనసాగితే దీపావళిఅమ్మకాలూ దెబ్బతింటాయని అన్నారు. రెండు నెలల పాటు నిరసనలు, ధర్నాలు జరగకుండా చూడాలని కోరారు. ఈ పిటిషన్‌పై కోర్టు నోటీసులు జారీ చేసింది. నిరసనల నిర్వాహకుల వాదన వినకుండా వ్యాపారుల ఫిర్యాదును పూర్తి స్థాయిలో తేల్చలేమని, వారిని ప్రతివాదులుగా చేర్చాలని ఆదేశించింది. అయితే అమ్మకాలు తగ్గడానికి నిరసనలే కారణమని చెప్పగలమా? అని ధర్మాసనం ప్రశ్నించింది. ఆర్థిక పరిస్థితి, రోడ్లపై బారికేడ్లు కూడా ప్రభావం చూపి ఉండవచ్చని, ప్రభుత్వమే దుకాణాలను మూయిస్తే ఏమిటని ప్రశ్నించింది.

పార్లమెంటుకు మార్చ్ కుదరదు: కేంద్రం

జూలైలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసనకు ఒక్క రోజే అనుమతి ఇవ్వగా, 17 రోజులు అక్కడే ఉన్నారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. అనుమతి లేకుండా పార్లమెంటు వైపు కదిలారని గుర్తు చేశారు. పార్లమెంటు దేశ సార్వభౌమత్వానికి చిహ్నమని అన్నారు. జంతర్ మంతర్ పబ్లిక్ రోడ్డు అని, దాన్ని నిరవధికంగా ఆక్రమించలేరని వాదించారు. బంద్ పిలుపు ఇచ్చినవారే పర్యవసానాలకు బాధ్యత వహించాలని కోరారు. జంతర్ మంతర్‌ను తరలించారని, ఇప్పుడు రామ్‌లీలా మైదాన్ పైనా అభ్యంతరాలు చెబితే ప్రజలు ఎక్కడ నిరసన తెలపాలని పిటిషనర్ల తరఫు న్యాయవాది హరిహరన్ ప్రశ్నించారు. జంతర్ మంతర్‌లో హింసకు ఢిల్లీ పోలీసులే కారణమని సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి ఆరోపించారు. సుమారు 7 వేల మందిని నిర్బంధించారని ప్రస్తావించారు. వారిని అక్కడి నుంచి తరలించామే తప్ప నిర్బంధించలేదని మెహతా బదులిచ్చారు

ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి

31మంది మృతి



కీవ్,నవంబరు3: మీడియా టుడే

ఉక్రెయిన్‌వ్యాప్తంగా రష్యా దళాలు ఒకేసారి భీకర దాడులతో విరుచుకుపడ్డాయి. దేశంలోని 9 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని రాత్రికి రాత్రే భారీ క్షిపణులు, డ్రోన్ల వర్షం కురిపించడంతో ఉక్రెయిన్ అల్లాడిపోయింది. దక్షిణ ఉక్రెయిన్‌లో జపోరిజియా ప్రాంతంలో మానవతా సాయం పొందుతున్న స్థావరంపై.. ఏకంగా 1.5టన్నుల పేలుడు పదార్థాలు కలిగిన బంకర్ బస్టింగ్ బాంబులను రష్యా ప్రయోగించింది. ఈ ఘోర దాడిలో మరణించిన వారి సంఖ్య మంగళవారం నాటికి 31కి చేరింది. శిథిలాల కింద డజన్ల కొద్ది పౌరులు చిక్కుకుపోవడంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. పేలుళ్ల ధాటికి ఉక్రెయిన్ దేశవ్యాప్తంగా పలు విద్యుత్ ప్లాంట్లు, ఇంధన మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయి. రష్యా ఒకే రాత్రి 289 అటాక్ డ్రోన్లు, 17 బాలిస్టిక్ మిస్సైళ్లు, 59 క్రూయిజ్ క్షిపణులను ఏకకాలంలో 9 ప్రాంతాల్లో ప్రయోగించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు.

జాతీయవాదాన్ని అణచివేసే కుట్రలు

విదేశీ, అంతర్గత శక్తులు కలిసి పన్నుతున్నాయి: సునీల్ బన్సల్



మన్సూరాబాద్, నవంబరు 3:

దేశంలో అల్లర్లు సృష్టిస్తూ జాతీయవాదాన్ని అణచివేసేందుకు విదేశీ, అంతర్గత శక్తులు కుట్రలు పన్నుతున్నాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్ ఆరోపించారు. దీనిని ఎదుర్కొనేందుకు అంతా ఏకమై మరోసారి సిద్ధాంతపరమైన సమరానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. మంగళవారం నాగోల్‌లో ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ‘జాతీయవాదుల సంగమం-2026’ పేరిట భారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ బన్సల్ మాట్లాడుతూ.. జాతీయవాద భావజాలంతో విద్యార్థి పరిషత్‌లో చేరిన కార్యకర్తలు నేడు వివిధ రంగాల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని, ఏబీవీపీలో నేర్చుకున్న విలువలు, అనుభవాలు జీవితాంతం మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. పాత కార్యకర్తలంతా మళ్లీ కలుసుకుంటూ పరస్పర పరిచయాలు, సంబంధాలను బలోపేతం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్ర బీజేపీ సహ ఇన్‌చార్జిగా నియమితుడైన కాసం వెంకటేశ్వర్లును సునీల్ బన్సల్ సన్మానించారు. ఓయూ, కేయూ జేఏసీ చైర్మన్ పాపారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు. ఏబీఆర్ఎ?సఎం (ఆర్ఎ?సఎస్) జాతీయ సంఘటన్ మంత్రి గుంతా లక్ష్మణ్, ఏబీవీపీ జాతీయ సంఘటన్ మంత్రి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జన గణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలి

జాతీయ బీసీ కమిషన్ చైర్‌పర్సన్‌కు ఆర్.కృష్ణయ్య వినతులు



న్యూఢిల్లీ, నవంబరు 3: మీడియా టుడే

వచ్చే జన గణనలో బీసీ జన గణన కోసం ప్రత్యేక కాలమ్ పెట్టాలని, అలాగే ప్రతి కులానికి ఒక కోడ్ ఇవ్వాలని.. ఈమేరకు కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేయాలని జాతీయ బీసీ కమిషన్ చైర్‌పర్సన్ సాధ్వి నిరంజన్ జ్యోతికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది. మంగళవారం సంక్షేమ సంఘం చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ నాయకులు సాధ్వి నిరంజన్ జ్యోతితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్తూ.. దేశంలో జన గణనలో కుల గణన చేపడుతున్న కేంద్రప్రభుత్వం ప్రశ్నావళిలో ఓబీసీ కాలమ్‌ను కూడా చేర్చితే బీసీల లెక్కలు కచ్చితంగా తెలుస్తాయని కృష్ణయ్య అన్నారు. ప్రశ్నావళిలో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక కాలమ్‌ను చేర్చినట్లుగానే బీసీలకు కూడా ప్రత్యేక కాలమ్ పెడితే తప్పేముంది? అని ప్రశ్నించారు.

ఎప్పుడైనా, ఎక్కడైనా..బహిరంగ చర్చకు సిద్ధమా?

మోదీకి రెండోసారి రాహుల్ సవాల్

న్యూఢిల్లీ, నవంబరు 3: మీడియా టుడే

బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రధాని మోదీని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మంగళవారం రెండోసారి సవాలు విసిరారు. ప్రతిపక్షాలు ‘విదేశీ సహాయం’ పొందుతున్నాయంటూ ప్రధాని చేసిన విమర్శపై చర్చకు సిద్ధమా అని సోమవారం సవాలు విసిరారు. తాజాగా ప్రధాని ‘ప్రతిపక్షాలు జాతి వ్యతిరేకులు’ అంటూ విమర్శ చేయగా దానిపైనా చర్చకు సిద్ధమని ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. “ప్రతిపక్షాలు జాతివ్యతిరేకులని మీరు అంటున్నారు. దీనిపై బహిరంగంగానే చర్చిద్దాం. ప్రదేశాన్ని, వేదికను మీరే ఎంచుకోండి. ఎవరికి విదేశీ శక్తులతో సంబంధాలు ఉన్నాయో, ఎలాంటి సంబంధాలు ఉన్నాయో చర్చిద్దాం. మీకు నచ్చిన వ్యక్తిని జడ్జిగా నియమించుకోండి. మోహన్ భాగవత్‌జీ అయినా ఫరవాలేదు. అమెరికాతో ఒప్పందం.. అదానీ కేసు...ఎఫ్‌స్టీన్ ఫైల్స్.. ఇలా అన్ని అంశాలపై



బహిరంగంగానే చర్చిద్దాం. అన్నింటిపైనా స్పష్టత వస్తుంది” అన్నారు.

అగ్నివీర్‌ల సర్వీస్ రెండేళ్లు పెంపు

నాలుగేళ్ల నుంచి ఆరేళ్లకు పెంచే యోచన



న్యూఢిల్లీ, నవంబరు 3: మీడియా టుడే

భారత రక్షణ దళాల్లో అమలవుతున్న అగ్నిపథ్ పథకంలో కీలక మార్పులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది..! 2022లో ప్రారంభమైన ఈ పథకం కింద ఎంపికైన అగ్నివీర్‌ల సర్వీస్ కాలాన్ని పెంచనుంది. అగ్నివీర్‌ల ప్రస్తుత 4 ఏళ్ల సర్వీస్ కాలాన్ని మరో రెండేళ్లు పొడిగించి మొత్తం 6 సంవత్సరాలు చేయాలని యోచిస్తోంది. సర్వీస్ కాలాన్ని పొడిగించడమే కాకుండా.. త్రివిధ దళాల్లో కొనసాగించాల్సిన అగ్నివీర్‌ల సంఖ్యను కూడా పెంచడానికి ఉన్నత స్థాయిలో నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం అగ్నివీర్‌లుగా ఎంపికైన వారిలో నాలుగేళ్ల తర్వాత 25 శాతం మందిని మాత్రమే శాశ్వత కేడర్‌లోకి తీసుకుంటారు. అయితే త్రివిధ దళాలు ఈ పరిమితిని భారీగా పెంచాలని ప్రతిపాదించాయి. వీటికి సంబంధించిన అధికారిక నిర్ణయాన్ని ఈ నెల 21 లోపు ప్రకటించే అవకాశం ఉందని రక్షణ వర్గాలు తెలిపాయి.

ఆర్మీ, వైమానిక దళాలు ఈ పరిమితిని 25 నుంచి 50 శాతానికి పెంచాలని కోరుతుండగా, నేవీలో సాంకేతిక నైపుణ్యం కలిగిన సిబ్బంది అవసరం ఎక్కువగా ఉండడంతో 70ు-75ు మంది అగ్నివీర్‌లను శాశ్వతంగా కొనసాగించాలని ప్రతిపాదించినట్టు తెలిసింది. నౌకాదళ అగ్నివీర్‌ల మొదటి బ్యాచ్ పదవీ కాలం నవంబరు 21న, వైమానిక దళ అగ్నివీర్‌ల మొదటి బ్యాచ్ పదవీకాలం డిసెంబరు 21తో, సైన్యం మొదటి బ్యాచ్ పదవీకాలం డిసెంబరు 31తో ముగియనుంది. కాబట్టి ఈ లోపే వీటిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. నాలుగేళ్ల కిత్రం ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లో మొదటి విడతలో 24,400మంది అగ్నివీర్‌లు చేరారు. ఈ పథకం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకూ ఈ నాలుగేళ్లలో సైన్యంలో సుమారు 2,70,000మంది, వాయుసేనలో 27,000 మంది, నేవీలో 21,000 మంది అగ్నివీర్‌లుగా నియమితులయ్యారు.

పంట కోతలను వాయిదా వేసుకోవాలి

తుఫాను ప్రభావం దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలి



హైదరాబాద్, నవంబరు 2: మీడియా టుడే

మురసు తుఫాను ప్రభావం నేపథ్యంలో నష్టం వాటిల్లకుండా ఉండేందుకు పంటల కోతలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు విజ్ఞప్తి చేశారు. అలాగే రైతులు పంటల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు వారిని అప్రమత్తం చేయాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయం నుంచి తుమ్మల ‘రైతు నేస్తం’ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావంతో యాసంగి సీజన్‌లో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక నీటి అవసరం ఉన్న పంటల విషయంలో పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని, తక్కువ నీటితో సాగు చేసుకునే చిరుధాన్యాలు, పశుగ్రాస పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కాగా, నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం వడ్డేపల్లికి చెందిన రిటైర్డ్ మేజర్, ప్రకృతి వ్యవసాయ రైతు సీహెచ్ నవీన్ కుమార్ తన సమీకృత వ్యవసాయ విజయ గాథను రైతులతో పంచుకున్నారు. భారత సైన్యంలో మేజర్‌గా పనిచేసిన ఆయన ప్రస్తుతం తన కుటుంబ సభ్యులతో కలిసి 15 ఎకరాల్లో సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్నారు. వరి, కూరగాయల సాగుతో పాటు పాడి పశువులు, నాటుకోళ్లు, చేపల పెంపకం, మునగ, నేపియర్ గడ్డి, బంతిపూల సాగు చేపడుతున్నారు. వర్మీ కంపోస్టు, వర్మీవాష్, ప్రకృతి వ్యవసాయ కషాయాలను తయారుచేసి విక్రయిస్తున్నారు.

సామాజిక కార్యకర్త కప్పల రమేష్ చేస్తున్న నిరంతర పోరాటానికి తొలి విజయం

నిరుద్యోగులు, కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల సమస్యపై


సామాన్యుడి పోరాటానికి కేంద్రం స్పందన - లేబర్ కమిషన్ నుండి కీలక లేఖ

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, నవంబర్ 03:
దేశంలో లక్షలాది మంది నిరుద్యోగులు, కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్యాయంపై తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలం, ఉట్కూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కప్పల రమేష్ చేస్తున్న నిరంతర పోరాటానికి తొలి విజయం లభించింది.

విషయం ఏమిటి?
రాష్ట్ర ప్రభుత్వాల్లో 8-10 సంవత్సరాలుగా శాంక్షన్డ్ పోస్టుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు తక్కువ జీతం ఇచ్చి, ఉద్యోగ భద్రత లేకుండా దోపిడీ చేస్తున్నారని, సుప్రీంకోర్టు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం Equal Pay for Equal Work తీర్పును అమలు చేయాలని, దీనికోసం ఒక లిజాతీయ విధానం National Policy తీసుకురావాలని కోరుతూ నేను గత లి12.09.2026న భారత ప్రభుత్వ కార్మిక మంత్రిత్వ శాఖకు వినతిపత్రం సమర్పించాను.ఈ వినతిపత్రంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు భోఆ నాథ్ వర్సెస్ స్టేట్ అఫ్ జార్ఖండ్ 30.01.2026, 2026 ×చీూజ 99 ను ఉటంకిస్తూ, 10 సంవత్సరాలు పనిచేసిన కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్న ఆదేశాలను అమలు చేయాలని కోరాను. లేబర్ కమిషన్ తో పాటు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్కు మరియు పీ.ఎం.ఓ ప్రధానమంత్రి కార్యాలయానికి కూడా వినతి సమర్పించడం జరిగింది. ఇట్టి కేసు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఎన్. హెచ్. ఆర్సీ లో రిజిస్టర్ అయినది చీఎ=జ డైరీ నెంబర్ .110806/జ=/2026.

కేంద్రం స్పందన:
నా వినతిని పరిశీలించిన భారత ప్రభుత్వ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయం, న్యూఢిల్లీ వెంటనే స్పందించింది.
File No. 31(05)2026-OSH (వ-203177), Date: 02.11.2026 ద్వారా =egional Labour Commissioner (C), శ్రీ హరి ప్రసాద్ చౌరాసియా గారు నా వినతిపత్రాన్ని LRC Section (Labour Reforms Cell), Ministry of Labour & Employment, Rafi Marg, New Delhiకి "తగు చర్యలు తీసుకోవాలని" కోరుతూ అధికారి కంగా పంపించారు. దీని కాపీని నాకు కూడా పంపించారు.ఒక సాధారణ గ్రామానికి చెందిన వ్యక్తి పెట్టిన వినతిని కేంద్ర కార్మిక శాఖ ఇంత త్వరగా పరిగణనలోకి తీసుకొని పాలసీ విభాగానికి పంపడం హర్షణీయం.

కప్పల రమేష్ డిమాండ్లు:
(1): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న లక్షలాది ఖాళీ శాంక్షన్డ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.(2): సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 10 సంవత్సరాలు దాటిన కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీ కరించాలి.(3): "సమాన పనికి సమాన వేతనం" సూత్రాన్ని కఠినంగా అమలు చేయాలి, కాంట్రాక్ట్ దోపిడీని అంతం చేయాలి.(4): దేశవ్యాప్తంగా ఒకే విధమైన జాతీయ కాంట్రాక్ట్ విధానాన్ని తీసుకురావాలి.(5): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్ట్ లేదా అవుట్సోర్సింగ్ పార్ట్ విధానంలో నియామకాలు చేపట్టే కాంట్రాక్ట్ నియామవళిని, కేంద్ర స్థాయిలో సెంట్రల్ లేబర్ కమిషన్ నుండి మరియు రాష్ట్రస్థాయిలో స్టేట్ లేబర్ కమిషన్ నుండి అనుమతితో కాంట్రాక్ట్ విధానాన్ని రూపొందించాలి.(6): కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ మరియు పార్ట్ టైం వివిధ రకాల ఉద్యోగాలలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ కేంద్ర స్థాయిలో కేంద్ర లేబర్ కమిషన్ బ్యాంక్ అకౌంట్ ద్వారా మరియు రాష్ట్రస్థాయిలో రాష్ట్ర లేబర్ కమిషన్ బ్యాంక్ ఎకౌంట్ ద్వారా ఉద్యోగుల బ్యాంక్ అకౌంట్లో జీతాలు అందించాలి.ఈ విషయంలో కేంద్ర కార్మిక శాఖ త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నాను. దేశంలోని నిరుద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు అందరూ ఈ ప్రయత్నానికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను. ఇట్లు,కప్పల రమేష్లిసామాజిక కార్యకర్త, ఉట్కూర్ గ్రామం ,శాలిగౌరారం మండలంనల్గొండ జిల్లా, తెలంగాణ - 508210


File No. 31(05)2026-OSH (a-203177)
Government of India
Ministry of Labour & Employment
Office of the Chief Labour Commissioner(C)
Shramsev Jayate Bhawan, Plot No. G-4, Sector-10, Dwarka, New Delhi, Distt. 02.11.2026

To,
The Under Secretary,
LRC Section,
Ministry of Labour & Employment,
Rafi Marg, New Delhi - 110001.

Subject: Representation/Suggestion received from Koppula Ramesh-reg.

Sir,
I am directed to refer to letter dated 12.09.2026, forwarding the representation/suggestion of Sh. Koppula Ramesh regarding "urgent need to regulate State Govt Contract/Outsourcing system through Central/State Labour Commissioner and Enforce Supreme Court's "Equal Pay for Equal work", request for National Policy, Urgent representation for Ensuring Equal Pay, Filling Long-Vacant posts, and Ending Contractual Exploitation".
2. In this connection, it is forwarded to your office for information and necessary action at your end.

Yours faithfully,
(Hari Prasad Chaurasiya)
Regional Labour Commissioner (C)

Encl: Copy of Representation/Suggestion.

CC: Sh. Koppula Ramesh, At: Village Utukur, Mandal: Shaligouraram, District-Nalgonda, State-Telangana-508210.

అంగన్వాడీ కేంద్రాల సేవలు వినియోగించుకోవాలి

పిల్లలకు పోషకాహారం ఇవ్వాలి- రోజూ అంగన్వాడీ కేంద్రాలకు పంపాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్- రుద్రంగి మండలం మానాల అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం 10 నిమిషాల కార్యక్రమం నిర్వహణ



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , నవంబర్ 03

అంగన్వాడీ కేంద్రాల సేవలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు..రుద్రంగి మండలం మానాల అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం 10 నిమిషాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా అంగన్వాడి కేంద్రంలో పిల్లల ఎత్తు బరువును పరిశీలిస్తుండగా తనిఖీ చేశారు. సామ్, మామ్ పిల్లలపై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రంలో ఆరో వాటర్ యంత్రం పనితీరు, ఫ్యాన్లు, లైట్లు పరిశీలించారు. అలాగే ప్రాథమిక పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తుండగా, తనిఖీ చేశారు. తరగతి గదులు సైతం పరిశీలించారు.ఈ సందర్భంగా పోషణ మాసం ప్రాముఖ్యతను గర్భిణులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలకు అన్నప్రాసన చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం 10 నిమిషాలు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్రాల సేవలు, వసతులు మెరుగు పరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ, వసతుల పెంపు తదితర అంశాలపై స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. ప్రతి రోజూ తల్లిదండ్రులు బాధ్యతగా ఆరేళ్ల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా తీసుకెళ్లాలని వారి ఎత్తు, బరువు నమోదు చేయించాలని దానికి అనుగుణంగా పోషకాహారం అందించాలని సూచించారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇప్పటి నుంచే సరైన పోషకాహారం అందించాలని, దీంతో వారి బంగారు భవితకు బాటలు పడతాయని స్పష్టం చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 10 వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, ఆరోగ్య కార్డులో నమోదు చేయాలని ఆదేశించారు. నీటిని వేడి చేసి.. చల్లార్చి తాగించాలని తెలిపారు. టాయిలెట్ వెళ్లిన తరువాత పిల్లలు చేతులు శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. బాలామృతంతో పిల్లలకు ఇష్టమైన కేకులు, లడ్డూలు, బిస్కెట్లు ఇతర ఆహార పదార్థాలు తయారు చేసి ఇవ్వాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్దులు చెపుతారని వివరించారు. బాలల మొదటి వెయ్యి రోజుల దశ కీలకమని, వారికి సరైన పోషకాహారం ఇంట్లో సైతం ఇవ్వాలని సూచించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో శిబిరం నిర్వహించి.. మహిళలు, గర్భిణులకు వైద్య పరీక్షలు చేయాలని, మందులు అందించాలని ఆదేశించారు. గర్భిణులు నార్మల్ డెలివరీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. **మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి**
రక్త హీనతతో ఉన్న మహిళలు ప్రతి ఆరు నెలల ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలు ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేకత పెట్టారని తెలిపారు.

ఎదుగుదల లోపాలు గల పిల్లలకు డీఈఐసీ కేంద్రంలో సేవలు
ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. అలాగే కరీంనగర్ లో ఎన్ ఆర్ సీ కేంద్రంలో సేవలు అందిస్తారని, ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు. మానాలలోని టీజీ టీ డబ్ల్యూ యూ ఆర్ జే సీ గర్ల్స్ విద్యాలయంలో విద్యుత్, నీటి సరఫరా పనులు పూర్తి చేయిస్తున్నామని తెలిపారు. త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా ప్రణాళిక శాఖ అధికారి సంపత్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, తహసీల్దార్ పుష్పలత, సర్పంచ్ శంకర్ తదితరులు ఉన్నారు.

భూభారతి పెండింగ్ దరఖాస్తులు

రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

ప్రతి మండలానికి రెండు సర్వే బృందాలను కేటాయించాలి

జీవో 59, 76 పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

హైకోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్


ములుగు జిల్లా నవంబర్03(మీడియా టుడే)
భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంతోపాటు రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల రెవెన్యూ అదనపు కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో విజిలెన్స్ కేసులు, భూదాన్ నివేదిక, రీసర్వే, హైకోర్టు కేసులు, భూభారతి పాత, కొత్త పెండింగ్ దరఖాస్తులు, భూసేకరణ, భూముల క్రమబద్ధీకరణ అంశాలపై ఆయన సమీక్షించారు. ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లోకేష్ కుమార్ మాట్లాడుతూ, భూభారతి కింద పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. పాత, కొత్త దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు.రీసర్వేను నిర్దేశిత ప్రణాళిక ప్రకారం పూర్తి చేసేందుకు ప్రతి మండలానికి రెండు సర్వే బృందాలను కేటాయించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రీసర్వే ప్రక్రియ వేగంగా జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.జీవో నంబర్లు 59, 76 కింద పెండింగ్లో ఉన్న క్రమబద్ధీకరణ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. యూఎల్సీ భూములు, జీవో నంబర్ 118కు సంబంధించిన పెండింగ్ అంశాలపైనా సమీక్షించారు.హైకోర్టు పరిధిలో ఉన్న భూ సంబంధిత కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విజిలెన్స్ కేసులు, భూదాన్ నివేదిక, భూసేకరణకు సంబంధించిన పెండింగ్ అంశాల పురోగతిని సమీక్షించారు.ఈ కార్యక్రమంలో అర్డీవో కృష్ణవేణి, ఏవో రాజ్కుమార్, పర్యవేక్షకులు మహేష్ బాబు, మంజుల, తహసీల్దార్ విజయభాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వారసత్వ కట్టడాల పరిరక్షణలో వాలంటీర్లు ముఖ్య భూమిక పోషించాలి

రామప్ప విశిష్టతపై విస్తృత అవగాహన కల్పించాలి

జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు



ములుగు జిల్లా వెంకటాపూర్ నవంబర్03(మీడియా టుడే)
వారసత్వ సంపద విశిష్టతను ప్రపంచానికి చాటడంలో, చారిత్రక కట్టడాల పరిరక్షణపై అవగాహన కల్పించడంలో వాలంటీర్లు ముఖ్య భూమిక పోషించాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు అన్నారు.మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్--2026 ముగింపు కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పర్యాటక శాఖ నోడల్ అధికారి ధర్మనాయక్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిధులు ప్రొఫెసర్ ఎం. పాండురంగారావు, శ్రీధర్ రావులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చరిత్ర, పురావస్తు, వారసత్వ కట్టడాల సంరక్షణపై ఆసక్తితో శిక్షణకు హాజరైన వాలంటీర్లను అభినందించారు. రామప్ప దేవాలయ విశిష్టతను, శిక్షణలో తెలుసుకున్న అంశాలను మరింత మందికి తెలియజేయాలని సూచించారు. వారసత్వ కట్టడాల పరిరక్షణలో యువత చురుకైన పాత్ర పోషించాలని అన్నారు.పర్యాటక శాఖ నోడల్ అధికారి ధర్మనాయక్ మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ శిబిరాలు యువతకు కెరీర్పరంగా ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వివిధ ప్రాంతాల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, జీవనశైలిని తెలుసుకునేందుకు ఇవి అవకాశం కల్పిస్తాయన్నారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను ఇతరులకు తెలియజేస్తూ కాకతీయుల కీర్తిని ప్రపంచానికి చాటేలా వాలంటీర్లు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ చల్లగొండ రాజు,పర్యాటక శాఖ గైడ్లు గోరంటల విజయ్ కుమార్, వెంకటేష్, రాష్ట్ర పురావస్తు శాఖ ఫోర్మన్ బాబు, టూరిస్ట్ పోలీసులు అరుణ్, భద్రు, సంబంధిత శాఖల సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కరువు రైతులకు రుణ పునర్వ్యవస్థీకరణ

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి
(నవంబర్ 3):



జిల్లాలో కరువు ప్రభావిత రైతులకు ఆర్థిక ఉపశమనం కల్పించేందుకు 17,78,51 కోట్ల వ్యయం రుణాల పునర్వ్యవస్థీకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. అర్హులైన రైతులకు 12 నెలల మారటరియం కల్పించి రుణ చెల్లింపు గడువును పొడిగించాలని సూచించారు. గ్రామాలు మండలాల వారిగా అర్హులైన రైతులను గుర్తించి కొత్త పంట రుణాలు కూడా సకాలంలో ఆదేశించారు.

ఈవీఎం గోడౌన్ భద్రతను నిరంతరం పర్యవేక్షించాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం ,నవంబర్03(మీడియా టుడే):



కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్ను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం తనిఖీ చేశారు. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ గోడౌన్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు.తనిఖీలో భాగంగా స్ట్రాంగ్ రూమ్, సీసీ కెమెరాల నియంత్రణ గదిని పరిశీలించి కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థ, విద్యుత్ బ్యాకప్, భద్రతా పర్యవేక్షణ ఏర్పాట్లను తనిఖీ చేశారు. భద్రతా ప్రమాణాలను పక్కాగా అమలు చేయాలని, గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు అనుమతి లేని వ్యక్తులను లోపలికి అనుమతించరాదని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లలో లోపాలు గుర్తిస్తే వెంటనే సరిదిద్దాలని, తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు.ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్డీవో మధు, తహసీల్దార్ పుల్లయ్య, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ఉద్యోగాలే లక్ష్యంగా శిక్షణ పొందాలి

- ఉచిత పోలీస్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి: ఐటీడీఏ పీవో బి. రాహుల్


భద్రాచలం,నవంబర్ 03(మీడియా టుడే):



నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు ఐటీడీఏ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత పోలీస్ శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ సూచించారు. మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని పీఎంఆర్సీ భవనంలో నిర్వహిస్తున్న పోలీస్ కోచింగ్ క్యాంపును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిక్షణ తరగతులను పరిశీలించి, ఫ్యాకల్టీలు బోధిస్తున్న పాఠాలను అభ్యర్థులతో కలిసి విన్నారు.ఈ సందర్భంగా అభ్యర్థులు పాఠాలు విన్నప్పుడు ముఖ్యాంశాలను నోట్స్ రూపంలో రాసుకోవాలని, ప్రతిరోజూ నేర్చుకున్న అంశాలను పునశ్చరణ చేసుకోవాలని సూచించారు. ఫ్యాకల్టీల సందేహాలను అడిగి తెలుసుకుంటూ, సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో శిక్షణ పొందాలని అన్నారు.పోలీస్ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో కష్టపడి చదివి, పరీక్షల్లో ఉత్తీర్ణులై జీవితంలో స్థిరపడాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఈటీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, ఏసీఎంవో రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

విధి నిర్వహణలో మానవీయ కోణం పసిబిడ్డకు అండగా ఖాకీ!

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, నవంబర్ 03:



పోలీసు విధుల్లో బాధ్యతతో పాటు మానవత్వాన్ని చాటుకున్నారు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చైతన్యపురి పోలీస్ స్టేషన్ మహిళా కోర్టు కానిస్టేబుల్ దీప.ఎల్.బి. నగర్ స్పెషల్ పోక్సో కోర్టుకు చంటి బిడ్డతో విచారణకు హాజరైన బాధితురాలు ఇబ్బంది పడకుండా, విచారణ సమయంలో ఆ పసికందును తన చేతుల్లోకి తీసుకుని తల్లిలా ఆలనా పాలనా చూశారు. ఖాకీలో మాతృత్వం, మానవీయతను చాటిన దీపను న్యాయవాదులు, పోలీసు సిబ్బంది అభినందించారు.

ఆవు,గేదె దూడలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,
నవంబర్ 03:రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో పాడి ఆవు దూడలకు మరియు గేదె దూడలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా చల్లమల్ల పెంటారెడ్డి బావి దగ్గర దూడలకు నట్టల మందులు వేస్తున్న సర్పంచ్ శ్రీమతి ఈడెం రాధా శ్రీనివాస్.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఈ యొక్క సేవలను గ్రామంలోని పాడి రైతులందరూ ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుభాషిని,గోపాల మిత్ర మల్లేష్,రైతులు చలమల్లపెంటా రెడ్డి,గట్టు భాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఈవీఎంలు హ్యాక్ అయితే రేవంత్ రెడ్డి సీఎం ఎలా అయ్యారు


రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ నేత పాలే మహేందర్ ఘాటు విమర్శలు

మర్కూక్ నవంబర్ 03 మీడియా టూ డే



ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఓట్ బచావో' ర్యాలీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాదని చొరబాటుదారుల ఓట్ల కోసం చేపట్టిన ర్యాలీలా ఉందని మర్కూక్ మండల బీజేపీ జనరల్ సెక్రటరీ పాలే మహేందర్ విమర్శించారు.13 కోట్ల ఓట్లు తొలగించారంటూ రాహుల్ గాంధీ ప్రజలను తప్పుదోవ పట్టించేలా పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఆయన మండిపడ్డారు.ఈవీఎంలను హ్యాక్ చేసి ఎన్నికల్లో గెలుస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తుంటే మరి అదే ఈవీఎంల ద్వారా ఎన్నికలు జరిగిన తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఎలా వచ్చిందని ప్రశ్నించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఎలా అయ్యారని నిలదీశారు.రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒకటే చెబుతున్నాం.మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా చొరబాటుదారులకు ఒక్క ఓటు కూడా దక్కనివ్వబోం అని పాలే మహేందర్ స్పష్టం చేశారు.తెలంగాణలో ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించి, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యే సమయం ఆసన్నమైందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి: ఎడిఇ కె.శ్రీకాంత్



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,నవంబర్ 03:రామన్నపేట,ప్రతినిధి
రామన్నపేట విద్యుత్ వినియోగదారులకు సమస్యలు లేకుండా మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని విద్యుత్ శాఖ ఏడీఈ. కె.శ్రీ కాంత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు వ్యవసాయ బావులవద్ద విద్యుత్ వినియోగ సామర్థ్యం పెంపు కోసం ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన పంపు సెట్లు,కెపాసిటర్లను వాడాలని సూచించారు. వినియోగదారులు విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని,విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్య క్రమంలో ఏఈలు యం కోటేశ్వర్ రావు జె.నరసింహ,ఏఏవో డి. మోతీరాం,సిబ్బంది యం నటరాజ్,కే.శ్రీనివాస్ రెడ్డి, కే.శ్రీనివాస్,కె.స్వాతి, ఎండి అస్లామ్ తదితరులు పాల్గొ న్నారు.

వర్షావాస్ ముగింపు కార్యక్రమానికి బౌద్ధ ప్రజలకు ఆహ్వానం

- భైంసా, ముధోల్, తానూర్ కుబీర్ మండలాల్లో గోడపత్రికల పంపిణీ

ఈ నెల 6న రాంటెక్‌లో బుద్ధుని జీవిత చరిత్రపై మరాఠీలో ప్రవచనం



ముధోల్, నవంబర్ 03 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

నిర్మల్ జిల్లా ముధోల్ మండలం రాంటెక్ గ్రామంలో ఈ నెల 6న నిర్వహించనున్న వర్షావాస్ ముగింపు కార్యక్రమానికి బౌద్ధ ప్రజలను ఆహ్వానిస్తూ విక్రమ్ శీల బుద్ధ విహార్ కమిటీ సభ్యులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా భైంసా, ముధోల్, తానూర్ కుబీర్ మండలాల్లోని పలు గ్రామాలను సందర్శించి బౌద్ధ ప్రజలకు గోడపత్రికలు అందజేస్తూ కార్యక్రమానికి ఆహ్వానించారు.గత మూడు నెలలుగా రాంటెక్ గ్రామంలోని బౌద్ధ ప్రజలు వర్షావాస్ కార్యక్రమంలో భాగంగా బుద్ధుని బోధనలు, గ్రంథాలను పఠిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముగింపుగా ఈ నెల 6న విక్రమ్ శీల బుద్ధ విహార్ సమీపంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా మహారాష్ట్రకు చెందిన పూజ్య బంతే మహా వీరో తేరో, బంతే బోధి దమ్మో హాజరై గౌతమ బుద్ధుని జీవిత చరిత్ర, బోధనలు, సిద్ధాంతాలపై మరాఠీ భాషలో ప్రవచనం చేయనున్నారు. అనంతరం హాజరైన వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.భైంసా, ముధోల్, తానూర్ కుబీర్ మండలాలతో పాటు పరిసర గ్రామాల బౌద్ధ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విక్రమ్ శీల బుద్ధ విహార్ కమిటీ సభ్యులు కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్సీగా గవర్నర్ కోటాలో మహిళకు ప్రాధాన్యత ఇవ్వాలి

సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు : ఆకుల సుభాష్ ముదిరాజ్



భూపాలపల్లి/ మీడియా టుడే నవంబర్ 3

భూపాల పల్లి జిల్లా కేంద్రం లో సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ అధ్యక్షతన ముఖ్య నాయకుల జరిగిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన.సాంబయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మాహా.లక్ష్మి. పథకం తోపాటు అనేక సంక్షేమ పథ కాలు.ప్రవేశ పెట్టి. మహిళా ఓట్లతో అధికారం లోనికి వచ్చారు రేపు జరుగ బోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అత్యధిక జనాభా కలిగిన బహుజన మహిళలకు .ఎమ్మెల్సీ గా.గవర్నర్ కోటాలో అవకాశం కల్పించాలని.సామాజిక న్యాయ రాష్ట్ర కమిటి కోరుతుంది ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు. దామెరుప్పులమధు స్వామి గౌడ న్యాయ వేదిక రాష్ట్ర నాయకులు బూర రమేష్ గౌడ్ లంబాడి న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు దేవా నాయక్ బాథోతు రాజునాయక్ మల్యాల.పెద్ద రవి మాదిగ ముత్తోజు వీణాచారి పసునూటి శంకర్ బత్తుల.శ్రీధర్ యాదవ్ కె శ్రీనివాస్.యాదవ్. ం కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు

రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , నవంబర్ 03 :

మండలంలోని వెల్జీపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని తమ పంటను మద్దతు ధరకు విక్రయించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఇల్లంతకుంట పీఏసీఎస్ చైర్మన్ ఊట్కూరి రమణారెడ్డి, సర్పంచ్ నవీన్ కుమార్, డైరెక్టర్ గుండా వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ శ్రీనివాస్, అధ్యక్షుడు ఎం. బాల్ రెడ్డి తదితరులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

కార్మిక రంగానికి వెన్నుదన్నుగా బిఆర్టియు

జెకె ఫెన్నార్ పరిశ్రమకు చెందిన హెచ్ఎంఎస్, ఐఎన్టీయూసీ

కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు బిఆర్టియులో చేరిక..

కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

పరిశ్రమ గుర్తింపు సంఘం ఎన్నికల్లో బిఆర్టియును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు..

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, నవంబర్ 3 :



కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బిఆర్టియుకు రోజురోజుకూ కార్మికుల నుంచి ఆదరణ పెరుగుతోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. జెకె ఫెన్నార్ పరిశ్రమకు చెందిన హెచ్ఎంఎస్, ఐఎన్టియుసి కార్మిక సంఘాలకు చెందిన కార్మికులు.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్టియు లో చేరారు. కార్మికులందరికీ కార్మిక సంఘం కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం బిఆర్టియు నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, న్యాయమైన వేతనాలు, మెరుగైన పని పరిస్థితుల సాధనకు బిఆర్టియు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ముందుకు రావాలని సూచించారు. త్వరలో జరగనున్న పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో బిఆర్టియును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మికుల మద్దతుతో బిఆర్టియు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

రైతులు కంట నీరు పెట్టకుండా చూడండి

రైతు అభివృద్ధి,సంక్షేమానికి పాటుపడండి

ఇల్లంతకుంట ఏఎంసీ నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి హితవు





ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , నవంబర్ 03

రైతులు కంటనీరు పెట్టకుండా వారి అభివృద్ధి సంక్షేమానికి పాటు పడాల్సిన బాధ్యత వ్యవసాయ మార్కెట్ పాలకవర్గంపై ఉందని మానకొండూరు ఎమ్మెల్యే టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ శ్రీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారుమార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా అంతగిరి సాహిత్య వినయ్ కుమార్,వైస్ చైర్మన్‌గా భరత్ రెడ్డి, డైరెక్టర్లుగా వి. మల్లయ్య, బడుగు లింగయ్య, వి. శ్రీనివాస్ రెడ్డి, జెట్టి మల్లేశం, మంద బాల్ రెడ్డి, వెలిశాల జ్యోతి, బంగారి అంజయ్య, ఎరుకల తిరుపతి, జుట్టు నగేష్, ఎం. నవీన్ రెడ్డి, ఉప్పల వేణు, జి. శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరంఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా అందించే సేవలతో రైతులు సంతోషంగా ఉండాలే తప్ప బాధతో కంటనీరు పెట్టే పరిస్థితి కల్పించొద్దన్నారు.రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, మార్కెట్ కమిటీకి రైతులు అండగా ఉండాలన్నారు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, చైర్మన్ నిత్యం రైతుల సమస్యల పరిష్కా రంపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో ఇల్లంతకుంట మార్కెట్ కమిటీని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలన్నారు ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఎదురైనా రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని అభివృద్ధిని సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారన్నారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాల కల్పనకు నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ మార్కెట్ ద్వారా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. మార్కెట్ యార్డును అన్ని రకాలుగా అభివృద్ధి పరుస్తూ రైతులు పండించి పండించిన ధాన్యానికి భద్రత కల్పించేందుకు గోదాముల నిర్మాణం అనేక వసతులు కల్పించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. రైతులకు మార్కెట్లో అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా పాలకమండలి పని చేయాలని సందర్భంగా పేర్కొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

ఆది నుండి కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమానికి పాటుపడుతూనే ఉందని ఆ క్రమంలోనే రేవంత్ రెడ్డి సర్కారు ఈ దిశగా ముందుకు సాగుతున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు.బీఆర్ఎస్ పాలనలో లక్ష రూపాయల రుణ మాఫీ చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణ మాఫీ చేసిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో తూకాల పేరుతో భారీ మోసాలు జరిగాయని, వాటికి చెక్ పెట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల కొనుగోలు కేంద్రాలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించిందని చెప్పారు. 24 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు కూడా జమ అవుతుందని ఆయన చెప్పారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు లాభం, గిట్టుబాటు కల్పిస్తున్నామని చెప్పారు. రైతులకు రైతుపై ట్రాక్టర్లు, విత్తనాలు, ఎరువులు ఇప్పిస్తున్నామన్నారు. ఎల్ నినో ప్రభావం రానున్న రోజుల్లో తీవ్ర రూపం దాల్చనున్నదని, ఈ దృష్ట్యా రైతులు ఆరు తడి పంటల సాగుపై దృష్టి సారించాలని ఆయన చెప్పారు.

అక్రమంగా సాగునీరు మళ్లింపు

మిడ్ మానేరు నుంచి అనంతరం మల్లన్న సాగర్ మీదుగా వచ్చే నీటిని పైపు లైన్ల ద్వారా అక్రమంగా కేసీఆర్ తన రేవల్లి లో ఫామ్ హౌస్ వద్ద వంద ఎకరాల్లో నిర్మించిన చెరువుకు మళ్లించారని ఎమ్మెల్యే ఆరోపించారు.

ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలి

అందరికీ పదవులు సాధ్యం కానప్పటికీ కష్టపడ్డోళ్లకు మాత్రం పదవులు కట్టబెట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. కష్టపడుతున్న వారికి పదవులు కల్పించే విషయంలో నిరంతరం తన ప్రయత్నం కొనసాగుతూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.పదవులు రానంత మాత్రాన పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు నిరాశ పడకూడదని, ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపిక, సహనం,సంయమనం కోల్పోకూడదని ఆయన సూచించారు. నిరీక్షణ, ఓపిక తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతంఏఎంసి పాలకవర్గ ప్రమాణ స్వీకారం స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు ఇల్లంతకుంటకు విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు అపూర్వ స్వాగతం లభించింది. మహిళలు భారీగా తరలివచ్చి మంగళహారతులతో స్వాగతం పలికారు. క్రేన్ సహాయముతో గజమాలవేసి ఆయనకు ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ చౌరస్తాలో ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఎడ్లబండిపై సభా ప్రాంగణానికి బయలుదేరారు. మార్గమధ్యంలో ప్రజా పాలన రథం ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. స్థానిక బస్టాండ్ చౌరస్తాలోని ఇందిరా గాంధీ విగ్రహానికి, తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం సభా ప్రాంగణానికి డప్పు చప్పులతో ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఇల్లంతకుంట,పాక్స్ చైర్మన్ ఊట్కూరి వెంకటరమణారెడ్డి, మానకొండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి,బెజ్జంకి నుస్తులాపూర్ పోరండ్ల, ఊటూరు పాక్స్ చైర్మన్లు ఒగ్గు దామోదర్, మోరపల్లి రమణారెడ్డి, గోపు తిరుపతిరెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు రాఘవరెడ్డి, పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ప్రసాద్, ఉప్పగల్ల మల్లారెడ్డి, జనగాం రాజయ్య,ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

గీతం ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2026

ఆలోచనలను ప్రదర్శించడానికి యువ ఆవిష్కర్తలకు ఆహ్వానం

భవిష్యత్తు నిర్మించుకోవడానికి రూ.50 లక్షల వరకు నగదు పురస్కారాలు

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, నవంబర్ 3 :

దేశవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలను ఆహ్వానించి, వారి ఆలోచనలను తెలుసుకుని, వాటికి రెక్కలిచ్చేలా దాదాపు 50 లక్షల రూపాయల నగదు పురస్కారాలతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్నోవేషన్ ఛాలెంజ్ (జీఐసీ) 2026 ఆరవ ఎడిషన్ ను నిర్వహించనుంది. గీతంలోని వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా, బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సౌజన్యంతో దీనిని ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి విద్యార్థి వెంచర్ ఛాలెంజ్, ఆశాజనకమైన ఆలోచనలను ప్రభావవంతమైన, విస్తరించదగిన వెంచర్లుగా మార్చడానికి యువ ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది. పాఠశాల (10 నుంచి 12 తరగతులు), అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులను, 2025 నుంచి పట్టభద్రులైన వారిని నిజ ప్రపంచ సవాళ్లను పరిష్కరించే వినూత్న పరిష్కారాలను సమర్పించమని ఈ ఛాలెంజ్ ఆహ్వానిస్తోంది. ఈ పోటీలో జూనియర్, సీనియర్ అనే రెండు విభాగాలున్నాయి. ఇవి నగదు బహుమతులు, నిపుణుల మార్గదర్శకత్వం, వెంచర్ కోచింగ్, ఇంక్యుబేషన్ అవకాశాలు, భారతదేశంలోని అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ ఎకోసిస్టమ్ లోకి ప్రవేశాన్ని కల్పిస్తాయి. జీఐసీ 2026 ఒక క్రమబద్ధమైన ప్రయాణంలో ఆన్ లైన్ స్క్రీనింగ్, వర్చువల్ బూట్ క్యాంప్, వ్యక్తిగత మార్గదర్శకత్వం వంటివి ఈనెల 20, 21 తేదీలలో ఆన్ లైన్ సెమీ-ఫైనల్స్ తో ప్రారంభమైన డిసెంబరు 11న గీతం హైదరాబాదులో జరిగే జాతీయ గ్రాండ్ ఫైనల్ తో ముగుస్తుంది. ఈ ఛాలెంజ్ వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి (క్లైమేట్ టెక్), సుస్థిరత, వ్యవసాయం, ఫుడ్ టెక్, ఆరోగ్య సంరక్షణ, బయోటెక్నాలజీ, డీప్ టెక్, స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, క్రీడలు, ఫిట్ నెస్, నేరుగా వినియోగదారులకు (డీ2సీ), ప్రజలు నేరుగా కొనుగోలు చేసి వినియోగించే ఉత్పత్తుల బ్రాండులు (కన్స్యూమర్ బ్రాండ్స్) వంటి కీలక అంశాలలో ఆవిష్కరణలను ప్రోత్సహిస్తోంది. పోటీతో పాటు జీఐసీలో పాల్గొనే వారికి పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, పరిశ్రమల అగ్రనేతలు, అనుభవజ్ఞులైన మెంటర్ల (మార్గదర్శుల)తో సంభాషించే అవకాశాలు లభిస్తాయి. ఈ రివార్డులలో సీనియర్ ట్రాక్ లో రెండు లక్షల రూపాయల వరకు నగదు బహుమతులు, గీతం అ-ుదీ× లో ఆరు నెలల ఇంక్యుబేషన్ అవకాశాలుం టాయి. జూనియర్ ట్రాక్ ఫైనలిస్టుల కోసం లీడ్ ప్రోగ్రామ్ తో పాటు ఒక ఏడాది పాటు వ్యక్తిగతంగా వెంచర్ కోచింగ్ ఉన్నాయి. ఇవేగాక, ఉత్తమ సామాజిక ప్రభావ వ్యాపార ఆలోచన అవార్డు, లెబెన్ జాన్సన్ పీపుల్స్ ఛాయిస్ అవార్డు, డాక్టర్ జీవీవీ రావు యంగ్ ఇంజనీర్ డ్రీమర్ అవార్డులు వంటి ప్రత్యేక గుర్తింపులు కూడా ఉన్నాయి. భాగస్వాముల బలమైన నెట్ వర్కు మద్దతుతో ఐదు వేలకు పైగా స్టార్టప్ ఆలోచనలు, వందకు పైగా పిచ్ లు, 50కి పైగా జ్యూరీ సభ్యులు, 30కి పైగా భాగస్వాములు, 29 రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని ఒకచోట చేర్చి, భారతదేశ విద్యార్థి ఆవిష్కరణ, వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడమే జీఐసీ లక్ష్యం. ఇందులో పాల్గొనాలని అభిలషించే వారు ఈనెల 7వ తేదీలోగా తమ పేర్లను జీఐసీ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలి. మరిన్ని వివరాల కోసం 90630 65811, 83283 34930 నంబర్లను సంప్రదించాలి లేదా స్ర్తఅఎ ఏస్ర్తఖుఎ .వసఐ కు ఈ-మెయిల్ చేయాలి.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం

-రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

-ఏదులాపురం మునిసిపాలిటీ 14, 15, 16 వార్డులలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం ఏదులాపురం మునిసిపాలిటీ 14,15,16 వార్డులు తెల్దార్ పల్లి లో రూ. 312.90 లక్షలతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షంలోనూ ప్రజలు చూపిన ఆదరాభిమానాలు ఈ ప్రభుత్వంపై వారికున్న ప్రేమను చాటుతున్నాయన్నారు. తెల్లవారుపల్లి లో మూడు డివిజన్ల పరిధిలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల కోసం పనులకు శంకుస్థాపనలు చేసుకున్నామని తెలిపారు. గత 33 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కేవలం తెల్లవారుపల్లి ప్రాంత పరిధిలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 16.86 కోట్లు వెచ్చించి శంకుస్థాపనలు, పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే, తెల్దారుపల్లి లో మొత్తం 105 ఇందిరమ్మ ఇళ్లను రూ. 5.25 కోట్లతో మంజూరు చేయడం జరిగిందని, పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం ద్వారా పేదవాడి గుమ్మానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో సుమారు 125 సంవత్సరాల క్రితం భూముల సర్వే జరిగిందని, ఈనాడు రాష్ట్రంలో ఉన్న ప్రతి అంగుళాన్ని సర్వే చేసి భూములున్న ఆసాములకు పూర్తి భరోసా కల్పించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఈ సర్వేను వెంటనే చేపట్టాలని ఇప్పటికే కలెక్టర్ కు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, గడిచిన ఒక నెల, నెలన్నర రోజుల్లోనే ఎదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్‌లో దాదాపు రూ. 35 నుండి 40 కోట్ల వరకు అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. యంత్రాంగం తరఫున ప్రతి ఒక్క పనిని చాలా త్వరగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఏదులాపురం మునిసిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర నేత శ్రీపాద శ్రీహరికినివాళులర్పించిన పి.డి.ఎస్.యు నాయకులు

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

అంతరాలు లేని సమ సమాజం కోసం, విద్యార్థుల హక్కుల కోసం నిండు ప్రాణాలు అర్పించిన శ్రీపాద శ్రీహరి నేటి విద్యార్థి తరానికి ఆదర్శప్రాయం అని పి డి యస్ యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తిప్పారపు లక్ష్మణ్, ఖమ్మం జిల్లా యాక్టింగ్ కార్యదర్శి తిమ్మిరి.రఘుబాబు అన్నారు. జిల్లా నాయకుడు స్టాలిన్ అధ్యక్షతన మంగళవారం రాజారం గ్రామంలో పి డి యస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ శ్రీపాద శ్రీహరి, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పోట్ల రామ నరసయ్యకు పూలమాలలు వేసి నివాళులర్పించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమర్జెన్సీ కాలంలో వెంగళరావు ప్రభుత్వం 1975 నవంబర్ 03 తేదీన పీడిత ప్రజల నాయకుడు రావనర్సయ్యను, విద్యార్థి ఉద్యమ నేత శ్రీపాద శ్రీహరులను బంధించి వరంగల్ జిల్లా చిలకలగుట్ట అడవి లో కాల్చి చంపారు. వారి అమరత్వం వర్గకసి ప్రేరణకు స్ఫూర్తి అని తెలిపారు. 50 యేండ్ల కాలంలో పాలకులు మారారు తప్ప ప్రజల బతుకులు మారలేదని తెలిపారు. గ్లోబలైజేషన్ లో భాగంగా సంస్కరణలు తీసుకొచ్చారు.ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను ప్రోత్సహించారు. ఫలితంగా నేడు పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్య దూరమైంది.పేదలకు వైద్యం అందకుండా పోతుంది. యువకులకు నిరుద్యోగం పెరిగి భద్రతలేని ఉద్యోగాలతో చాలీచాలని జీతాలతో జీవితాలను గడుపుతున్నారు. ఆనాడు విద్యా,వైద్యం,అధిక ధరలు, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని గొంతెత్తి నినదించిన విద్యార్థులను ఎమర్జెన్సీ విధించి కాల్చి చంపారు. నేటికీ అవే సమస్యలు యేండ్ల తరబడి ప్రజలను పీడిస్తున్నాయి. ఈ సమయంలో నేటితరం విద్యార్థి,యువకులు పిడికిల్లు బిగించాల్సిన



అవసరం ఉంది. జెంజీ తరహా పోరాటాలు నిర్వహించి పాలకుల మెడలు వంచి సమస్యల పరిష్కారం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రశ్నించే వారు లేకపోతే పేపర్ లీకేజీలు,అవినీతి, అక్రమాలు, రాజకీయ నాయకుల దుర్మార్గాలు పెరిగి విద్యార్థి యువకులను తప్పుదోవ పట్టించే వాళ్లు ముందుకు వస్తారని అన్నారు. విద్యార్థి అమరుల స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఖమ్మం జిల్లా నాయకులు స్టాలిన్, కార్తీక్ రెడ్డి ,సుశాంత్ , గణేష్, సిద్దు, బాలు, చరణ్ ,ప్రవీణ్ , అభిలాష్, సుమన్ తో పాటు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు తిమ్మిడి హనుమంతరావు , బిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలి

మొక్కలకు నిరంతర తేమ అందించాలి: జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావు

వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి ఏఓ విజయ్ కుమార్

వర్ధన్నపేట, నవంబర్ 3,మీడియా

:ఆయిల్ ఫామ్ రైతులు రానున్న వేసవి ఎద్దడిని, ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావు సూచించారు. మంగళవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు ఆయిల్ ఫామ్ క్షేత్రంలో మండల స్థాయి ఆయిల్ ఫామ్ రైతుల సమావేశం నిర్వహించారు.నూతనంగా ఏర్పాటైన మండల ఆయిల్ ఫామ్ కమిటీ గత కొద్ది రోజులుగా వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంది. ఈ నేపథ్యంలో రైతుల సమస్యల పరిష్కారం, సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్కలకు జూన్ వరకు వేసవి వేడి ప్రభావం పడకుండా నిరంతరం తేమ ఉండేలా చూసుకోవాలని సూచించారు. చెట్ల చుట్టూ నాలుగు వైపుల జెట్‌ల ద్వారా స్ప్రింక్లర్లు ఏర్పాటు చేసి ఉదయం, సాయంత్రం నీరు అందించాలని, మల్చింగ్ చేయడంతో పాటు పశువుల ఎరువును వినియోగించాలని తెలిపారు. అప్పుడప్పుడు భూమిని నీటితో తడపడం ద్వారా నేల వేడి ప్రభావాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు.రైతుల్లో ఆయిల్ ఫామ్ సాగుపై ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో నర్సరీల్లో మొక్కల కొరత ఏర్పడుతోందని తెలిపారు. రానున్న రోజుల్లో ఆయిల్ ఫామ్ సాగు రైతులకు ఆర్థికంగా మంచి ప్రయోజనాలను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని వరి సాగుకు బదులుగా కందులు, పెసలు, పల్లీలు, మినుములు, కుసుమ వంటి ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన మండల ఆయిల్ ఫామ్ కమిటీ సభ్యులను, అధ్యక్షుడు తక్కళ్లపల్లి సత్యనారాయణ రావును అధికారులు అభినందించారు.ఈ సమావేశంలో మండల ఉద్యానవన అధికారి వేణు మాధవ్, రుషి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, గౌరవ అధ్యక్షుడు గుజ్జ గోపాల్ రావు, ఉపాధ్యక్షులు పెంచాల కుమారస్వామి, బోయినపల్లి దేవేందర్ రావు, జన్నాపురెడ్డి సురేందర్ రెడ్డి, కోశాధికారి నాంపల్లి మల్లేశం, సహాయ కోశాధికారి తిరుపతి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవ రెడ్డి, నారాయణ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు మునుకుంట్ల ఐలయ్య, భాషబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాలకు చెందిన ఆయిల్ ఫామ్ రైతులు హాజరయ్యారు.



కునూసోతు నరేష్ నాయక్ వార్డు సభ్యులు దారావత్ రవి, భూక్య వెంకటేష్, దారావత్ రాములు, దారావత్ రాంజీ,శ్రవణ్ చిన్న పాల్గొన్నారు.

భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ లో చేరిక

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన

భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

ఆలేరు ఆర్సీ, నవంబరు03/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం రెడ్డి నాయక్ తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ మండల నాయకులు భూక్యా భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో 50 మంది కార్యకర్తలు వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ భూక్య రఘునాయక్, ఒకటో వార్డ్ నెంబర్ భూక్య బుజ్జి, వివిధ పార్టీలకు చెందిన కునూసోతు శివలాల్, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ భూక్య రఘు నాయక్, నాయకులు ధారావత్ బిచ్చు నాయక్, భూక్య గణేష్, శ్రీకాంత్ రాజు వాసు,భూక్య సిద్దు భూక్య లింగ్యతో పాటు పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, పిఎస్ఎస్ మాజీ చైర్మన్ బలుగూరి మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కా రాఘవేందర్ రెడ్డి,జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, మాజీ సర్పంచ్ గోదా శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్,అంకర్ల మురళి మాజీ సర్పంచ్ గోపి నాయక్ రెడ్డి నాయక్ తండ గ్రామ శాఖ అధ్యక్షులు ఇస్లావత్ నరేష్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు

ఐదు రకాల పంటలు సాగు చేస్తూ.. ఆదర్శంగా నిలుస్తూరైతు తూము గంగాధర్

మానాలలో నీటిని సద్వినియోగం చేసుకుంటూ పంటలు సాగు చేస్తున్న రైతు తూము గంగాధర్

పంటలు పరిశీలించి.. అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , నవంబర్ 03

రుద్రంగి మండలం మానాలలో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకుంటూ.. ఐదు రకాల పంటలు సాగు చేస్తున్నారు రైతు తూము గంగాధర్. విభిన్న రకాల పంటలు వేసి.. మంచి ఆదాయం వచ్చేలా ముందుకు సాగుతున్నారు ఆ రైతు. క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించి రైతును అభినందించారు.రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన తూమ్ గంగాధర్ తన ఎకరం 20 గుంటల విస్తీర్ణంలో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకుంటూ.. ఐదు రకాల పంటలు సాగు చేస్తున్నారు. పసుపు 20 గుంటలు, వెల్లుల్లి 10 గుంటలు, ఉల్లిగడ్డ 10 గుంటలు, మిర్చి 10 గుంటలు, కొత్తిమీర 10 గుంటల్లో సాగు చేస్తున్నారు. ఉన్న నీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ.. ఆయా పంటలు సాగు చేస్తున్నారు.

ఎక్కడ విక్రయిస్తారు..?

ఐదు రకాల పంటలు సాగు చేస్తున్నారు రైతు .తూము గంగాధర్ వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పసుపు, వెల్లుల్లి ఇతర పంటలను పరిశీలించి.. పంట ఎన్ని రోజులకు కోతకు వస్తుంది? ఎంత దిగుబడి వస్తుంది? ఎక్కడ విక్రయిస్తారు? ఎంత ఆదాయం వస్తుందో ఆరా తీశారు. పసుపు స్థానిక లేదా కోరుట్ల, మెట్ పల్లి, నిజామాబాద్ కేంద్రాలకు తరలించి అమ్ముతామని రైతు చెప్పారు. మిగతా పంటలకు స్థానికంగా మార్కెట్ సౌకర్యం ఉందని పేర్కొన్నారు పరిశీలనలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా ప్రణాళిక శాఖ అధికారి సంపత్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అష్టల్ బేగం, జిల్లా



ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, తహసీల్దార్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

శ్రీజ ఇండస్ట్రీస్ బియ్యం అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి

- రూ.6.90 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : బైరెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం ,నవంబర్03(మీడియా టుడే):

శ్రీజ ఇండస్ట్రీస్‌లో జరిగిన బియ్యం అక్రమాలపై సీబీఐ, ఈడీ, విజిలెన్స్ విభాగాలతో సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తగూడెంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.శ్రీజ ఇండస్ట్రీస్‌కు కేటాయించిన 175 మెట్రిక్ టన్నుల బియ్యంలో సుమారు 42 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పక్కదారి పట్టించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయించినట్లు ఆరోపించారు. 2025--26 ఆర్థిక సంవత్సరంలో ఈ వ్యవహారం ద్వారా సుమారు రూ.6.90 కోట్ల ప్రజాధనం దుర్వినియోగమైనట్లు పేర్కొన్నారు. మిల్లు యజమాని ఆళ్ల మురళీకృష్ణతో పాటు ఈ అక్రమాలకు సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.కేసు నమోదు చేసినట్లు చెబుతున్న పోలీసులు మూడు రోజులైనా ఎఫ్ఐఆర్ ప్రతిని బహిర్గతం చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు రాజకీయ ప్రమేయంపై వస్తున్న ఆరోపణలపైనా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.అక్రమాలకు బాధ్యులైన వారి నుంచి 25 శాతం పెనాల్టీతో సహా ప్రజాధనాన్ని రికవరీ చేయాలని, అక్రమ ఆస్తులను జప్తు చేయాలని, నిర్లక్ష్యం వహించిన సివిల్ సప్లై అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జాటోత్ వెంకన్న నాయక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాకేష్ బాబు, ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడు మంగీలాల్ నాయక్, మండల అధ్యక్షులు బలగం శ్రీధర్, సాయి శ్రీనివాస్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కోల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రముఖ న్యూట్రిషనిస్ట్, హెల్త్ కోచ్ కేతిడి మధు జన్మదిన వేడుకలు

ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతోనే సంపూర్ణ ఆరోగ్యం -కేతిడి సునీత మధు

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,
వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

వరంగల్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యూట్రిషనిస్ట్, హెల్త్ కోచ్ కేతిడి మధు జన్మదిన వేడుకలను మంగళవారం కుటుంబ సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, హెల్త్ కోచ్‌ల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో పాటు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కేతిడి సునీత మధు మాట్లాడుతూ.. నేటి ఆధునిక జీవనశైలిలో మారుతున్న ఆహారపు అలవాట్లు, సమయపాలన లేని భోజనం, పోషక విలువలు లేని ఆహార పదార్థాల వినియోగం కారణంగా సమాజంలో అనేక అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,చిన్న వయస్సు నుంచే మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు.మనిషి జీవితంలో ఆరోగ్యమే అత్యంత విలువైన సంపద అని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ బాధ్యతలను, సామాజిక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలమని పేర్కొన్నారు. ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో అవసరమైన పోషక పదార్థాలు ఉండేలా చూసుకోవాలని, సమతుల్య ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఆకలికి తగిన విధంగా, సరైన సమయానికి ఆహారం తీసుకోవడంతో పాటు తగినంత నీరు తాగడం, శరీరానికి అవసరమైన విశ్రాంతి కల్పించడం కూడా ముఖ్యమని వివరించారు.అలాగే ప్రతిరోజూ ఉదయం కొంత సమయం వ్యాయామం, యోగా,నడక వంటి శారీరక శ్రమకు కేటాయించాలని సూచించారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అనేక సమస్యలను నివారించవచ్చని అన్నారు. ప్రతి కుటుంబంలో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.జన్మదిన వేడుకల సందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ హెల్త్ కోచ్‌లు సరిత శ్రీధర్,సౌభాగ్య బుచ్చిరాములు, శ్రీవేణి ప్రమోద్, జయ శ్రీనివాస్, సావిత్రి నాగరాజు,



కల్పన,శిరీష రవి,మహేశ్వరి మహేశ్ తదితరులు కేతిడి సునీత మధుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతూ,ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య జరిగాయి.

అనారోగ్యంతో బాధపడుతున్న మధులతకు పరామర్శ

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ -త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



మీడియా టుడే సత్తుపల్లి/ నవంబర్ 3

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం. కష్టాల్లో ఉన్నవారికి ధైర్యం చెప్పడం తన బాధ్యతగా భావిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనేత డాక్టర్ మట్టా విజయ్ కుమార్ మానవీయతను చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న చల్లగుళ్ళ మధులత నివాసానికి మంగళవారం వెళ్లి ఆమెను పరామర్శించారు.సత్తుపల్లిపట్టణంలోని కాకర్లపల్లి రోడ్డులో నివాసం ఉంటున్న నరుకుళ్ళ అప్పారావు సతీమణి మధులత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమెకు ధైర్యం చెబుతూ, త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితం గడపాలని ఆకాంక్షించారు. కష్టకాలంలో పలకరింపు, ఆత్మీయ పరామర్శ బాధిత కుటుంబానికి కొండంత ధైర్యాన్నిస్తాయని ఈ సందర్భంగా ఆయన చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావుతో పాటు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

లింగయ్య మృతదేహానికి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ అంబాల చంద్రమౌళి మాదిగ

టేకుమట్ల మండల్ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కుర్రే మల్లన్న

భూపాలపల్లి /టేకుమట్ల మీడియా టుడే
నవంబర్ 03



టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన దసారపు రవి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం తండ్రి దాసరి లింగయ్య మంగళవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వివిధ రాజకీయ, సామాజిక సంఘాల నాయకులు గర్మిళ్లపల్లిలోని ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం దాసరి లింగయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో వారికి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు రామ్ రామచందర్ మాదిగ, జిల్లా నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, గాజుల బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు మాడుగుల వీరయ్య మాదిగ, అక్కల భద్రయ్య, ఇల్లందుల శంకర్, రేణిగుంట్ల శంకర్, ఈసంపెల్లి పోశాలు, పాల శంకర్ మాదిగ,ఈసంపెల్లి రాజయ్య మాదిగ పలువురు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని దాసరి లింగయ్యకు నివాళులర్పించారు.

మురసు తుఫానుపై మంత్రి పొంగులేటి ఆరా

మీడియా టుడే / సత్తుపల్లి - నవంబర్ 3



ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లతో మాట్లాడిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రైతులు అప్రమత్తంగా ఉండాలి అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచన మురసు తుఫాన్ ఎఫెక్ట్ పై రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈరోజు ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మాట్లాడినారు. జిల్లాలో కురుస్తున్న వర్షపాత వివరాలతో పాటు రైతులు కు ఉన్న సమస్యలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులకు వివరించారు.ఈ తుఫాన్ జిల్లాలో ప్రభావం ఎక్కువగా ఉంటుంది అని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు సూచనలు చేశారు. ఈ తుఫాన్ ప్రభావంతో వరి పరిస్థితిని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రధాన జలాశయాల్లో ఉన్న నీటి నిల్వలు వివరాలను మంత్రి శ్రీనివాస రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ తుఫాను తో ఎలాంటి నష్టం జరగకుండా క్షేత్రస్థాయి సిబ్బందిని అలర్ట్ గా ఉండే విధంగా ఆదేశాలు ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు.

6వ బెటాలియన్‌లో మెన్ బ్యారెక్స్ నిర్మాణానికి ఎస్పీ భూమిపూజ

- సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం

భద్రాద్రి కొత్తగూడెం
,నవంబర్03(మీడియా టుడే):



చాతకొండలోని 6వ పోలీస్ బెటాలియన్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ పి.సి.వి. రమణ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం సిబ్బంది నుంచి ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు.బెటాలియన్ సిబ్బంది సంక్షేమం, సౌకర్యాల కల్పనలో భాగంగా నూతనంగా నిర్మించనున్న మెన్ బ్యారెక్స్‌కు ఎస్పీ భూమిపూజ నిర్వహించారు. సిబ్బందికి కల్పిస్తున్న వసతులు, చేపట్టనున్న నిర్మాణాలపై కమాండెంట్‌తో చర్చించారు. అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా పోలీసు శాఖ పనితీరును మరింత బలోపేతం చేయవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ ఎస్. శ్రీధర్ రాజా, అసిస్టెంట్ కమాండెంట్లు ఎ.వి. రమణయ్య, రామకృష్ణ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐలు జె. లెనిన్ బాబు, సి.హెచ్.వి. శ్రీనివాసరెడ్డి, జి.వి. రామారావు, బి. జానయ్య, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ఎస్సై పెగడ రాజ్ కుమార్‌కు ఘన సన్మానం

ఆదిజాంబవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్కారం

పర్వతగిరి నవంబర్ 3, మీడియా టుడే



పర్వతగిరి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై పెగడ రాజ్ కుమార్‌ను ఆదిజాంబవ సంక్షేమ సంఘం పర్వతగిరి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు ఎస్సైకు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఎస్సైకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు ఆయన చేపట్టే కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిజాంబవ సంక్షేమ సంఘం సభ్యులు చిన్నపాక శ్రీనివాస్, మాసాని యాకూబ్, వంగాల రవీందర్, జంగిలి బాబు, జన్ను దిలీప్, కందికట్ల స్కైలాబ్ బాబు, మాసాని సమ్మయ్య, మాసాని శ్రీనివాస్, తక్కలపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు నమోదు చేసుకోండి

అర్హులైన పట్టభద్రులందరూ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలి

మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి విజ్ఞప్తి

పర్వతగిరి నవంబర్ 3, మీడియా టుడే

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండల పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పర్వతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగ యువత ఆకాంక్షలు, విద్యావంతుల అభిప్రాయాలు చట్టసభల్లో ప్రతిబింబించాలంటే ప్రతి అర్హులైన పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.మండలంలోని డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, అర్హతలను పరిశీలించి, అవసరమైన ధ్రువపత్రాలతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు.ఓటు హక్కు కేవలం ఒక హక్కు మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంలో మన అభిప్రాయాన్ని బలంగా వినిపించే శక్తి అని అన్నారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం, విద్యావంతుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఓటరు నమోదులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.'ఓటు హక్కు మన హక్కు. ఓటు నమోదు మన బాధ్యత' అనే నినాదంతో అర్హులైన పట్టభద్రులందరూ ముందుకు వచ్చి తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఇస్లావత్ సావిత్రి కోరారు.

మురసు తుఫాను ప్రభావంతో నేలకొరిగిన వరి పంటలు

రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకుల డిమాండ్

చిలుకూరు, నవంబరు 03మీడియా టుడే



మురసు తుఫాను ప్రభావంతో చిలుకూరు మండల వ్యాప్తంగా వరి పంటలు నేలకొరిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన వరి పంట చేతికొచ్చే సమయంలో తుఫాను ప్రభావంతో నేలకొరగడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.పంట సాగు కోసం వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి, రేయింబవళ్లు కష్టపడి పండించిన పంట ప్రకృతి వైపరీత్యం కారణంగా దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి పంటలు నేలకొరగడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని వాపోతున్నారు.ప్రభుత్వ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్య సదుపాయాలు కల్పించాలి



మీడియా టుడే టీవీ రమణ

మార్చురీ గదిలో ఫ్రీజర్ ఏర్పాటు చేయాలి ఆర్థోపెడిక్ వైద్యుడిని నియమించాలి, మరియు జనరేటర్ హాస్పిటల్ కి ప్రత్యేకమైనటువంటి ట్రాన్స్ఫారం, డయాలసిస్ సెంటర్ ని ఏర్పాటు చేయాలని.. .సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా.. జిల్లా కలెక్టర్కు వినతిగార్ల: మహబూబాబాద్ జిల్లా గార్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సదుపాయాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఎం ఆధ్వర్యంలో ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. గార్ల ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా మార్చురీ గది (శవపరీక్ష గది) ప్రారంభించడం సంతోషకరమైన విషయమే అయినప్పటికీ, అందులో శవాలను భద్రపరిచేందుకు అవసరమైన ఫ్రీజర్ ఏర్పాటు చేయకపోవడం విచారకర మన్నారు. మార్చురీ నిర్వహణకు అవసరమైన వైద్యుడిని, సంబంధిత సిబ్బందిని కూడా ఇప్పటివరకు నియమించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం భవనాలు ప్రారంభించడం వల్ల ప్రజలకు ప్రయోజనం ఉండదని, వాటికి అవసరమైన పరికరాలు, సిబ్బంది, వైద్య సేవలు కూడా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా గార్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎముకలు, కీళ్ల సంబంధిత సమస్యలకు చికిత్స అందించే ఆర్థోపెడిక్ వైద్యుడు లేకపోవడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రమాదాల్లో గాయపడినవారు, ఎముకలు విరిగినవారు, ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడుతున్నవారు దూర ప్రాంతాల్లోని ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఈ సందర్భంగా ప్రధానంగా పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు.గార్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ గదిలో వెంటనే శవాలను భద్రపరిచే ఫ్రీజర్ ఏర్పాటు చేయాలి.మార్చురీ నిర్వహణకు అవసరమైన వైద్యుడిని, సంబంధిత సిబ్బందిని నియమించాలి.ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయి ఆర్థోపెడిక్ వైద్యుడిని నియమించాలి. ఎముకలు, కీళ్లకు సంబంధించిన ఆపరేషన్లు నిర్వహించేందుకు అవసరమైన వైద్య పరికరాలు, ఆపరేషన్ థియేటర్ సామగ్రిని సమకూర్చాలి.పేద, మధ్యతరగతి ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రిని అభివృద్ధి చేయాలి.ఈ సందర్భంగా సీపీఎం గార్ల మండల కార్యదర్శి అలవాల సత్యవతి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులు పేద ప్రజలకు ప్రాణాధారమని, వైద్య సదుపాయాల కొరతతో ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గార్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుత్తేటి వీరభద్రం,అంబటి వీరస్వామి, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు,ంఎ మౌలానా, ఐద్వ అధ్యక్షులు కార్యా దర్శి చింతా మౌనిక, మల్లెల నాగమణి ఎ రామకృష్ణ వార్డు సభ్యులు శ్రీ పూర్ణచందర్ రావు, ఇస్తారీ, బి శ్రీను తదితర సీపీఎం నాయకులు, ఐద్వా మహిళలు కార్యకర్తలు, పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆసుపత్రి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత.. గార్ల ప్రభుత్వ ఆసుపత్రికి పూర్తిస్థాయి వైద్య సదుపాయాలు కల్పించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

మూలనపడ్డ చెత్త సేకరణ వాహనానికి మళ్లీ జీవం!

సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్ ప్రత్యేక చొరవ- గ్రామ పారిశుద్ధ్యానికి పెద్దపీట.. గ్రామస్తుల హర్షం.

పర్వతగిరి నవంబర్ 3, మీడియా టుడే

పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా జమాల్పురం గ్రామ సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గత కొంతకాలంగా సరైన పర్యవేక్షణ లేక మరమ్మతులకు గురై మూలనపడి ఉన్న గ్రామపంచాయతీ చెత్త సేకరణ వాహనం (నంబర్: ూూ 24 ు 5714)ను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు మరమ్మతులు చేయిస్తున్నారు.స్వచ్ఛ భారత్--స్వచ్ఛ తెలంగాణ--స్వచ్ఛ జమాల్పురం లక్ష్యంతో గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను పటిష్టం చేయాలనే సంకల్పంతో సర్పంచ్ ఈ చర్య చేపట్టారు. చెత్త సేకరణ వాహనం పనిచేయకపోవడంతో గ్రామంలో చెత్త సేకరణకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, సమస్యను గుర్తించిన సర్పంచ్ తన సొంత చొరవతో వాహనానికి మరమ్మతులు చేయించి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నారు.వాహనం తిరిగి అందుబాటులోకి వస్తే గ్రామంలోని ప్రతి వీధిలో చెత్త సేకరణ సక్రమంగా జరిగే అవకాశం ఉండటంతో పాటు, పరిసరాల పరిశుభ్రత మెరుగుపడనుంది. అపరిశుభ్రత కారణంగా వ్యాధులు ప్రబలకుండా నివారించేందుకు కూడా ఈ చర్య దోహదపడనుంది .గ్రామాభివృద్ధితో పాటు ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ సర్పంచ్ తీసుకున్న చొరవపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని చర్యలు చేపట్టాలని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు.



ఇళ్ల స్థలాల సాధనకై జేఎన్జే సొసైటీ సభ్యుల ధర్నా

-పేట్ బషీరాబాద్, నిజాంపేట్ స్థలాలే ఇవ్వాలని డిమాండ్ - జర్నలిస్టుల ఇళ్లస్థలాల పై జాప్యం తగదు

-ప్రత్యేక జీవో ద్వారా స్థలాలు కేటాయించాలి - టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 3

హైదరాబాద్ ఇళ్లస్థలాల కోసం పద్దెనిమిదేళ్లుగా ఎదురు చూస్తున్న జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులు తమకు ఇకనైనా ప్రభుత్వం ఇళ్లస్థలాలిచ్చి న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం ఇందిరాపార్కు వద్ద ధర్నా చేశారు. జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ(టీమ్ జేఎన్ జే) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో సొసైటీ సభ్యులతో పాటు పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు, సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ ధర్నాలో పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం జాప్యం చేయడం సరైంది కాదని అన్నారు. 18 ఏళ్ళ క్రితం జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి పేట్ బషీరాబాద్, నిజాంపేట్ లలో కేటాయించి స్థలాలను ఆ సొసైటీ సభ్యులకు ఇవ్వకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం అన్యాయమని ధ్వజమెత్తారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ స్థలాలు కేటాయించేలా ప్రత్యేక జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా, జర్నలిస్టులకిచ్చిన ఇళ్ల స్థలాల హామీని అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. 18 ఏళ్ల క్రితం ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు చెల్లించి ఇళ్ల స్థలాల కోసం ఇంతకాలం ఎదురుచూస్తున్న జేఎన్జే హౌసింగ్ సొసైటీ సభ్యులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిజాం పేటలో సర్వే నంబర్ 332లో 32 ఎకరాలు, పేట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 25/2 లో 38 ఎకరాల భూమి కేటాయించారని, ఈ భూమిని ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లడమేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అంతేకాకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పలుమార్లు హామీలిచ్చారని వారు గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు (జీవో) జారీ చేసి జేఎన్ జే సొసైటీ సభ్యులకు, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సొసైటీ సభ్యులు రమణారావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో పాల్గొన్న సభ్యులు తమకు పేట్ బషీరాబాద్, నిజాంపేట స్థలాలనే ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేశారు.సీనియర్ పాత్రికేయులు ఎంవీఆర్ శాస్త్రి, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, టీఆర్ ఎస్ మీడియా విభాగం అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, జేఎన్ జే సొసైటీ నాయకులు అశోక్ రెడ్డి, శ్రీనివాసరావు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్లు ఎం. రవికుమార్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బీజేపీ లేబర్ సెల్ కో-కన్వీనర్గా మద్దుల చంద్రప్రకాష్ రెడ్డి నియామకం

కూకట్పల్లి నవంబర్ 3 (మీడియా టుడే ప్రతినిధి)

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా (అర్బన్) బీజేపీ కార్మిక విభాగం (లేబర్ సెల్) కో-కన్వీనర్గా ప్రశాంత్ నగర్ డివిజన్కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు మద్దుల చంద్రప్రకాష్ రెడ్డి నియమితులయ్యారు. జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ కర్నాటి యోగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర లేబర్ సెల్ కన్వీనర్ అందే శ్రీనివాస్ సమక్షంలో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన చంద్రప్రకాష్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు చంద్రప్రకాష్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, నూతన బాధ్యతలు చేపట్టినందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం క్రమశిక్షణతో, నిబద్ధతతో నిరంతరం కష్టపడే కార్యకర్తలకు పార్టీ ఎప్పటికప్పుడు తగిన గుర్తింపు, బాధ్యతలు కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. కొత్తగా చేపట్టిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్మికుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. కార్మికులకు పార్టీ తరఫున అండగా నిలుస్తూ, ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ నియామకం పట్ల చంద్రప్రకాష్ రెడ్డికి పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.



సీనియర్ జర్నలిస్ట్ 'సావల్కర్'కు షిర్డీలో ఘన సన్మానం

మాహులీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో 32 మందికి పురస్కారాలు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 3

నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం ఘన్పూర్కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ సావల్కర్ శ్రీధర్ రావును షిర్డీలో ఘనంగా సత్కరించారు. "మాహులీ హెల్ప్ ఫౌండేషన్ - 2026" ఆధ్వర్యంలో ఆయనను ఉత్తమ జర్నలిస్టుగా ఎంపిక చేసి బుధవారం ఈ సన్మానాన్ని అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కార్యాలయ అధికారిణి మంజూషా కులకర్ణి హాజరయ్యారు. మాహులీ ఫౌండేషన్ అధ్యక్షులు సురేష్ మూలే, కార్యనిర్వాహక అధ్యక్షురాలు సరళా శేష్, కోపర్గావ్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మకరంద్, 'సకాల్' పత్రిక సంపాదకులు సతీష్లతో పాటు పలువురు మహిళా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సావల్కర్తో పాటు వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన మరో 32 మందికి కూడా ఫౌండేషన్ ప్రతినిధులు పురస్కారాలు అందజేశారు.సాక్షాత్తు సాయిబాబా కొలువైన షిర్డీ పుణ్యక్షేత్రంలో తమను సత్కరించడం పట్ల అవార్డు గ్రహీతలు హర్షం వ్యక్తం చేశారు. తమను గుర్తించి గౌరవించిన ఫౌండేషన్ నిర్వాహకులు సురేష్ మూలే, సరళా శేష్, జ్ఞానేశ్వరి మూలే, హేమంత్ వైద్య, ధనంజయ్ గవాలే తదితరులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

1989లోనే పత్రికారంగ ప్రవేశం:

సావల్కర్ జర్నలిజం ప్రస్థానం 1989లో నిజామాబాద్ కేంద్రంగా వెలువడే 'పొద్దు' దినపత్రిక ద్వారా ప్రారంభమైంది. నాటి 'పొద్దు' కో-ఆర్డినేటర్, ప్రస్తుత వి6 మరియు వెలుగు పత్రికల ప్రధాన సంపాదకులు (సీఈఓ) రవి అంకం ప్రోత్సాహంతోనే తాను జర్నలిజంలో తొలి అడుగు వేశానని శ్రీధర్ రావు గుర్తుచేసుకున్నారు. పత్రిక సంపాదకులు బైస రామదాసు తనకు ఈ రంగంలో ఓనమాలు నేర్పించారని, వీరిద్దరికీ సదా రుణపడి ఉంటానని చెప్పారు.ఆ తర్వాత ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, వార్త, కబురు, నమస్తే తెలంగాణ, హైదరాబాద్ మిర్రర్ వంటి ప్రముఖ దినపత్రికల్లో మండల, నియోజకవర్గ స్థాయి ప్రతినిధిగా, స్టాఫ్ రిపోర్టర్గా సుదీర్ఘ సేవలు అందించారు.హైదరాబాద్ కేంద్రంగా సేవలు:2014లో సావల్కర్ కుటుంబం నిజాంపేట్ (హైదరాబాద్)కు మకాం మార్చింది. తన చిరకాల మిత్రుడు, సీనియర్ జర్నలిస్ట్ పటేల్ మధుసూదన్ రెడ్డి సహకారంతో శ్రీధర్ రావు 'మెట్రో ఈవినింగ్స్' దినపత్రికలో సీనియర్ జర్నలిస్ట్గా చేరారు. ఆ పత్రిక సీఎండీ, ప్రధాన సంపాదకులు దేవరకొండ కాళిదాస్ వద్ద మార్గదర్శకత్వం పొందుతూ జర్నలిస్ట్గా మరింత నిష్ణాతులయ్యారు. తన జర్నలిజం ప్రయాణంలో ప్రోత్సహించిన ఎడిషన్, డెస్క్ ఇన్చార్జులకు, సీనియర్ జర్నలిస్టులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.గతంలోనూ పలు పురస్కారాలు :1997లోనే నిజామాబాద్ జిల్లా భగత్ సింగ్ యువజన సంఘం సావల్కర్ను జిల్లా స్థాయి "ఉత్తమ పరిశోధనాత్మక జర్నలిస్ట్"గా ఎంపిక చేసి నగదు పురస్కారంతో సత్కరించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన 'జన్మభూమి' కార్యక్రమంలో డిచ్పల్లి మండల స్థాయిలో ఉత్తమ విలేఖరిగా అవార్డు పొందారు. వీరితో పాటు లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, పీఆర్టీయూ, గ్రామాభ్యుదయ మండలి వంటి సంస్థల నుంచి కూడా శ్రీధర్ రావు అనేక సందర్భాల్లో సన్మానాలు అందుకున్నారు.

కూకట్పల్లి హౌసింగ్ బోర్డు ఎమినిటీస్ స్థలాల వేలాన్ని నిలిపివేయాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

అవసరమైతే కాలనీ ప్రజలతో కలిసి ఉద్యమిస్తాం





కూకట్పల్లి, నవంబర్ 3(మీడియా టుడే ప్రతినిధి)

కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎమినిటీస్ స్థలాలను ఖాళీ స్థలాల పేరుతో బహిరంగ వేలం ద్వారా విక్రయించడాన్ని వెంటనే నిలిపివేయాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హౌసింగ్ బోర్డు అధికారులను డిమాండ్ చేశారు. జేఎన్టీయూ--హైటెక్ సిటీ రోడ్డులోని ఫోరమ్ మాల్ చౌరస్తా వద్ద పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం కేటాయించిన సుమారు 2,500 గజాల స్థలాన్ని కమర్షియల్ ప్లాట్ పేరుతో వేలం వేయడానికి అధికారులు చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. లక్షలాది మంది నివసిస్తున్న కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో కనీసం ఒక్క పెట్రోల్ బంక్ కూడా లేదని, ఇలాంటి అవసరాల కోసం కేటాయించిన స్థలాలను కూడా విక్రయించడం వల్ల భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.సుమారు 50 ఏళ్ల క్రితం కాలనీ లేఅవుట్ రూపొందించిన సమయంలో ప్రజల అవసరాల కోసం కేటాయించిన ఎమినిటీస్ స్థలాలు ప్రస్తుతం కాలనీ విస్తరణ, జనాభా పెరుగుదల నేపథ్యంలో ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. ఇప్పటికే పరిమితంగా ఉన్న స్థలాలను విక్రయిస్తే భవిష్యత్తులో పార్కులు, ఇతర ప్రజావసరాల స్థలాలు కూడా మిగలవని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎమినిటీస్ స్థలాలను విక్రయించనివ్వబోమని, అవసరమైతే కాలనీ ప్రజలతో కలిసి పార్టీలకు అతీతంగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి హౌసింగ్ బోర్డు వివిధ ఫేజ్లకు చెందిన సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి భూముల వేలం అంశంపై చర్చించారు. కాలనీ ప్రజల ప్రయోజనాల కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

నక్కలగండి ప్రాజెక్టు ముంపు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని తహసిల్దార్కు వినతి



మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 3):

అచ్చంపేట మండల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతంలో నిర్మిస్తున్న నక్కలగండి ప్రాజెక్టు లో ముంపుకి గురవుతున్న రైతుల ఆస్తులకు నష్టపరిహారం చెల్లించాలని, మంగళవారం మన్నె వారి పల్లి గ్రామాల రైతులు తహసిల్దార్ సైదులుకు వినతి పత్రం సమర్పించారు. పురాతన దేవాలయాలు ముఖ్యమైన సమాధులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని వినతిపత్రంలో కోరినట్లు రైతులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎంపీడీవో కార్యాలయంలో 16వ విడత సామాజిక తనిఖీలు.

మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 3):



వి బి జి రాంజీ 16వ జాతీయ సామాజిక తనికి మంగళవారం అచ్చంపేట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనికెల ప్రాధాన్యం ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత జవాబుదారీతనం, ప్రజల భాగస్వామ్యం పై అధికారులు సిబ్బందితో చర్చించారు. నిధుల వినియోగం, పనుల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చిన్న ఓబులేష్ ఎంపీడీవో అరుంధర్ రావు, ఆయా గ్రామాల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాం

రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ -ఈడా శేషగిరిరావు

ఆధార్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు



వర్ధన్నపేట, నవంబర్ 3, మీడియా టుడే

వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎమ్మెన్నార్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆధార్ పార్టీ నియోజ కవర్గ సమావేశం ఇంచార్జ్ పుచ్చ కాయల దేవేందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆధార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఈడ శేషగిరిరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాము ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. రాబోయే ఎన్నికల ను దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించే విధంగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తాము పార్టీని బలోపేతం చేయడం కోసం నిరంతరం కృషి కొనసాగుతుందని అన్నారు ఎస్సీ ఎస్టీ నియోజకవర్గాల్లో పేదలు మాత్రమే పోటీ చేసే విధంగా కార్యాచరణ ఉంటుంది పేదలుగా ఉన్న ధనికులకు అవకాశం కల్పించేదే లేదని స్పష్టం చేశారు మహిళలకు ఎక్కువ సంఖ్యలో సీట్లు కేటాయించి ప్రాధాన్యత కల్పిస్తాము రాబోయే 2028 29 ఎన్నికల్లో అసెంబ్లీ,లోక్సభ అన్ని స్థానాలకు పోటీ చేస్తామని అన్నారు ప్రస్తుతము వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా పార్టీ తరపున త్వరలోనే అభ్యర్థిని ప్రకటించి ఎన్నికల్లో పోటీ చేస్తామని అన్నారు ఈ సమావేశంలో అంబోజు బుడ్డయ్య,అలెం వెంకటేశ్వర్లు,బండ రాజారావు, తోడేటి దుర్గాప్రసాద్, గునిగంటి శ్రీనివాస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాక చిలుకూరులో భీమ్ హోమ్ నిర్మాణానికి శంకుస్థాపన

చిలుకూరు,నవంబర్ 3 మీడియా టుడే



సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని స్వేరోస్ కుటుంబ సభ్యులకు, డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అభిమానులకు ముఖ్య సమాచారం. చిలుకూరు మండల కేంద్రంలో జిల్లా స్వేరోస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న భీమ్ హోమ్కు నవంబర్ 6వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు.కందుకూరి గురవయ్య (లేట్) వారి పిల్లల కోసం నిర్మించనున్న భీమ్ హోమ్ శంకుస్థాపన కార్యక్రమానికి స్వేరోస్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ కార్యక్రమానికి కోదాడ నియోజకవర్గ స్వేరోస్ కుటుంబ సభ్యులు, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అభిమానులు, జిల్లా పీపీఎల్ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా స్వేరోస్ అధ్యక్షుడు పిడమర్తి దశరథ స్వేరో కోరారు.

తెలంగాణ శాసనసభ తరఫున జాతీయ స్థాయి సదస్సులో ప్రాతినిధ్యం వహించనున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ


మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 3):



జాతీయస్థాయి పీఏసీ సదస్సులో తెలంగాణ శాసనసభ తరఫున టిపిసిసి ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వహించనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత పార్లమెంట్తో పాటు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభల పబ్లిక్ అకౌంట్స్ కమిటీల (పిఏసి) చైర్మన్లు, సభ్యుల జాతీయ సదస్సు కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో జరగనుందని ఆడిట్, జవాబుదారీతనం మరియు సుపరిపాలన -- పీఏసీ మారుతున్న పాత్ర" (ూబఎజ్, అకౌంటెబిలిటీ అండ్ గుడ్ గవర్నన్స్ -- ది ఏవోలవింగ్ రోల్ అఫ్ ది పిఎసి) అనే ప్రధాన అంశంపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించనున్నారు. ప్రజాధనం సక్రమంగా వినియోగం కావడం, ప్రభుత్వ ఖర్చుల్లో పారదర్శకతను పెంపొందించడం, ఆర్థిక నిర్వహణలో జవాబుదారీతనాన్ని నిర్ధారించడం, ప్రజా ప్రయోజనాల పరిరక్షణలో శాసనసభల పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఈ జాతీయ సదస్సు ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు.ఈ సదస్సు ద్వారా ప్రజా పద్దుల కమిటీల బాధ్యతలు, విధులు, ఆర్థిక పర్యవేక్షణలో వాటి పాత్రపై వివిధ రాష్ట్రాల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, అనుభవాలను పంచుకోనున్నారని తెలిపారు.

రేపు భైంసాలో ఎస్పీ ప్రజావాణి

భైంసా నవంబర్ 3, మీడియా టుడే జిల్లా ప్రతినిధి:



నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ రేపు (బుధవారం) భైంసాలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు భైంసా క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి ఫిర్యాదులు, సమస్యలను స్వయంగా స్వీకరించనున్నారు. జిల్లా ప్రజలు తమ సమస్యలపై నేరుగా ఎస్పీని కలిసి ఫిర్యాదులు అందజేయవచ్చని పోలీస్ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

హైదర్ నగర్, నందమూరి నగర్ కాలనీల్లో సమస్యల పరిష్కారానికి పాదయాత్ర

కూకట్పల్లి, నవంబర్ 03 (మీడియా టుడే ప్రతినిధి)



హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్, నందమూరి నగర్ కాలనీల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు విద్యుత్, జలమండలి అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న విద్యుత్, తాగునీరు, ఇతర మౌలిక వసతుల సమస్యలను పరిశీలించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణనలోకి తీసుకుని డివిజన్‌లో అత్యవసరంగా పరిష్కరించాల్సిన పనులకు ప్రాధాన్యత ఇస్తామని నార్నె శ్రీనివాసరావు తెలిపారు. చిన్న సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని, కాలనీల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించి ప్రజలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఫూజ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో హైదర్ నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ విద్యుత్ శాఖ ఏఈ మాధురి, లైన్‌మెన్ కాళీ, జలమండలి మేనేజర్ విలియం ప్రకాష్, సూపర్‌వైజర్ నరేంద్ర, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ సన్‌ప్రీత్ సింగ్

కూకట్‌పల్లి, నవంబర్ 3
మీడియా టుడే ప్రతినిధి



సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ మంగళవారం కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల పరిరక్షణ, అధికారుల పనితీరు, ట్రాఫిక్ విధుల అమలును పరిశీలించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ట్రాఫిక్ నియంత్రణపై అధికారులతో సమీక్ష నిర్వహించి, రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను అరికడుతూ వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ-2 శేషాద్రి రెడ్డి, ఐపీఎస్, ఏడీసీపీ వీరన్న, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ గిరిప్రసాద్, ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటికో ఇంకుడు గుంత..ప్రతి పొలానికీ కుంట

జలసిరి తో ప్రతి వర్షపు చుక్కనూ ఒడిసి పట్టాలి

-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , నవంబర్ 03 :

కొత్తపల్లి మండలంలోని బద్దిపల్లిలో వివి జి రాంజీ కార్యక్రమం ద్వారా నిర్మించిన కమ్యూనిటీ వ్యవసాయ ఇంకుడు గుంతను,నాగుల మల్యాల గ్రామంలో రైతు ఎడ్ల లత పొలం వద్ద నిర్మించిన పంట కుంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. భూగర్భ జలాల పెంపుదల,నీటి సంరక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమం కింద గుంతల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని అన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచడం ద్వారా భవిష్యత్తులో నీటి కరువు రాకుండా చూడవచ్చని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఇండ్ల వద్ద ఇంకుడు గుంతలు, పంట పొలాల వద్ద పంట కుంటలు, ప్రభుత్వ భూముల్లో కమ్యూనిటీ వ్యవసాయ ఇంకుడు గుంతల నిర్మాణం శరవేగంగా సాగుతోందని తెలిపారు. వివి జి రాంజీ కార్యక్రమం ద్వారా ఈ పనులు చేపడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. జలసిరి ద్వారా నీటి వనరులు పెంపొందించేందుకు, రైతులకు మరింత మేలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఎల్ నినో నేపథ్యంలో జలసిరి కార్యక్రమం ద్వారా ఇంకుడు గుంతలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జి పనులను చేపట్టామని, వీటిని నిర్మించుకునేందుకు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు రావాలని సూచించారు. సర్పంచులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమం పై గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో నిర్మించే కమ్యూనిటీ ఇంకుడు గుంతల్లో చేపల పెంపకాన్ని కూడా ప్రోత్సహిస్తామని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన: కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. సిబ్బంది వివరాలు, వైద్య సేవలు, మందుల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు కేంద్రానికి వస్తున్న రోగుల సంఖ్య, ఆరోగ్య పరీక్షల గురించి వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. గ్రామస్తులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఏఓ సంతోష్, మండల ప్రత్యేక అధికారి రణధీర్ కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ స్వాతి, ఇంజనీర్ స్పందన, విద్యాశాఖ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, ఎంఏవో ఆనందం, ప్రిన్సిపాల్ లు రమాదేవి, కె. శ్రీనివాస్, సర్పంచులు శ్రీనివాస్, అంజయ్య, చంద్రకళ, నిమ్మల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి తడిసి 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం

త్రిపురారం, నవంబర్ 3: మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)



త్రిపురారం మండలం బొర్రాయిపాలెం గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రేషన్ బియ్యం తడిసి ఖరాబైంది. గ్రామంలోని రేషన్ షాపు లోతట్టు ప్రాంతంలో ఉండటంతో షాపులో నిల్వ ఉంచిన 41 బస్తాల (సుమారు 20 క్వింటాళ్ల) రేషన్ బియ్యం వర్షపు నీటికి తడిసిపోయిందని డీలర్ రామావత్ రాము తెలిపారు.బియ్యం తడిసిపోవడంతో ప్రజలకు పంపిణీ చేసే పరిస్థితి లేదని ఆయన పేర్కొన్నారు. సంబంధిత ప్రభుత్వ అధికారులు రేషన్ షాపును, తడిసిన బియ్యాన్ని పరిశీలించి, ప్రజలకు పంపిణీ చేసేందుకు నాణ్యమైన నూతన బియ్యాన్ని అందించాలని డీలర్ రామావత్ రాము కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో నాకాబంది

అసాంఘిక శక్తులు, అనుమానిత వ్యక్తుల కట్టడికి విస్తృత తనిఖీలు.

వాహనాల డాక్యుమెంట్లు, నంబర్ ప్లేట్లు, అనుమానిత వ్యక్తుల వివరాల పరిశీలన.

నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చర్యలు తప్పవు - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , నవంబర్ 03 : శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల్లో భద్రతా భావం పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం రోజున నాకాబందీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన కూడళ్లు, మండల కేంద్రాలు, జిల్లా సరిహద్దుల్లో పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే స్వయంగా పాల్గొని తనిఖీలను పర్యవేక్షించారు. అనుమానిత వ్యక్తుల వివరాలతో పాటు వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర ద్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ....అసాంఘిక శక్తులు, అనుమానిత వ్యక్తుల కదలికలను నియంత్రించడంతో పాటు నేరాల నివారణకు జిల్లా వ్యాప్తంగా తరచూ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందస్తు తనిఖీల ద్వారా నేరాలను అరికట్టి ప్రజలకు మరింత భద్రత కల్పించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేయడం, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకుండా ప్రయాణించడం, మైనర్లు వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడడం వంటి ఉల్లంఘనలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దొంగ వాహనాల గుర్తింపు, రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు నంబర్ ప్లేట్లు లేని వాహనాలను ఉపయోగించి చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు పాల్పడే వారిని కట్టడి చేయడంలో ఈతనిఖీలు కీలకంగా నిలుస్తాయని తెలిపారు.జిల్లాలో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు గుర్తించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసినా వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. పోలీసుల తనిఖీలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎస్పీ గారి వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు సిబ్బంది ఉన్నారు.

ప్రజలకు పూర్తి స్వేచ్ఛనిచ్చాం

సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రజాస్వామ్యానికి పెద్దపీట వేశాం - రాజకీయ వేధింపులు, కక్షలకు తావులేని హుందా పాలన

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ -కాంగ్రెస్ అగ్రనేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్





మీడియా టుడే/సత్తుపల్లి - నవంబర్ 3

ప్రజలకు పూర్తి స్వేచ్ఛనిస్తూ, ప్రజాస్వామ్య విలువలకు పెద్దపీట వేయడమే మా కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చే తీర్పే అంతిమనిర్ణయమని, అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం కల్పించడమే తమ విధానమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రతిపక్ష కార్యకర్తలపై వేధింపులకు, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు, అక్రమ కేసులకు ఎంతమాత్రం చోటులేదని వారు హామీ ఇచ్చారు.గతంలో తాము రాజకీయంగా తీవ్రమైన వేధింపులను, మానసిక క్షోభను ఎదుర్కొన్నప్పటికీ, ఏనాడూ కక్షసాధింపు చర్యలకు దిగలేదని, ఎల్లప్పుడూ హుందాగా రాజకీయాలు చేశామని గుర్తుచేశారు. ప్రజల అవసరాలు, నిత్య సమస్యలను రాజకీయాలతో ముడిపెట్టే సంస్కృతికి స్వస్తి పలికామని, ప్రజల స్వేచ్ఛను పునరుద్ధరించామని తెలిపారు.అర్హతే ప్రామాణికం ప్రతిపక్ష పేదలకూ భారీగా ఇందిరమ్మ ఇళ్లుప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ ఒక్క పార్టీకో పరిమితం కాదని, అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నిరుపేద కుటుంబాలకు కూడా భారీ సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. ప్రజా సంక్షేమ విషయంలో రాజకీయ అనుబంధాలను, పార్టీ గుర్తులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు .సర్పంచులు ఏ పార్టీ వారైనా సమాన గౌరవం గ్రామీణాభివృద్ధిలో రాజకీయ విభేదాలకు తావులేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం పనిచేసే సర్పంచులు ఏ పార్టీకి చెందిన వారైనా వారికి సముచిత గౌరవం ఇస్తామని, ప్రజాప్రతినిధులందరినీ కలుపుకొని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ, పార్టీలతో సంబంధం లేకుండా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని భరోసా ఇచ్చారు.సామాన్యుడికి ప్రాధాన్యం ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలుప్రభుత్వ వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నామని డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాన్యుడికి చేకూరుతున్న లబ్ధిని వారు ఈ సందర్భంగా వివరించారు రైతన్నకు భరోసా 2 లక్షల రుణమాఫీతో పాటు ఉచిత విద్యుత్ ద్వారా వ్యవసాయానికి కొండంత అండ.నిరుపేదలకు ప్రాధాన్యం కొత్త రేషన్ కార్డుల జారీ, రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ. సొంతింటి కల నెరవేర్పు అర్హులైన పేదలందరికీ పక్కాగా 'ఇందిరమ్మ ఇళ్ల'.మహిళా సాధికారత: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం.యువతకు అవకాశాలు: ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఉద్యోగాల భర్తీ.రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే పరిమితం కావాలి.. ప్రజాసేవ మాత్రం నిరంతరం కొనసాగాలి అనే సిద్ధాంతంతో పనిచేస్తున్నామని, సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు శ్రమిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు పునరుద్ఘాటించారు.

విద్యార్థుల ఉపకార వేతనాల పెండింగ్ దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలి

-ఉపసంచాలకులు జ్యోతి

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :



ఎస్సీ , బీసీ మరియు మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి 2024-25, 2025-26 మరియు 2026-27 విద్యా సంవత్సరాల విద్యార్థుల ఆధార్ సీడింగ్ పెండింగ్‌ను వెంటనే పూర్తి చేయాలని, కళాశాల స్థాయిలో ఫస్ట్ లెవల్ వెరిఫికేషన్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి క్లియర్ చేయాలని, అలాగే కళాశాల స్థాయిలో జిల్లా అధికారి కార్యాలయానికి ఫార్వర్డ్ చేయడానికి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను జిల్లా అధికారి లాగిన్‌కు వెంటనే ఫార్వర్డ్ చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు మరియు నోడల్ ఆఫీసర్ జ్యోతి సూచించారు. అన్ని అర్హతలు కలిగినవిద్యార్థులదరఖాస్తులను, అవసరమైన డాక్యుమెంట్లను సక్రమంగా అప్‌లోడ్ చేసిన తరువాత మాత్రమే ఫార్వర్డ్ చేయాలని, అనర్హులైన విద్యార్థుల దరఖాస్తులను ఫార్వర్డ్ చేయకూడదని స్పష్టం చేశారు. అన్ని వివరాలు, డాక్యుమెంట్లతో సక్రమంగా సమర్పించిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. మంగళవారం ఖమ్మంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాళ్ల సమీక్ష సమావేశంలో ఆమె ఈ సూచనలు చేశారు.విద్యార్థుల ఆధార్ కార్డును వారి బ్యాంకు ఖాతా నంబర్‌తో తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని సూచించారు. బ్యాంకు ఖాతా అనుసంధానంలో ఏవైనా సమస్యలు ఎదురైతే, పోస్టాఫీస్ ద్వారా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ లో ఖాతా తెరిచి ఆధార్‌తో అనుసంధానం చేసుకోవచ్చని ఆ బ్యాంకు మేనేజర్ రాజేష్ వివరించారు. ఒక కళాశాలలో 20 మందికి పైగా విద్యార్థులు ఉంటే, పోస్టల్ సిబ్బంది నేరుగా కళాశాలకు వచ్చి విద్యార్థులకు బ్యాంకు ఖాతాలు తెరిచే సదుపాయం కల్పిస్తారని తెలిపారు.దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించేటప్పుడు ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే, ఆన్‌లైన్ హెల్ప్‌డెస్క్ ద్వారా సమస్యను నమోదు చేయాలని సూచించారు. వారం రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే, సంబంధిత స్క్రీన్‌షాట్‌తో పాటు వివరాలను ఉపసంచాలకుల కార్యాలయానికి సమర్పించాలని ఉపసంచాలకులు జ్యోతి తెలిపారు.మంజూరైన దరఖాస్తుల జిరాక్స్ ప్రతులను సంబంధిత కళాశాలల్లో భద్రపరచాలని, భవిష్యత్తులో నిర్వహించే ఆడిట్ తనిఖీలకు అవసరమైన రికార్డులను అందుబాటులో ఉంచి ఆడిట్ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కళాశాలల ప్రిన్సిపాళ్లు అడిగిన పలు సందేహాలకు ఉపసంచాలకులు సమాధానాలు ఇచ్చారు.ఈ సమీక్ష సమావేశంలో ఖమ్మం సహాయ సంక్షేమ అధికారి మొహమ్మద్ అబ్దుల్ రవూఫ్, అజ్మీరా గోపీచంద్ నాయక్, మధిర సహాయ సంక్షేమ అధికారి, కార్యాలయ సూపరింటెండెంట్ వెక్కిరాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ మొహమ్మద్ అస్లాం ఖాన్, జూనియర్ అసిస్టెంట్ శాంతం రవికిరణ్, బీసీ వెల్ఫేర్ జూనియర్ అసిస్టెంట్ కే పవన్ కుమార్, మైనారిటీ సంక్షేమ శాఖకు చెందిన యాకూబ్ పాషా, సంక్షేమ అధికారి మల్లారెడ్డి, మురహరి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకురక్షణకల్పించడం మనందరి భాద్యత

మహిళాసాధికారతకేంద్రంఆధ్వర్యంలోఅవగాహనాకార్యక్రమం



నేలకొండపల్లినవంబర్ 3 మీడియా టుడే ప్రతినిధి

విధుల్లో ఉన్నమహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన భాద్యత మనందరిపైన ఉందని వైద్యధికారి ఐ.దేవిశ్రీ అన్నారు. మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం యుపీహెచ్ వెంకటేశ్వరనగర్ లొ బేటీ భచావో బేటీ పడావో కార్యక్రమం పైనఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్న ఈ కార్యక్రమం లొ భాగంగా మహిళలపట్ల సమాజం ప్రత్యేక శ్రద్ద పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.మహిళలపైన జరుగున్న లైంగిక, మానసిక, వ్యక్తిగత దాడులని పూర్తిస్తాయిలో నిరోధించాలని లక్ష్యంగా పనిచేస్తున్నా మహిళాసాధికారత కేంద్రం సేవలను ఆమె కొనియాడారు. బాలికలనుకాపాడటం, బాలికలను చదివించడం(బేటీ భచావో బేటీ పడావో) కార్యక్రమానికి ఆరోగ్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు ఈ కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సహకరించాలని ఆమె కోరారు. అనంతరం కార్యక్రమం లొ పాల్గొన్న ఖమ్మం మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ సమ్రీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిపుణులు వాసంతి, ప్రమీల మాట్లాడుతూ ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. మహిళా ఉద్యోగులు, మహిళల గౌరవానికి భంగం కలిగేపరిస్థితులుఉత్పన్నమైనా181నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మహిళల్లో అక్షరాశ్యత పెంచడం పురుషులతో సమానంగా పురోగతి సాధించేలా కృషిచేయడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని ఆమె చెప్పారు.ప్రజల వద్దనుండి వచ్చిన ప్రతీ సమాచారం గొప్యంగా ఉంచడం జరుగుతుందని తమ కార్యక్రమాలకు సహాయ సహకారాలుఅందించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమం లొ హెచ్ ఈ ఓ వీరన్న,సూపర్ వైజర్ జడ్ ఎస్ జయపాల్, సిస్టర్లు శారదా, రహీంబి, ప్రసన్న,సంధ్య,ఆశకార్యాకర్తలు పాల్గొన్నారు.

కూలీలకు సకాలంలో ఉపాధి, నిర్దేశిత వేతనం అందేలా మేట్లు కృషి చేయాలి:డీఆర్డీఓ విజయలక్ష్మి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, సిద్ధార్థ (మీడియా టుడే)



వీబీ-జీ రామ్ జీ పథకం అమలులో మేట్లు కీలక పాత్ర పోషించాలని, కూలీలకు నిరంతర ఉపాధి కల్పించడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన వేతనం సకాలంలో అందేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి సూచించారు .మంగళవారం దిలావర్‌పూర్ మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన మేట్ల శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన కూలీలకు పని కల్పించడం, హాజరు నమోదు, పని పురోగతిని పర్యవేక్షించడం, నిర్దేశిత పని కొలతల ప్రకారం మార్కింగ్ ఇవ్వడం వంటి అంశాల్లో మేట్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. కూలీలకు పథకంపై అవగాహన కల్పిస్తూ, వారి హక్కులు, బాధ్యతలను వివరించాలని సూచించారు. పనుల నిర్వహణలో పారదర్శకత పాటిస్తూ, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలన్నారు.ఈ సందర్భంగా ఏపీఓ దివ్యారెడ్డి పథకం అమలు విధానం, మేట్లు నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలపై క్షుణ్ణంగా వివరించారు. టెక్నికల్ అసిస్టెంట్లు కె. వెంకటరమణ, బి. వెంకట్ రామ్ లు పనుల స్వభావం, పని కొలతలు, కూలీలకు పని ప్రదేశంలో మార్కింగ్ ఇచ్చే విధానం, నిర్దేశిత పని పరిమాణాన్ని పూర్తి చేసే అంశాలపై ప్రాయోగిక శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో మేట్లతో పాటు మండలం లోని అన్ని గ్రామపంచాయితీ ల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చేపల మార్కెట్‌లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

- ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించిన వైద్యాధికారులు



మణుగూరు,నవంబర్03(మీడియా టుడే):

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చేపల మార్కెట్‌ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ నీటిని కాచి చల్లార్చిన తర్వాతే తాగాలని, పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.అనంతరం మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో పాల్గొని నెలవారీ సమీక్ష చేపట్టారు. ఆశా కార్యకర్తల రికార్డులు, నివేదికలను పరిశీలించారు. టీబీ, కుష్ఠ వ్యాధులతో పాటు షుగర్, బీపీ, క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధులపై అవగాహన పెంపొందించి, వాటి నివారణకు కృషి చేయాలని సూచించారు. ఆశా కార్యకర్తలకు అవసరమైన టెస్టింగ్ కిట్లు, మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డీపీఎంఓ మోహన్, సీహెచ్ఓ వీరాస్వామి, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బండ్లగూడలో 33 కెవి విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు చేయి తలిగి యువకుడు మృతి

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, నవంబర్ 3 :



జే పి కాలనీ డివిజన్ లోని బండ్లగూడ గ్రామంలో ప్రమాదవశాత్తు 33 లెవెన్ కె.వి విద్యుత్ వైర్లు చేతికి తగిలి యువకుడు మృతి చెందిన సంఘటన పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన పురుషోత్తం, రఘువంష్ కుమార్ లు అన్నదమ్ములు బండ్లగూడలో నివాసం ఉంటూ స్థానిక పారగాన్ కంపెనీలో లేబర్ కార్మికులుగా పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం 7 గంటలకు అన్న పురుషోత్తం విధులకు వెళ్లగా, రఘువంశం ఇంటి వద్దనే ఉన్నారు. ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో సెటిల్ ఆడుతుండగా, కాక్ ఇంటి పైన పడింది. దాన్ని తీసుకువచ్చేందుకు ఇంటి పైకి ఎక్కగా ప్రమాదవశాత్తు రఘువంశం చేయి 33 లెవెన్ కె.వి విద్యుత్ వైర్లకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి పురుషోత్తంకు సమాచారమిచ్చారు. ఈ మేరకు పటాన్ చెరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యల

పరిష్కారానికి చొరవ చూపాలి

నూతన ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్‌కు వినతిపత్రం అందజేత

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్




పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, విధుల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులు కోరారు.ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నూతన ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ఐఏఎస్‌కు వినతిపత్రం అందజేశారు.మంగళవారం తెలంగాణ సచివాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నవీన్ మిట్టల్‌ను టీజీఈజేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో టీపీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణంరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చెన్నారావుపేట మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు గోడిశాల వికాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కత్తెరపల్లి రాజు వారితో కలిసి నూతన ప్రిన్సిపల్ సెక్రటరీకి పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వివరించారు.గ్రామపంచాయతీల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,పారిశుధ్య నిర్వహణ,ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రతినిధులు వివరించారు. విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, ఉద్యోగపరమైన ఇబ్బందులను ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఉద్యోగులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు కోరారు.

తల్లీబిడ్డలసంరక్షణమనభాద్యత

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసావాలు జరగాలి

లక్ష్య సాధనకు సిబ్బంది కృషిచేయాలి - ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఐ దేవిశ్రీ


నేలకొండపల్లి నవంబర్ 3 మీడియా టుడే ప్రతినిధి



తల్లీబిడ్డల సంరక్షణ, ప్రభుత్వ అసుపత్రుల్లోనే నూరుశాతం ప్రసావాలు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ ఐ దేవిశ్రీ కోరారు.మంగళవారం యూపి హెచ్.వెంకటేశ్వరానగర్ లొ జరిగిన ఆశడే మీటింగ్ లొ పాల్గొని అప్పుడే పుట్టినబిడ్డ సంరక్షణ ఆవశ్యకత అనే అంశంపైన చర్చించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వైద్యధికారి ఐ దేవిశ్రీ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఏ ఎన్ ఎం లు, ఆశ కార్యకర్తలు నిర్ధాశించిన లక్ష్యాలను అధిగమించేందుకు కృషిచేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నూరుశాతం ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనితోపాటు అప్పుడే పుట్టినబిడ్డను సంరక్షించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. డెలివరికి సిద్ధం సీద్ధంచెయాడంతోపాటు ప్రసావానంతరం తల్లీబిడ్డల సంరక్షణను భాద్యతగా తీసుకువాలని సూచించారు. అవసరంఐన వ్యాక్సిన్ వేయించడంటిపాటు పూర్తి సంరక్షణ భాద్యత వహించాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. హెచ్ ఈ ఓ వీరన్న, సూపర్ వైజర్ జడ్ ఎస్ జయపాల్ ఏ ఎన్ ఎం లు శారద,రహీంబి, ప్రసన్న, సంధ్య ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు...

ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మీడియా టుడే వలిగొండ
నవంబర్ : 03



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన రేపాక యాదయ్య చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ జిల్లా నాయకులు సహకారంతో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

టపాసుల వెలుగుల్లో ప్రమాదాలు వద్దు.. భద్రతే ముఖ్యం!..

ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ - అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు ఫైర్ సిబ్బంది అవగాహన



భద్రాచలం,నవంబర్03(మీడియా టుడే):

దీపావళి పండుగను పురస్కరించుకుని అగ్ని ప్రమాదాల నివారణ, బాణసంచా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు శ్రీ చైతన్య హైస్కూల్, కృష్ణవేణి తెలంగాణ మైనారిటీ కళాశాలలో ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్‌తో పాటు ఫైర్ సిబ్బంది రాంబాబు, పఠాన్, నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాణసంచా కాల్చే సమయంలో పాటించాల్సిన ణశీ'ం ఁ ణశీత్'ం గురించి వివరించారు. టపాసులు కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని, బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే బాణసంచా వినియోగించాలని, కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తగా నీరు, ఇసుక, అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అదేవిధంగా బాణసంచాను చేతిలో పట్టుకుని కాల్చడం, జేబుల్లో పెట్టుకోవడం, వెలగని టపాసులను వెంటనే తిరిగి వెలిగించే ప్రయత్నం చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఇళ్లు, వాహనాలు, పెట్రోల్ బంకుల సమీపంలో టపాసులు కాల్చకూడదని, సింథటిక్ దుస్తులు ధరించి బాణసంచా వినియోగించకూడదని స్పష్టం చేశారు. మద్యం సేవించి టపాసులు కాల్చడం కూడా ప్రమాదాలకు దారితీస్తుందని వివరించారు.అనుకోని అగ్ని ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే 101 లేదా 112 నంబర్లకు సమాచారం అందించాలని విద్యార్థులకు తెలియజేశారు.దీపావళి పండుగ ఆనందోత్సాహాల మధ్య ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా పండుగ జరుపుకోవాలని ఫైర్ సిబ్బంది పిలుపునిచ్చారు.

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి..కలెక్టర్ అంకిత్

కమలాపురం ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ములకలపల్లి ,నవంబర్03(మీడియా టుడే):



ములకలపల్లి మండలం కమలాపురంలోని బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, ఆహార నాణ్యత, రుచి, మెనూ, భోజన సమయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన, సమతుల్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు.అనంతరం వంటగది, ఆహార నిల్వ గదులను పరిశీలించిన కలెక్టర్ కూరగాయలు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. వంటగది, నిల్వ గదులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలగకుండా ఆహార తయారీ, నిల్వ విషయంలో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.పాఠశాలలో తాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించగా, ఆర్ఓ ప్లాంట్ పనిచేయకపోవడాన్ని గుర్తించారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్ ప్లాంట్‌కు తక్షణమే మరమ్మతులు చేయించి, విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆహారం, ఆరోగ్యం, తాగునీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ స్వాతి బిందు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు మునగ సాగుపై సబ్సిడీ ఏవో : అంజనీదేవి

మీడియా టుడే వలిగొండ నవంబర్ : 03



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మునగ సాగు సబ్సిడీ మండలంలోని వివిధ గ్రామాల్లోని వి బి జి రామ్ జీ (పనికి ఆహార పథకం జాబ్) కార్డు ఉన్న రైతులకు వలిగొండ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డి ఆర్ డి ఏ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వారు మునగ సాగు సబ్సిడీ అందజేస్తారని మండల వ్యవసాయాధికారిణి అంజనీదేవి తెలిపారు. రైతులు 5 ఎకరాలపై సాగు భూమి ఉండి పనికి ఆహార పథకం జాబ్ కార్డు లేనివారు కూడా అర్హులని మొక్కల సరఫరా గుంతల తవ్వకం డ్రిప్ తదితర సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. పంటను పూర్తిగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సంస్థ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల పరిధిలోని రైతులు ఉపయోగించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిణి అంజనీదేవి కోరారు.

శివారు వెంకటాపూర్‌లో సద్దుమణిగిన భూ రీ సర్వే వివాదం

ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ సరిత ప్రత్యేక సమావేశం.. గ్రామస్థులకు నచ్చజెప్పిన అధికారులు

పాత నక్షా ప్రకారం హద్దులు తేల్చి న్యాయం చేస్తామన్న అధికారులు



మర్కుక్ నవంబర్ 03మీడియా టూ డే

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామంలో భూ రీ సర్వే వివాదం సద్దుమణిగింది. బుధవారం నుండి గ్రామంలో తిరిగి భూ సర్వే కొనసాగనుంది. ఈ నేపథ్యంలో శివారు వెంకటాపూర్ గ్రామంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, మర్కుక్ తహసీల్దార్ సరిత సర్వేయర్లు ఏడి సుదర్శన్, వంశీ, జిల్లా సర్వేయర్లు సేవ్య నాయక్ గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ రీ సర్వేను అడ్డుకోవద్దని, ఇది రైతుల భూములకు స్పష్టత కోసమేనని, కాబట్టి సర్వేకు సహకరించాలని గ్రామస్తులను కోరారు. పాత నక్షా ప్రకారం హద్దులు పరిశీలించి న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. దీంతో నిన్నటి వరకు సర్వే అధికారులకు, గ్రామస్తులకు మధ్య నెలకొన్న వివాదం సద్దుమణిగినట్లు తెలుస్తోంది.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ఎస్సై అహ్మద్ అలీ ఆర్ఐ బాలయ్య రెవిన్యూ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

-సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్

మర్కుక్ నవంబర్03 మీడియా టూ డే

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వడ్ల మమత ఇంటి నిర్మాణానికి మంగళవారం కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కొండనోళ్ల లక్ష్మి నరేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

భారీవర్షాల కారణంగాప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తెలంగాణరాష్ట్రయువజన కాంగ్రెస్ కార్యదర్శిజెర్రిపోతుల అంజిని

నేలకొండపల్లి నవంబర్ 3 వీడియో టుడే ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ రెడ్, ఆరెంజ్,ఎల్లో అలర్ట్‌లు జారీ చేసినఈ నేపథ్యంలో నేలకొండపల్లి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజిని సూచించారు.ఖమ్మం జిల్లా , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సూర్యాపేట జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని అంజని సూచించారు.ముఖ్యంగా వర్షాల సమయంలో వాగులు, వంకలు, చెరువులు, కాలువలు పొంగిపొర్లే ప్రాంతాలకు వెళ్లకూడదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,నీరు నిలిచిన రహదారులపై ప్రయాణాలు చేయవద్దని తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు.విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, చెట్ల కింద నిలబడకూడదని సూచించారు.వర్షాల సమయంలో పిల్లలు,వృద్ధుల విషయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేకశ్రద్ధతీసుకోవాలన్నారు. రైతులు పొలాల వద్ద ఉన్న తమ మోటార్లకు బంద్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అంజని చెప్పారు.ప్రజలు వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని కోరారు..

ఎల్ నినోను అడ్డుపెట్టుకుని హామీలు ఎగ్గొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గ ఇంచార్జ్ కొట్టాల యాదగిరి

గజ్వేల్, నవంబర్ 03
మీడియా టూ డే



తెలంగాణలో ఎల్ నినో ప్రభావాన్ని అడ్డుపెట్టుకుని ఇచ్చిన హామీలను ఎగ్గొడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కృత్రిమ కరువు సృష్టిస్తోందని తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గ ఇంచార్జ్ కొట్టాల యాదగిరి విమర్శించారు.ఎల్ నినో ప్రభావాన్ని తీవ్రంగా ఉన్నట్లు చూపుతూ ప్రజలను మభ్యపెడుతూ పంటలు వేయొద్దని నీటి కొరత ఉంటుందని చెప్పి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి మైండ్ గేమ్ ఆడుతున్నారని ఆరోపించారు. నిజంగా ఎల్ నినో ప్రభావం ఉంటే గజ్వేల్ నియోజకవర్గాన్ని కరువు మండలంగా ఎందుకు ప్రకటించలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని నిలదీశారు.ఏ రాష్ట్రంలో లేని ప్రభావం తెలంగాణలోనే అత్యధికంగా ఉన్నట్లు చూపడం వల్ల నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పేద,మధ్యతరగతి కుటుంబాలు కొనలేక తినలేక అల్లాడిపోతున్నాయని అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజలకు భరోసా ఇవ్వాల్సింది పోయి ప్రణాళిక లేకుండా వ్యవహరించడం అసమర్థ పాలనకు నిదర్శనమని విమర్శించారు.ఇప్పటికైనా ప్రజలకు భరోసా ఇచ్చి నిత్యవసర ధరలను నియంత్రించకపోతే ఆకలి చావులు తప్పవని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ధరల నియంత్రణ చర్యలు చేపట్టకపోతే ప్రజల పక్షాన పోరాడేందుకు తెలంగాణ రక్షణ సేన సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎడ్ల నరసింహులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లింగని రాజు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

మన్నెగూడ RTO కే. అమర్‌నాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన INTUC రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్డెబోయిన సైదులు

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో

। రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 03 న్యూస్:



ఈ రోజు మన్నెగూడ ఆర్టీఓ అధికారి శ్రీ కే. అమర్‌నాథ్ గారిని ×చీఖజ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్డెబోయిన సైదులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీఓ అమర్‌నాథ్ గారికి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా అభినందనలు తెలిపారు. ఈ భేటీ పరస్పర మర్యాదలు, స్నేహపూర్వక వాతావరణంలో సాగింది.

అక్రమ ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు ఎస్ఐ రమేష్ కుమార్

కుల్కచర్ల,(మీడియా టుడే) నవంబర్ 03:



మండల పరిధిలో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి, ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ రమేష్ కుమార్ హెచ్చరించారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్ (టూ 31 ఎ 6671)ను స్వాధీనం చేసుకున్నారు, అనంతసాగర్‌కు చెందిన డ్రైవర్ ముసలి హన్మంత్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమ మైనింగ్‌కు పాల్పడితే వాహనాలను సీజ్ చేసి చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, సమాచారం ఉన్నవారు పోలీసులకు తెలపాలని స్పష్టం చేశారు.

కిడ్నీ బాధితురాలికి వసుధ ఫౌండేషన్ ఆర్థిక సాయం

భద్రాచలం,నవంబర్03(మీడియా టుడే):



కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య చికిత్స ఖర్చులు భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న భద్రాచలానికి చెందిన అర్జునపూడి నవతకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత అందించింది.వైద్య చికిత్స నిమిత్తం ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు తరఫున రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాస్ రాజు బాధితురాలికి అందజేశారు.ఈ సందర్భంగా యువ నాయకుడు కుంజా సంతోష్ మాట్లాడుతూ, భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ విద్య, వైద్య రంగాల్లో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పించడం గొప్ప మానవత్వానికి నిదర్శనమని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అర్జునపూడి సక్కుబాయి, హరిబాబు, రాజేష్, భూక్యా సాయి కౌశిక్, సవలం వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతాల్లోనూ పెన్షన్ సౌకర్యం కల్పించాలి

గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం డిమాండ్

: మీడియా టుడే టీవీ రమణ గార్ల:



ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గొర్రెలు, మేకల పెంపకందారులకు ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర నాయకులు ఇమ్మడి గోవిందు డిమాండ్ చేశారు.మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం గోపాలపురం.గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెలు, మేకల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ముఖ్యంగా వృద్ధాప్యంలో జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్న పెంపకందారులకు పెన్షన్ ఎంతో అవసరమని,ఏజెన్సీ ప్రాంతాలనే కారణంగా చూపకుండా అర్హులైన గొర్రెలు, మేకల పెంపకందారులందరికీ పెన్షన్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.గొర్రెలు, మేకల పెంపకందారులకు సామాజిక భద్రత కల్పించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకదారులు జవాజి శీను, ధనియాకుల మోహన్ రావు,నెత్తికొప్పుల, వెంకులు తదితరులు పాల్గొన్నారు...

దివ్యాంగుల మండల స్థాయి క్రీడల నిర్వహణ

తలేరు ఆర్సీ, నవంబరు03/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లోని భవిత కేంద్రం నందు దివ్యాంగుల మండల స్థాయి క్రీడాకారుల ఎంపికకు సంబంధించి క్రీడల్ని మండల విద్యాధికారి పి.వెంకట రామి రెడ్డి ప్రారంభించడం జరిగినది. ఇట్టి క్రీడలలో మండల స్థాయి క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుంది అని తెలిపారు.వీరికి ఈ నెల 6వ తేదీన జిల్లా స్థాయిలో దివ్యాంగుల క్రీడాకారుల ఎంపిక ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ. వెంకట్ రెడ్డి,యం డి మాక్సూద్ అలీ,ప్రధానోపాధ్యాయులు సిహెచ్.చిత్తరంజన్,ఐఈఆర్పీ సిహెచ్ బాలరాజు, ఉపాధ్యాయులు లలిత,శ్రీను, రాణి,తదితరులు పాల్గొన్నారు.

నవంబరు 15న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

రైతు సంఘం రాష్ట్రనాయకులు ఎండీ జాంగిర్ పిలుపు


ఆలేరు ఆర్సీ, నవంబరు03/మీడియా టుడే:



నవంబరు 15 నుండి 18వ తేదీ వరకు తెలంగాణసాయుధ రైతాంగ పోరాట గడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభల సందర్భంగా 15వ తేదీన నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో రైతులు, కౌవులు రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు.మంగళవారం పోచంపల్లి మండల పరిధిలోని జగత్ పల్లి గ్రామంలో రైతు సంఘం ఆలిండియా మహాసభలను జయప్రదం కోరుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపైన అఖిల భారత రైతు సంఘం అనేక సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న పరిస్థితులు ఉన్నదని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. విత్తనాల, ఎరువులు సబ్సిడీలు తగ్గించి రైతులను అరిగోస పెడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. మరో పక్క పండిన పంటకు మార్కెట్ సౌకర్యం కల్పించక, గిట్టుబాటు ధర ఇవ్వకపోవడం వల్ల రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. అంబానీ, అధాని లాంటి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని మూడు నల్ల చట్టాలు తెచ్చి అప్పజెప్పడానికి చూశారని దానికి వ్యతిరేకంగా దేశంలో అనేక ఉద్యమాలు రైతాంగం నిర్వహించి వాటిని రద్దు చేసే వరకు పోరాటం చేశారని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను, విద్యుత్ రంగాన్ని ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేస్తూ వ్యవసాయ రంగాన్ని కూడా ఆ వ్యక్తులకే అప్పజెప్పాలని చూస్తున్నాను దీనికి వ్యతిరేకంగా రైతులు ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. విద్యుత్ ప్రవేటీకరణ విరమించుకోవాలని, మద్దతు ధర కోసం, ఎరువులు విత్తనాల సబ్సిడీ కోసం రైతాంగ సమస్యల పైన చర్చించడానికి ఉద్యమాలు రూపొందించడానికి నల్లగొండలో నిర్వహిస్తున్న జాతీయ మహాసభలకు వేదిక కాబోతుందని తెలిపారు. ఈ సందర్భంగా 15న నిర్వహించే భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది రైతాంగం తరలి వస్తున్నారని జహంగీర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రైతు సంఘం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆలేరు ఆర్సీ, నవంబరు03/ మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మంగళవారం రోజు మండల కేంద్రంలో జరుగుతున్న ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ధర్మకాంటాలపై అధికారులు తక్షణమే తనిఖీలు చేపట్టాలి- బీజేపీ నాయకుల డిమాండ్

ఆలేరు ఆర్సీ, నవంబరు03/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని ధర్మకాంటాలపై సంబంధిత అధికారులు నిరంతర నిఘా ఉంచి, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. గతంలో రెడ్‌హ్యాండెడ్‌గా అక్రమాలకు పాల్పడుతూ పట్టుబడిన ధర్మకాంటాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు కొనసాగిస్తే వాటిని రద్దు చేయాలని కోరారు. తూకాల్లో మోసాలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడంతో పాటు, నిర్లక్ష్యం వహించే అధికారులపైనా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.రైతులకు అన్యాయం జరగకుండా అధికారులు వెంటనే స్పందించి పారదర్శకమైన తూకం విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి కొంపల్లి గణేష్, మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు నానుబోతు సైదులు, ఇటుకల పాడురంగాచారి తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నవోదయ క్యాంపస్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

క్షేత్రస్థాయిలో పనుల ప్రగతిని పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశం



నిజామాబాదు అక్టోబర్ 03 (మీడియా టుడే ప్రతినిధి):

జక్రాన్పల్లి మండలం కలిగోట్ లో నూతనంగా నెలకొల్పుతున్న జవహర్ నవోదయ విద్యాలయ కొత్త క్యాంపస్ భవన నిర్మాణ ప్రదేశాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. జే.వీ.ఎన్ నిర్వహణకు అనువైన పరిస్థితులు, అందుబాటులో ఉన్న వసతులను నిశితంగా పరిశీలించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతతో వేగంగా జరిపించాలని, విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పనులు చేపట్టే సందర్భంగా ఏవైనా ఆటంకాలు ఎదురవుతు న్నాయా అని ఆరా తీశారు. అటవీ శాఖతో పాటు ఇతర అన్ని రకాల అనుమతులు తీసుకున్నామని, ఎలాంటి సమస్యలు లేవని సంబంధిత అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రయోజనార్థం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ విద్యా సంస్థను ఏర్పాటు చేస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకుని నిర్దేశిత గడువు లోపు పనులు పూర్తయ్యేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తరగతి గదులు, డార్మెటరీ, డైనింగ్ హాల్, లైబ్రరీ, బాలబాలికలకు వేర్వేరుగా హాస్టల్ భవనాలు, స్టాఫ్ క్వార్టర్స్ కోసం నిర్మించనున్న భవన సదుపాయాల బ్లూప్రింట్ ను పరిశీలించారు. విద్యార్థులతో పాటు అధ్యాపకులు, సిబ్బందికి తగిన వసతి, బోధనా తరగతుల నిర్వహణ వంటి వాటికి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, మొరం నిల్వలకు నిబంధనల మేరకు వెంటదివెంట అనుమతులు మంజూరు చేయాలని స్థానిక రెవెన్యూ అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ నీటి వసతి, రోడ్డు, విద్యుత్ వంటి అన్ని వసతులు సకాలంలో అందుబాటులోకి రావాలని, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఉండేలా ప్రహరీ నిర్మాణం చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. కనీసం రెండుమూడు వారాలకు ఒక పర్యాయం అయినా క్షేత్రస్థాయి సందర్శన జరుపుతూ, నిర్మాణ పనుల ప్రగతి గురించి తనకు నివేదించాలని ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియకు సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి అదనపు నిధుల మంజూరు

మాధవ్ నగర్ ఆర్ఓబీకి రూ.101.80 కోట్లతో సవరించిన పరిపాలనా అనుమతి

అదనపు నిధుల మంజూరుకు నిరంతర పోరాటం ఫలించింది

ఎంపీ ధర్మపురి అర్వింద్ -సహకరించిన మంత్రులు భట్టి, కోమటిరెడ్డి లకు ధన్యవాదాలు



నిజామాబాదు నవంబర్ 01(మీడియా టుడే ప్రతినిధి):

నిజామాబాద్ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మాధవ్ నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిచ్‌పల్లి--నిజామాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య లెవెల్ క్రాసింగ్ నంబర్ 193 వద్ద నాలుగు వరుసల ఆర్ఓబీ నిర్మాణానికి రూ.101.80 కోట్లతో సవరించిన పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ నవంబర్ 2, 2026న +.ా.ఓ.బీశీ.568 జారీ చేసింది. గతంలో రూ.93.12 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు వ్యయాన్ని రూ.101.80 కోట్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా అదనపు నిధుల అనుమతులకు మార్గం సుగమమైంది.ఈ ప్రాజెక్టుకు సంబంధించి గత రెండేళ్లుగా అదనపు నిధుల మంజూరు, సవరించిన అంచనాలకు సంబంధించిన పరిపాలనా అనుమతులు పెండింగ్‌లో ఉండటంతో నిర్మాణ పనులు ఆశించిన వేగంతో ముందుకు సాగలేదు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎంపీ ధర్మపురి అర్వింద్ పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత మంత్రులకు విజ్ఞప్తులు చేశారు. గతంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కూడా కలిసి అదనపు నిధుల అవసరాన్ని వివరించారు.వెంటనే స్పందించిన కోమటిరెడ్డి ఫైల్ ని క్లియర్ చేసి ఆర్థిక శాఖకి పంపారు. ఆర్థిక శాఖలో రెండేళ్లుగా ఫైల్ క్లియర్ కాకపోవడంతో ప్రజల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు అక్టోబర్ 27న మాధవ్ నగర్ ఆర్ఓబీ వద్ద ఎంపీ అర్వింద్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ఓబీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలంటూ ఎంపీ స్వయంగా భిక్షాటన కార్యక్రమం చేపట్టి ప్రజలు, నాయకులు, వాహనదారుల నుంచి విరాళాలు సేకరించారు. ప్రజల సమస్య పరిష్కారం కోసం ప్రజాప్రతినిధిగా తాను ఎంతవరకైనా వెళ్లడానికి సిద్ధమనే సందేశాన్ని ఈ వినూత్న నిరసన ద్వారా తెలియజేశారు.అనంతరం అక్టోబర్ 29న హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి మాధవ్ నగర్ ఆర్ఓబీకి సంబంధించిన రూ.8.68 కోట్ల అదనపు నిధులకు ఆర్థిక, పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని ఎంపీ అర్వింద్ విజ్ఞప్తి చేశారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఎంపీ తెలిపారు.అక్టోబర్ 31న నిజామాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో కూడా మాధవ్ నగర్, అర్సపల్లి ఆర్ఓబీ నిర్మాణాల పురోగతిని ఎంపీ సమీక్షించారు. పనుల్లో జరుగుతున్న జాప్యంపై అధికారులను ప్రశ్నిస్తూ, నిర్దేశిత మైలురాళ్ల ప్రకారం పనులు వేగవంతం చేసి రానున్న నాలుగైదు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ వరుస ప్రయత్నాలు, రాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన చర్చలు, ప్రజా నిరసనల నేపథ్యంలో నవంబర్ 2న ప్రభుత్వం సవరించిన పరిపాలనా అనుమతులు జారీ చేయడం సంతోషకరమైన పరిణామమని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. దీనికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఎంపీ అర్వింద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతర కృషిమాధవ్ నగర్ ఆర్ఓబీ పూర్తయితే నిజామాబాద్ నగరంతో పాటు డిచ్‌పల్లి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, అత్యవసర వైద్య సేవల కోసం ప్రయాణించే వారికి ఎంతో ఉపశమనం కలుగుతుందని ఎంపీ తెలిపారు.ప్రభుత్వం సవరించిన అనుమతులు మంజూరు చేసిన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు ఇకపై ఎలాంటి జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా ఆర్ఓబీ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ కోరారు.

పొలాల బాటపట్టిన కలెక్టర్: ఎండుతున్న వరి పంట పరిశీలన!

ఎల్‌నినో ప్రభావంతో అడుగంటిన భూగర్భ జలాలు.. రైతన్నలకు ధైర్యం చెప్పిన జిల్లా కలెక్టర్ ప్రియాంక

అధిక నీటి పంటలకు స్వస్తి చెప్పి.. ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి

రైతులకు అండగా క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యటించాలి

నారాయణపేట, నవంబర్ 3, మీడియా టుడే (ప్రతినిధి):

ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తీవ్ర తగ్గుదల కారణంగా పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. నారాయణపేట మండల పరిధిలోని అప్పక్‌పల్లి, చిన్న జట్రం, కొల్లంపల్లి గ్రామాల్లో స్వయంగా పర్యటించిన కలెక్టర్, ఆయా గ్రామాల రైతులకు చెందిన పొలాలను సందర్శించి నీరందక దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.

రైతుల ఆవేదనను ఆలకించిన కలెక్టర్:

?ముందుగా అప్పక్‌పల్లి గ్రామంలో రైతు సాగు చేసిన వరి, టమాట, మిరప పంటలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, భూగర్భ జలమట్టం తగ్గిపోవడంతో బోర్లలో నీరు అడుగంటి పంటలకు సాగునీరు అందడం లేదని రైతు కలెక్టర్‌కు వివరించారు. ఇతరుల భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నానని, పెట్టిన పెట్టుబడి కూడా తిరిగొచ్చే పరిస్థితి లేదని రైతు తన ఆవేదనను వ్యక్తం చేశారు. రైతు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కలెక్టర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.?అనంతరం చిన్న జట్రం, కొల్లంపల్లి గ్రామాలలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత పరిస్థితుల్లో సాగు విస్తీర్ణం, దిగుబడులు, పెట్టుబడులలో ఎంత తేడా వచ్చిందో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రత్యామ్నాయ పంటలే శరణ్యం:

?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ... ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతంపై తీవ్ర ప్రభావం పడిందని, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగి బోర్లలో నీటి లభ్యత తగ్గిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అధిక నీరు అవసరమయ్యే సంప్రదాయ పంటల సాగు రైతులకు భారంగా మారుతుందని తెలిపారు. రైతులు కేవలం వర్షాలపైనే ఆధారపడకుండా, నీటి లభ్యత మరియు నేల స్వభావానికి అనుగుణంగా తక్కువ నీటి వినియోగంతో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

అధికారులకు కఠిన ఆదేశాలు:

?రైతులకు అండగా ఉండేందుకు వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ ఆదేశించారు.?గ్రామాల్లో నీటి వనరుల లభ్యత, పంటల పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలి.?ప్రత్యామ్నాయ పంటల సాగు మరియు నీటి పొదుపు పద్ధతులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించాలి.?ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో పెట్టుబడి నష్టాలను తగ్గించుకునేలా రైతులకు తగిన సాంకేతిక సలహాలు అందించాలి.?జిల్లా యంత్రాంగం మరియు ప్రభుత్వం రైతాంగానికి అండగా ఉంటుందని, అనుకూలమైన ప్రణాళికలతో వ్యవసాయ రంగాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.?ఈ పర్యటన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డీఏవో సక్రియ నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారులు ఎం ఏ ఓ, వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ ఈ ఓ లు మరియు స్థానిక రైతులు
పాల్గొన్నారు.

మేడిగడ్డ నుండి 380 కి.మీ మహా సైకిల్ యాత్ర - గజ్వేల్ లో ఘన స్వాగతం

గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

గజ్వేల్, నవంబర్ 03 మీడియా టూ డే

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, రేవంత్ రెడ్డి పీడ వదలాలని కోరుతూ గోదావరిఖనికి చెందిన మాజీ కార్పొరేటర్ బొద్దు రవీందర్ ఆధ్వర్యంలో 15 మంది యువకుల బృందం చేపట్టిన మహా సైకిల్ యాత్ర గజ్వేల్ కు చేరుకుంది.మేడిగడ్డ నుండి ప్రారంభమైన ఈ యాత్ర దాదాపు 380 కిలోమీటర్లు సాగి సోమవారం గజ్వేల్ కు చేరగా, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి వారికి శాలువాలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ బృందంలో ఉప్పు రాజ్ కుమార్, లక్ష్మణ్ గౌడ్, కాసుపాక వాసు, సర్వేష్, అనిల్, కుమార్, నవీన్, శ్రీను, రాకేష్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం కరువు రాష్ట్రంగా మారి ఎడారిని తలపిస్తోందని, కరెంటు లేక, సాగునీరు లేక రైతులు పెట్టుబడులు కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణను ఆర్థికంగా దివాళా తీయించిందని, వ్యాపారులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. హామీలు అమలు చేయకుండా పాలనను గాలికి వదిలేసి ఢిల్లీకి మూటలు పంపుతూ జల్సాలు చేస్తున్నారని మండిపడ్డారు.కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో కాళేశ్వరం, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ లాంటి ప్రాజెక్టులు, కాలువలు నిర్మించి మండుటెండల్లోనూ రైతులకు సాగునీరు, 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటిసంక్షేమ పథకాలతో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ గా నిలిపారని గుర్తు చేశారు.ఏ పల్లెకు వెళ్లినా, ఏ వీధికి వెళ్లినా ప్రజలు కేసీఆర్ ను గుర్తు చేసుకుంటున్నారని, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని యావత్ తెలంగాణ కోరుకుంటోందని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మేడిగడ్డ వద్ద కన్నేపల్లి పంప్ హౌస్ లను ప్రారంభించి ప్రాజెక్టులు నింపి రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ మహా సైకిల్ యాత్ర రేపు మధ్యాహ్నం 12 గంటలకు కేసీఆర్ నివాసానికి చేరుకుని 400 కి.మీ ప్రయాణంలో తాము చూసిన ప్రజల కష్టాలను కేసీఆర్ తో పంచుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్ పర్సన్ పద్మాబాయి నర్సింగ్ రావు, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్లు బొగ్గుల స్వప్న సురేష్, మన్నె రూపా వెంకటేష్, మరికంటి భాగ్యలక్ష్మి కనకసేన, నాయకులు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల పాత్ర కీలకం

ఓటరు నమోదుపై డా. సూర్యనారాయణ రెడ్డి అవగాహన

ఆలేరు ఆర్సీ,నవంబరు03/మీడియా టుడే:

తెలంగాణలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ విద్యావేత్త డా. సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాలలో అధ్యాపకులు మరియు పట్టభద్రులతో సమావేశమై ఓటరు నమోదు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలు, విద్యావంతుల హక్కులు, ఆకాంక్షలు శాసనమండలిలో ప్రతిబింబించాలంటే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ పట్టభద్రులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల భాగస్వామ్యంతో ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సింగనబోయిన మల్లేశం, అధ్యాపకులు



మీడియా టుడే

బుధవారం, నవంబర్ 4, 2026

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు కాలయాపన చేస్తే మరో ఉద్యమమే


తెలంగాణ ఉద్యమకారుల మండల కో కన్వీనర్ కోశాధికారి ఇక్కిరి శ్రీనివాస్, జంపాల శ్రీనివాస్ ప్రభుత్వానికి డిమాండ్



ఆలేరు ఆర్సీ, నవంబరు03/మీడియా టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని క్రాంతి నగర్లో మంగళవారం రోజు ఇక్కిరిశ్రీనివాస్ జంపాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిపోతున్న తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలను నెరవేర్చకపోవడం శోచనీయమని కమిటీల పేరుతో కలయాపన చేయడం నీరుగార్చడం సిగ్గుచేటు చర్యలుగా ఉన్నాయని అన్నారు. ఉద్యమకారులను తక్కువ చూస్తే తెలంగాణ ఉద్యమకారులు మరో ఉద్యమానికి సన్నద్ధం అవుతామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.అమర వీరుల త్యాగం ఉద్యమకారుల ధైర్య సాహసాలు వీరోచిత పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినదని ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే రాబోయే కాలంలో ఉద్యమకారులు ఏకమై ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. జరగబోయే రెండు ఎమ్మెల్సీ స్థానాలలో మహబూబ్నగర్ నల్లగొండ ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెడతామని ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తూ ఎమ్మెల్సీ పట్టుభద్రుల స్థానంలో ఉద్యమకారులను ఏకం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు ఎర్ర జాన్సన్, మొరిగాడి అశోక్, చెక్క వెంకటేష్, బడుగు జాంగిర్, జింకల రామకృష్ణ, ముదిగొండ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.


గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- కల్లూరి రామచంద్ర రెడ్డి



ఆలేరు ఆర్సీ, నవంబరు03/మీడియా టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యావంతులు, మేధావులు మరియు అర్హులైన పట్టభద్రులందరూ నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగుల హక్కులు, విద్యావంతుల గొంతుకను ప్రజాస్వామ్య వేదికపై వినిపించేందుకు ఓటు హక్కు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని కోరారు.ఈ అవకాశాన్ని అర్హులైన పట్టభద్రులందరూ వినియోగించుకోవాలని, ఓటరు నమోదు ప్రక్రియపై తమ పరిధిలోని వారికి కూడా అవగాహన కల్పించాలని కల్లూరి రామచంద్ర రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పుట్ట మల్లేష్ గౌడ్, మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ్ నరసయ్య పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్ మాజీ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి మాజీ కౌన్సిలర్ బేతి రాములు. మాజీ కౌన్సిలర్ రాయపురం నరసింహులు మాజీ వార్డు సభ్యులు జింకల రామకృష్ణ యాదవ్ మాజీ సర్పంచ్ గిరిరాజు వెంకటయ్య నాగరాజు మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీల్లో జాగ్రత్తే సైబర్ నేరాలకు అసలైన రక్షణ!



ఆలేరు ఆర్సీ, నవంబరు03/మీడియా టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో సైబర్ నేరాల నివారణ, సైబర్ భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రత్యేక అవగాహన పోస్టర్లను యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింకులు, నకిలీ వెబ్‌సైట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఎవరితోనూ ఓటీపీ, బ్యాంక్ ఖాతా వివరాలు,యూపీఐ పిన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు లేదా ఘ్ఎవవతీఎతీఅఎవ.గ్రశీఙ.అఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండటంతో పాటు ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలొ జిల్లా ఎస్పీతో పాటు ఎస్ఐలు నాగరాజు, అశోక్, వెంకటేష్ పాల్గొన్నారు.


పొలాల బాటపట్టిన కలెక్టర్ ఎండుతున్న వరి పంట పరిశీలన!

ఎల్‌నినో ప్రభావంతో అడుగంటిన భూగర్భ జలాలు.

. రైతన్నలకు ధైర్యం చెప్పిన జిల్లా కలెక్టర్ ప్రియాంక

అధిక నీటి పంటలకు స్వస్తి చెప్పి.. ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి..

రైతులకు అండగా క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యటించాలి....



నారాయణపేట, నవంబర్ 3, మీడియా టుడే (ప్రతినిధి): ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తీవ్ర తగ్గుదల కారణంగా పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. నారాయణపేట మండల పరిధిలోని అప్పక్‌పల్లి, చిన్న జట్రం, కొల్లంపల్లి గ్రామాల్లో స్వయంగా పర్యటించిన కలెక్టర్, ఆయా గ్రామాల రైతులకు చెందిన పొలాలను సందర్శించి నీరందక దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.?రైతుల ఆవేదనను ఆలకించిన కలెక్టర్:?ముందుగా అప్పక్‌పల్లి గ్రామంలో రైతు సాగు చేసిన వరి, టమాట, మిరప పంటలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, భూగర్భ జలమట్టం తగ్గిపోవడంతో బోర్లలో నీరు అడుగంటి పంటలకు సాగునీరు అందడం లేదని రైతు కలెక్టర్‌కు వివరించారు. ఇతరుల భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నానని, పెట్టిన పెట్టుబడి కూడా తిరిగొచ్చే పరిస్థితి లేదని రైతు తన ఆవేదనను వ్యక్తం చేశారు. రైతు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కలెక్టర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.?అనంతరం చిన్న జట్రం, కొల్లంపల్లి గ్రామాలలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత పరిస్థితుల్లో సాగు విస్తీర్ణం, దిగుబడులు, పెట్టుబడులలో ఎంత తేడా వచ్చిందో వివరాలు అడిగి తెలుసుకున్నారు.?ప్రత్యామ్నాయ పంటలే శరణ్యం:?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ... ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతంపై తీవ్ర ప్రభావం పడిందని, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగి బోర్లలో నీటి లభ్యత తగ్గిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అధిక నీరు అవసరమయ్యే సంప్రదాయ పంటల సాగు రైతులకు భారంగా మారుతుందని తెలిపారు. రైతులు కేవలం వర్షాలపైనే ఆధారపడకుండా, నీటి లభ్యత మరియు నేల స్వభావానికి అనుగుణంగా తక్కువ నీటి వినియోగంతో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.?అధికారులకు కఠిన ఆదేశాలు:?రైతులకు అండగా ఉండేందుకు వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ ఆదేశించారు.?గ్రామాల్లో నీటి వనరుల లభ్యత, పంటల పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలి.?ప్రత్యామ్నాయ పంటల సాగు మరియు నీటి పొదుపు పద్ధతులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించాలి.?ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో పెట్టుబడి నష్టాలను తగ్గించుకునేలా రైతులకు తగిన సాంకేతిక సలహాలు అందించాలి.?జిల్లా యంత్రాంగం మరియు ప్రభుత్వం రైతాంగానికి అండగా ఉంటుందని, అనుకూలమైన ప్రణాళికలతో వ్యవసాయ రంగాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.?ఈ పర్యటన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డీఏవో సక్రియ నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారులు ఎం ఏ ఓ, వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ ఈ ఓ లు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ సమాజంలో చిచ్చుపెట్టే రాజకీయాలు మానుకోవాలి

చరిత్రలో రెడ్డిల త్యాగాలు తెలుసుకొని మాట్లాడాలి

ఆలేరు ఆర్సీ,నవంబరు03/మీడియా టుడే: ఇటీవల కొన్ని రాజకీయ సమావేశాల్లో, ప్రెస్‌మీట్లలో, యూట్యూబ్ ఇంటర్వ్యూలలో రాజకీయ ప్రయోజనాల కోసం ఒక సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని మాట్లాడుతున్న తీరు తీవ్రంగా అభ్యంతరకరం.ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గాన్ని ఉద్దేశించి చేస్తున్న అవమానకరమైన వ్యాఖ్యలు తెలంగాణ సమాజంలో అనవసరమైన కుల వైషమ్యాలను పెంచేలా ఉన్నాయి. రాజకీయంగా ఎవరినైనా విమర్శించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. వ్యక్తుల తప్పులను ప్రశ్నించవచ్చు. నాయకుల విధానాలను ఎండగట్టవచ్చు. కానీ కొందరు వ్యక్తుల ప్రవర్తనను సాకుగా చూపించి మొత్తం ఒక సామాజిక వర్గాన్ని కించపరచడం ఏ విధంగానూ సమర్థనీయం కాదు. ప్రజాస్వామ్యంలో విమర్శకు విలువ ఉంటుంది.కానీ కులాన్ని లక్ష్యంగా చేసుకొని చేసే అవమానానికి విలువ ఉండదు. బీసీ నాయకుడైనా, ఎస్సీ నాయకుడైనా, ఎస్టీ నాయకుడైనా, అగ్రవర్ణాలకు చెందిన నాయకుడైనా సమాజాన్ని కలిపే బాధ్యతతో మాట్లాడాలి. ఒక వర్గాన్ని తక్కువ చేసి మరో వర్గాన్ని రాజకీయంగా ఎదిగించాలనుకోవడం సంకుచిత రాజకీయమే అవుతుంది.అసలు తెలంగాణ గడ్డపై రెడ్డి సామాజిక వర్గం పాత్ర ఏమిటో విమర్శలు చేసే ముందు చరిత్రను ఒకసారి తిరగేయాలి.రెడ్డి సామాజిక వర్గం అంటే కేవలం భూస్వామ్యానికి, రాజకీయ అధికారానికి మాత్రమే ప్రతీక కాదు. తెలంగాణ సామాజిక, రాజకీయ, రైతాంగ, సాయుధ, ప్రజాస్వామ్య ఉద్యమాల్లో ఈ సామాజిక వర్గానికి చెందిన అనేకమంది నాయకులు కీలక పాత్ర పోషించారు. వారిలో కొందరు తమ ఆస్తులను, జీవితాలను ప్రజల కోసం త్యాగం చేశారు.తెలంగాణ సాయుధ పోరాటంలో రెడ్డి నాయకుల చరిత్రను తెలుసుకోండి:(1) రావి నారాయణరెడ్డి:తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అగ్రగామి నాయకుడు. నైజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. తన భూమిలో పెద్ద భాగాన్ని పేదలకు పంచి, రైతాంగ హక్కుల కోసం నిలబడ్డారు. ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు ఉద్యమాల ద్వారా ప్రజలను చైతన్యపరిచారు .(2)బద్దం ఎల్లారెడ్డి: తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు. భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా, పేద రైతులు, కూలీల హక్కుల కోసం పోరాడారు. తన సామాజిక నేపథ్యాన్ని పక్కనపెట్టి ప్రజా ఉద్యమాలకు అంకితమయ్యారు.(3)భీంరెడ్డి నరసింహారెడ్డి: నైజాం పాలన, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కీలక పాత్ర పోషించారు. రైతాంగ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని ప్రజల హక్కుల కోసం పోరాడారు.(4) ఆరుట్ల రామచంద్రారెడ్డి -- ఆరుట్ల కమలాదేవి: ఈ దంపతులు తెలంగాణ సాయుధ పోరాటంలో చిరస్మరణీయమైన పాత్ర పోషించారు. ముఖ్యంగా కమలాదేవి మహిళలను సంఘటితం చేసి రజాకార్లకు వ్యతిరేకంగా పోరాట స్ఫూర్తిని నింపారు. మహిళలు కూడా ఉద్యమాల్లో ముందుండి పోరాడగలరని నిరూపించారు.(5)మర్రి చెన్నారెడ్డి: 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షుడిగా ఉద్యమాన్ని రాజకీయంగా బలోపేతం చేసి, తెలంగాణ ఆకాంక్షను జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు.(6)మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎస్. వెంకటరామారెడ్డి వంటి నాయకులు: 1969 తెలంగాణ ఉద్యమ రాజకీయాల్లో పాల్గొన్న నాయకులుగా వారి పాత్రను కూడా తక్కువ చేసి చూడలేము.ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలోనూ రెడ్డి సామాజిక వర్గం భాగస్వామ్యం ఉంది.కొండా లక్ష్మణ్ బాపూజీతో వేలాది మంది రెడ్డి నాయకులు ఎందరో ఉన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంలో మర్రి చెన్నారెడ్డి వంటి నాయకులు తెలంగాణ ఆకాంక్షను దేశ రాజధాని దాక తీసుకెళ్లిండు. 2001 నుంచి ప్రారంభమైన మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ వేలాది మంది రెడ్డి యువకులు ఇతర కులాల యువతతో కలిసి రోడ్లపైకి వచ్చారు. అన్ని కుల సంఘాల వలె రెడ్డి కుల సంఘం కూడా తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక ర్యాలీలు చేయడమే కాకుండా తెలంగాణ ఉద్యమానికి బాసటగా నిలిచారు. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల్లో జరిగిన ఉద్యమాల్లో లాఠీ దెబ్బలు తిన్నారు. అరెస్టులను ఎదుర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ వంతు పాత్ర పోషించారు.మరి ఇప్పుడు కొందరు రాజకీయ నాయకులు ఎందుకు కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారు?రాజకీయంగా ప్రశ్నించడానికి సమస్యలు లేవా? పాలనలో వైఫల్యాలు లేవా? ప్రజలకు ఇచ్చిన హామీలపై చర్చించడానికి అంశాలు లేవా? నిరుద్యోగం, రైతుల సమస్యలు, బీసీల అభివృద్ధి, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, విద్య, వైద్యం వంటి ప్రజా సమస్యలను పక్కనపెట్టి కులాల పేరుతో రాజకీయాలు చేయడం దేనికి సంకేతం?బీసీ వర్గాల అభివృద్ధి కోసం పోరాడటం ఎంతో అవసరం. బీసీలకు రావాల్సిన హక్కులు, అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం గట్టిగా మాట్లాడాలి. కానీ ఆ హక్కుల పోరాటాన్ని మరో సామాజిక వర్గంపై ద్వేషంగా మార్చకూడదు. బీసీల అభివృద్ధి రెడ్లను అవమానించడం ద్వారా జరగదు. అలాగే రెడ్ల అభివృద్ధి బీసీల హక్కులను అణచివేయడం ద్వారా జరగదు.రాజకీయ పార్టీ ముసుగులో రెడ్ల పై విషం చిమ్ముతున్న వారు ఒక కులాన్ని అవమానించి మరో కులానికి న్యాయం చేయలేరు. ఒక వర్గాన్ని శత్రువుగా చూపించి సమాజాన్ని అభివృద్ధి చేయలేరు.రెడ్డి సామాజిక వర్గంలోనూ పేదలు ఉన్నారు. వ్యవసాయ కార్మికులుగా బతుకుతున్నవారు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులతో చదువులకు దూరమవుతున్న కుటుంబాలు ఉన్నాయి. ప్రతి సామాజిక వర్గంలోనూ ధనికులు, పేదలు, రాజకీయంగా ఎదిగినవారు, వెనుకబడినవారు ఉంటారు. కాబట్టి ఒక వర్గాన్ని మొత్తం ఒకే గాటన కట్టడం సరైన ఆలోచన కాదు.కొంతమంది రాజకీయ పార్టీల ముసుగులో కులాన్ని టార్గెట్ చేస్తున్న వారికి ఒకటే విజ్ఞప్తి. మీకు రాజకీయ విమర్శలు చేయాలనిపిస్తే వ్యక్తులను విమర్శించండి. వారి విధానాలను విమర్శించండి. వారి అవినీతిని, వారి తప్పులను ఆధారాలతో ప్రశ్నించండి. కానీ కులం పేరుతో లక్షలాది మంది తెలంగాణ రెడ్ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయకండి.తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల ఆశయం కులాల మధ్య గొడవలు కాదు. తెలంగాణ పోరాట చరిత్రలో రెడ్ల పాత్రను చెరిపేయడం ఎవరి వల్లా కాదు. అదే సమయంలో ఇతర సామాజిక వర్గాల త్యాగాలను తక్కువ చేయడం కూడా మా ఉద్దేశం కాదు.తెలంగాణ అంటే ఒక్క కులం కాదు. తెలంగాణ అంటే సబ్బండ వర్గాల సమైక్యత. తెలంగాణ అంటే పరస్పర గౌరవం. తెలంగాణ అంటే ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు.రాజకీయ పదవుల కోసం కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారు. చరిత్ర తెలియక మాట్లాడేవారు చరిత్రను చదువుకోవాలి. తెలిసి కూడా కులాల పేరుతో విషం చిమ్మేవారు తమ రాజకీయ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి.ఒక్క మాటలో చెప్పాలంటే రెడ్లను తిట్టి బీసీలను ఉద్ధరించలేరు. బీసీలను తక్కువ చేసి రెడ్లను గౌరవించలేరు. అన్ని కులాలను గౌరవించినప్పుడే తెలంగాణ ఆత్మగౌరవం నిలబడుతుంది.జై తెలంగాణ జై సబ్బండ వర్గాల ఐక్యత అంటున్న రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టెంగారి మాధవరెడ్డి.

తుఫాన్ లో తడిసి గర్భవాతంతో పడిపోయిన నిండు చూలు గొర్రె

- సకాలంలో వైద్యం - నిలిచిన నిండు ప్రాణాలు



కోదాడ, నవంబర్ 03 (మీడియా టుడే)-: మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వలస గొర్రెలపెంపకం దారులు, మేత కోసం కోదాడ పరిసరాల్లో గొర్రెలను మేపుతూ వసతిలేక ఆరుబైటనే గొర్రెలను పెడుతున్నారు .ముసురుకు రాత్రంతా తడిసిన నిండు చూలు గొర్రె ఒకటి ఒళ్లు వేడి పడిపోయి గర్భవాతం సోకి కింద పడిపోయింది. జీవనోపాధికోసం పెంచుకుంటున్న గొర్రెల పొట్టనింపడానికి జిల్లాలు దాటి వచ్చిన పెంపకందారు వేల రూపాయల విలువైన గొర్రె అచేతనంగా పడిపోవడంతో బెంబేలు పడి కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తరలించారు. తడిసి ముద్దైన గొర్రెను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య గాలి తగలకుండా గొర్రెను రూమ్ లో పెట్టి తడి లేకుండా పొడిగుడ్డలతో తుడిచి, అల్ట్రా వయోలెట్ రెడ్ లాంప్ తో గొర్రె శరీరాన్ని వేడి పరచి అవసరమైన గ్లూకోజ్, కాల్షియం లను రక్తంలోకి ఎక్కించి సపోర్టివ్ చికిత్స అందించారు. ఉదయం పది గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల దాకా ఏకధాటిగా వైద్యం అందించిన పిదప గొర్రె శరీర వేడి పెరిగి లేచి నిలబడి నడవడం ప్రారంభించింది. ప్రాణాపాయం నుండి విలువైన గొర్రె బయటపడడంతో యజమాని సంతోషం వ్యక్తం చేశారు

సూర్యాపేట జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్ టోర్నమెంట్‌లో కోదాడ జట్టుకు ప్రథమ బహుమతి



కోదాడ, నవంబర్ 03 (మీడియా టుడే)-: తిరుమలగిరిలో నిర్వహించిన ఎస్.జి.ఎఫ్ (రా+ఖీ) సూర్యాపేట జిల్లా స్థాయి టోర్నమెంట్ అండ్ సెలెక్షన్స్‌లో అండర్-17 బాలుర విభాగంలో కోదాడ జట్టు ప్రథమ బహుమతి సాధించింది.ఈ విజయం సాధించిన జట్టులో సభ్యులుగా ఉన్న చిలుకూరు కళాశాల విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కె. శోభారాణి అభినందించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు సోమపంగు లెనిన్‌తో పాటు కళాశాల లెక్చరర్లు ఆదినారాయణ, శ్రీను, నరేష్, గోపాలకృష్ణ, సురేష్, సుధాకర్ రెడ్డి, రవీందర్, రాధిక, జ్యోతి, ప్రియాంక, నాగమణి విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో మరింత ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. క్రీడలతో పాటు చదువులోనూ రాణించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు

పాలకుర్తి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనూష నియామకం

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే నవంబర్03: పాలకుర్తి మండల కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా మహంకాళి అనూష సురేష్ నియామకమైన సందర్భంగా మంగళవారం రోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డిని,అనూష మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవులు చేపట్టిన ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేయాలని సూచించారు.పదవులు అలంకార ప్రాయం కాకుండా వాటికి వన్నె తెచ్చే విధంగా పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గ్రామాలలో ప్రజలకు చేరేలా పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని, పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోగు శ్రీనివాస్, పాలకుర్తి బ్లాక్ ఆత్మ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,పార్టీ మాజీ మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పాలకుర్తి సహకార బ్యాంకు మాజీ చైర్మన్ వీరమనేని యాకాంతరావు,జిల్లా పార్టీ నాయకులు పెనగొండ రమేష్,జలగం కుమార్,నారగోని ఎల్లయ్య గౌడు,నీరటి చంద్రయ్య,రమేష్ గౌడ్,వావిలాల గ్రామ సర్పంచ్ ఇల్లబెల్లి విమలమ్మ విజయ్ కుమార్, కోల అశ్వినీ వేణు గౌడ్,గుమ్మడిరాజు కొమురయ్య, శీల లింగయ్య, అనపర్తి బాబు, మల్లేష్,శ్రీను, సైదులు తదితరులు ఉన్నారు.



చీకోడ్ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం

వరి సాగు తగ్గించి ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలి



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం చీకోడ్ రైతు వేదికలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మామిళ్ల ప్రవీణ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి జి. సమజాత పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు వరి సాగును తగ్గించి, నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. పంటల మార్పిడి ద్వారా సాగు చేపట్టి, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఇప్పటివరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు వెంటనే తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన పెంచుకోవాలని అధికారులు కోరారు.

చెన్నారం గ్రామంలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు అండగా పట్నం నరేందర్ రెడ్డి

నోటీసులు ఇవ్వకుండా ఇళ్లు కూల్చడం దుర్మార్గం: బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

బాధితులకు తక్షణమే రూ. 5 లక్షల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

ప్రభుత్వం దిగిరాకపోతే కలెక్టరేట్ ముట్టడికి వెనుకాడం: మాజీ ఎమ్మెల్యే హెచ్చరిక


కోస్గి మీడియా టుడే నవంబర్ 03: కొడంగల్ నియోజకవర్గం, కోస్గి మండలం చెన్నారం గ్రామంలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తక్షణమే అండగా నిలవాలని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కనీస ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, నిలువ నీడ లేకుండా పేదల ఇళ్లను కూల్చివేయడం అత్యంత దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. బాధితులకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వమే ఉచితంగా స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన ఆదేశించారు. మాజీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కోస్గి మున్సిపల్, మండల బీఆర్ఎస్ నాయకులు మంగళవారం చెన్నారం గ్రామాన్ని సందర్శించి, బాధితులకు మద్దతుగా నిలిచారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. చలికాలం ప్రారంభవుతున్న తరుణంలో చిన్న పిల్లలు, వృద్ధులతో ఉన్న నిరుపేద కుటుంబాలను రోడ్డున పడేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. బాధితులకు ప్రత్యామ్నాయ నివాస సౌకర్యం కల్పించడంతో పాటు, తక్షణ ఉపశమనంగా ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని, అంతకంటే ముందే పేదలపై జులూం ప్రదర్శిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. అధికారులు మానవతా దృక్పథంతో, న్యాయపరంగా వ్యవహరించాలని.. లేనిపక్షంలో బాధితుల పక్షాన నిలబడి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గారి నాయకత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు మరియు కలెక్టరేట్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు.చెన్నారం మాజీ సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ.. ఏ ఒక్క పేద కుటుంబం కూడా ఇల్లు లేక రోడ్డున పడకూడదన్నదే తమ ఆశయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోస్గి ఇంచార్జ్ టి. వెంకట్ నర్సింలు, ఉసెనప్ప గౌడ్, తిరుపతి, వెంకటేష్, పోశప్ప, చెన్నారెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బాలరాజు, రఘు,మొగులప్పమరియు ఇండ్లు కోల్పోయిన బాధితులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

జిల్లా మైనారిటీ అధికారి ఎంఏ రషీద్...

నారాయణపేట బాలుర మైనారిటీ గురుకుల పాఠశాలలో తనిఖీలు

మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట:



నారాయణపేట, నవంబర్ 3, మీడియా టుడే ప్రతినిధి విద్యార్థులకు సరిపడా నాణ్యమైన భోజనము అందించాలని జిల్లా మైనారిటీ అధికారి ఎంఏ రషీద్ ఆదేశించారు. మంగళవారం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ సొసైటీ బాలుర గురుకుల నారాయణపేట పాఠశాలను జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం సరుకులు స్టాక్ రిజిస్టర్ ద్వారా ఉన్న స్టాకును తనిఖీ చేసి నాణ్యమైన సరుకులు కొనుగోలు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు విద్యను అందించే విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ విద్యార్థులకు పెద్దపీట వేసిందని వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువజనకాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగాకలిసినరాష్ట్రకార్యదర్శిఅంజని

నేలకొండపల్లి నవంబర్ 3 మీడియా టుడే ప్రతినిధి



ఢిల్లీ లోని ఇందిరా భవన్ లో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి గిర్రిపోతుల అంజని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ పరిస్థితి ఏ విధంగా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోయువజన కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన చెప్పినట్టు అంజని తెలిపారు.

మహమ్మదాపూర్, ఉమ్మాపూర్ శివారులో భూభారతి రీ సర్వే

భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రీ సర్వే కీలకం

రైతుల భూముల హద్దులు, రికార్డుల పరిశీలన

పిట్టల క్రాంతి కుమార్
మీడియా టుడే సిద్దిపేట జిల్లా




హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్, ఉమ్మాపూర్ గ్రామాల శివారు ప్రాంతాల్లో మంగళ వారం భూభారతి కార్యక్రమంలో భాగంగా భూముల రీ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, సర్వే అధికారులు క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి సర్వే ప్రక్రియ చేపట్టారు. భూముల హద్దులను గుర్తించడం, భూ రికార్డుల్లో ఉన్న వివరాలను క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోల్చడం, భూ సంబంధిత సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం భూభారతి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. భూముల వివరాల్లో ఏవైనా తప్పులు లేదా వ్యత్యాసాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడంతో పాటు భూ వివాదాలను తగ్గించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడటమే లక్ష్యంగా రీ సర్వే చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రుక్మిణి, డీఐ బాలయ్య, మండల సర్వేయర్ లక్ష్మీనారాయణ, గ్రామ పాలనాధికారి మహేష్, లైసెన్స్ సర్వేయర్ తిలక్, మహమ్మదాపూర్ గ్రామ సర్పంచ్ జిల్లాల తిరుమల, డీసీసీ కార్యదర్శి మామిడి తిరుపతి, వార్డు సభ్యుడు కాసర్ల ఐలయ్య, పొన్నం రవి, నరసింహారెడ్డి, పొన్నం రమేష్, తప్పెట తిరుపతిరెడ్డి, అక్కు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మురసుతుఫానుప్రభావంతో పంటనష్టపోయినరైతులనుఆదుకోవాలి

అధికారులువెంటనేపంటనష్టం అంచనావేయాలి

బి ఆర్ ఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య

నేలకొండపల్లినవంబరు3మీడియా టుడే ప్రతినిధి



మురసు తుఫాను ప్రభావంతో నేలకొండపల్లి మండల వ్యాప్తంగా వరి పంటలు నేలకొరిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.ఆరుగాలం కష్టపడి సాగు చేసిన వరి పంట చేతికొచ్చే సమయంలో తుఫాను ప్రభావంతో నేలకొరగడంతో రైతులు పంట నష్టపోయి తీవ్ర ఆందోళనకు గురయ్యాలని నేలకొండపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పేర్కొన్నారు. అధికారులు వెంటనే వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులుపంట సాగు కోసం వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి, రేయింబవళ్లు కష్టపడి పండించిన పంట ప్రకృతి వైపరీత్యం కారణంగా దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరి పంటలు నేలకొరగడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆయనవాపోయారు.ప్రభుత్వ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు 40 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బ్రహ్మయ్య కోరారు. రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జిల్లాలో బియ్యం వ్యాపారులు దుకాణల యజమానులు తమదుకాణాలలో వినియోగదారులకు కనిపించే విధంగా ధరల పట్టికను ఏర్పాటు చేయాలి

జిల్లా పౌరసరఫరాల అధికారి టి కిరణ్ కుమార్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే నవంబర్ 3



జిల్లాలోని బియ్యం వ్యాపారులు ,కిరాణాదుకాణాల యజమానులుత మదుకాణాల్లో వినియోగదారులకు స్పష్టంగా కనిపించే విధంగా బియ్యం ధరల పట్టికలను తప్పనిసరిగా ప్రదర్శించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి టి కిరణ్ కుమార్ఆదేశించారు.మంగళవారం ఐడివోసీలో పౌర సరఫరాల అధికారి కార్యాలయంలోబియ్యం వ్యాపారులు, కిరాణా అసోసియేషన్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే బియ్యాన్ని విక్రయించాలని స్పష్టం చేశారు.నిర్ణీత ధరల కంటే అధికంగా వసూలు చేసినా, ధరల పట్టికలు ప్రదర్శించకపోయినా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు.లిబియ్యం రకాల వారీగా గరిష్ట విక్రయ ధరలు"లిబీపీటీ / కేఎన్ఎం రకం -- కిలో రూ.66లిలిఆర్ఎన్ఆర్/తెలంగాణ సోనా -- కిలో రూ.74లిలిలిహెచ్ఎంటీ / జేఎస్ఆర్ -- కిలో రూ.79ప్రతి దుకాణంలోనూ పై ధరల వివరాలతో కూడిన పట్టికలను వెంటనే ఏర్పాటు చేయాలని, నాణ్యమైన బియ్యాన్ని నిర్ణీత ధరలకే వినియోగదారులకు అందించాలని వ్యాపారులకు సూచించారు.వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వ్యాపారులందరూ ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లాపౌర సరఫరాల సంస్థ డిఎం రాములు,తూనికలు కొలతల అధికారి శ్రీలత, మార్కెటింగ్ అధికారి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అధికారులు,పౌర సరఫరాల శాఖ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు, రైస్ ట్రేడర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

అదనపు కలెక్టర్ విజయంధర్ రెడ్డి

మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: నవంబర్ 03



అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల బియ్యం విక్రయ ధరలు ప్రభుత్వంనిర్ణయించిన గరిష్ట విక్రయ ధరలు:- తెలంగాణ బిపిటి బియ్యం: కిలో రూ. 66- తెలంగాణ సోనా బియ్యం: కిలో రూ. 74- తెలంగాణ శ్రీరామగోల్డ్ బియ్యం: కిలో రూ. 79రైస్ మిల్లర్లు, రైస్ ట్రేడర్లు, హోల్‌సేల్ డిపో నిర్వాహకులు, రిటైలర్లు నిర్ణయించిన గరిష్ట ధరలకు మించకుండా బియ్యం విక్రయించాలని సూచించారు. వినియోగదారుల నుంచి నిర్ణయించిన ధరల కంటే అధిక మొత్తాన్ని వసూలు చేయరాదని స్పష్టం చేశారు.నిర్ణయించిన ధరలకు విరుద్ధంగా అధిక ధరలకు బియ్యం విక్రయించినట్లు గుర్తించిన పక్షంలో, సంబంధిత వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఇంత వరకు జిల్లాలో 10 క్రిమినల్ కేసులు నమోదు చేశామని, జిల్లా సరఫరాల అధికారి మరియు సివిల్ సప్లై అధికారులు ప్రతి రోజు తనిఖీ లు చేపడుతున్నారని తెలిపారు.ప్రజలకు న్యాయమైన ధరలకు బియ్యం అందేలా సంబంధిత వ్యాపారులు నిర్ణయాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.అదే విధంగా ప్రతి రిటైల్ మరియు హోల్ సేల్ వ్యాపారి వారి షాప్ ముందు ధరల పట్టిక ఏర్పాటు చేయాలని అన్నారు.

పర్వతగిరిలో 30 మంది లబ్ధిదారులకు ఎగ్ కార్టుల పంపిణీ

మాజీ మంత్రి ఎర్రబెల్లి, రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర

ఎన్ ఇ సి సి చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు చేతుల మీదుగా అందజేత.

పర్వతగిరి నవంబర్ 3, వీడియో టుడే



నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో పర్వతగిరి మండలానికి చెందిన సుమారు 30 మంది లబ్ధిదారులకు ఎగ్ కార్డులను పంపిణీ చేశారు. పర్వతగిరిలోని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర, నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని లబ్ధిదారులకు ఎగ్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడిగుడ్డులో శరీరానికి అవసరమైన నాణ్యమైన ప్రోటీన్లతో పాటు విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా పిల్లల శారీరక ఎదుగుదలకు, కండరాల అభివృద్ధికి, శరీరానికి అవసరమైన శక్తిని అందించడంలో కోడిగుడ్డు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మనోజ్ గౌడ్, రాజేశ్వరరావు, మాడుగుల రాజు, దుర్గారావు , బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ రక్షణ సేన గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా సోను భాయ్ (రాకేష్ గైక్లాడ్) నియామకం!

గ్రేటర్ హైదరాబాద్‌లో పార్టీ బలోపేతమే లక్ష్యం.. రాబోయే జీహెచ్ఎంసీ

ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేస్తాం: రాకేష్ గైక్లాడ్

హైదరాబాద్, నవంబర్ 03 (మీడియా టుడే):



తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా రాకేష్ గైక్లాడ్ (సోనూ భాయ్) నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. తన జన్మదినం సందర్భంగా పార్టీ కీలక బాధ్యతలు అప్పగించిన కల్వకుంట్ల కవితకు రాకేష్ గైక్లాడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తెలంగాణ రక్షణ సేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో జీహెచ్ఎంసీ పై తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను ఎగురవేయడమే తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. యువత రాజకీయాల్లోకి వచ్చి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలకు బీసీ అభ్యర్థులను ప్రకటించడం తెలంగాణ రక్షణ సేన పార్టీ సామాజిక న్యాయానికి ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు. కల్వకుంట్ల కవిత నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత, అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.తన జన్మదినం సందర్భంగా పార్టీ కార్యాలయంలో కల్వకుంట్ల కవిత ఆశీర్వాదాలు తీసుకోవడం, అదే రోజున గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా నియామక బాధ్యతలు స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందని రాకేష్ గైక్లాడ్ తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మౌనిక నరేష్, సయ్యద్ అబూబకర్ బిన్ జాఫర్ , సిర్పుల రవికాంత్, నంద్యాల అనిల్ కుమార్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్లంకిలో ఐకేపీ సెంటర్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం

యాదాద్రి భువనగిరి మీడియా టుడే,నవంబర్ 03
రామన్నపేట,ప్రతినిధి




మంగళవారం రోజు వెల్లంకి గ్రామంలో ఐకేపీ సెంటర్లను శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ వేముల వీరేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అని తెలిపారు.గ్రామీణ మహిళా సాధికారతే లక్ష్యంగా,స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఈ ఐకెపి కేంద్రాల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు,రుణ సదుపాయాలు మరింత చేరువ అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్,వెల్లంకి గ్రామ అధ్యక్షులు అయితిపాముల పెద్దులు,మండల నాయకులు గంగుల రాజిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి,శివాలయం చైర్మన్ గంజి నర్సింహ,వార్డు సభ్యులు గంజి భాస్కర్,ఆత్మ కమిటీ డిస్ట్రిక్ట్ డైరెక్టర్ కనుతాల భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు, ఐకెపి సిబ్బంది,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ ట్రాక్టర్లతో వాణిజ్య రవాణా

మూడు ట్రాక్టర్లు సీజ్ చేసిన రవాణాశాఖ అధికారులు"

జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్


జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే నవంబర్ 3



వ్యవసాయ అవసరాలకోసంవినియోగించాల్సిన ట్రాక్టర్లతో వాణిజ్య రవాణా చేపడుతున్న వారిపై భూపాలపల్లి రవాణాశాఖ అధికారులుచర్యలుచేపట్టారు. వ్యవసాయ ట్రాక్టర్లను కమర్షియల్ అవసరాలకు ఉపయోగిస్తూ మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు.పట్టణంలోనిమంజూరు నగర్,బాంబులగడ్డ ప్రాంతాల్లో రవాణాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అవసరాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న ట్రాక్టర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తూ మట్టి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు.దీంతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మూడు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి సీజ్ చేశారు.ఈ తనిఖీల్లో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఫహిమసుల్తానా, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.వ్యవసాయ ట్రాక్టర్లను వాణిజ్య రవాణాకు వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై తనిఖీలు కొనసాగిస్తూ చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు.

రజకుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి: రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న బాలాపూర్ బాల్ రాజ్

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 03 న్యూస్::



ముసారాంబాగ్‌లోని రజక కమ్యూనిటీ హాల్‌లో ఈరోజు రజక సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కులు, అభివృద్ధి తదితర అంశాలపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో బాలాపూర్‌కు చెందిన బాల్ రాజ్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో రజక సామాజిక వర్గం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, వృత్తిపరమైన సవాళ్లు, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి పలు కీలక అంశాలపై చర్చించారు. తరతరాలుగా సంప్రదాయ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న రజక కుటుంబాల అభ్యున్నతికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.రజకులందరూ ఐక్యంగా ఉంటూ తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు సాగాలని, సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.రజక సామాజిక వర్గ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బాలాపూర్ బాల్ రాజ్ పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది.

వికటించిన వైద్యం బాలింత మృతి

అచ్చంపేటలో ప్రవేట్ ఆసుపత్రిలో అరాచకాలు.

అంబేద్కర్ కూడలి వద్ద టిఆర్పి మహాధర్నా బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని డిమాండ్.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (నవంబర్ 3):

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని భవాని తల్లి పిల్ల ఆసుపత్రిలో ఐదు రోజుల క్రితము అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం పోలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన దొడ్డు పద్మ భర్త శేకేర్ యాదవ్ అనే గర్భిణీ స్త్రీ డెలివరీ కోసమై ఆసుపత్రిలో చేరడం జరిగింది అక్కడ ఉన్న డాక్టర్లు ఆపరేషన్ ద్వారా మగ శిశువుకు జన్మహించిన తల్లికి డిశ్చార్జి సమయంలో డాక్టర్ ప్రవంతి ఇంజక్షన్ ఇవ్వడం ద్వారా ఇంజక్షన్ ప్రభావంతో బాలింతకు బిపి పెరగడం బిపి కంట్రోల్ కాకపోవడంతో నాగర్ కర్నూల్ గాయత్రీ హాస్పిటల్ కు రిఫర్ చేసి అక్కడి నుండి మెరుగైన వైద్యం కొరకై హైదరాబాద్ ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి భవాని హాస్పిటల్ సూచించడంతో బాలింత నిన్న సాయంత్రం మృతి చెందడం జరిగింది. ఈ విషయంపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ శ్రేణులు యాదవ కుల సంఘాలను ఏకం చేసుకుని నిర్లక్ష్యం వహించిన హాస్పిటల్స్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈరోజు ఉదయం 8 గంటలకు హాస్పిటల్ ముందు చనిపోయన బాలింత శవంతో ధర్నా చేపట్టడంతో పోలీస్ జోక్యం చేసుకొని విచక్షణముగా బాలింత డెడ్ బాడీని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతురాలి కుటుంబ సభ్యులు బంధువుల తో కలిసి అంబేద్కర్ చౌరస్తా దగ్గర టిఆర్పి ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బీసం ఆంజనేయులు మాట్లాడుతూతెలంగాణ ఏర్పాటు నుండి నీళ్లు నిధులు నియామకాలు మెరుగైన ఆరోగ్యం వైద్య సేవలకు అనేక ఉద్యమాలు చేపట్టిన ప్రభుత్వాలు మారడం తప్ప ప్రజలకు మెరుగైన వైద్యం దొరకడం లేదని, ముఖ్యంగా నాగర్కర్నూల్ జిల్లా ముఖ్యమంత్రి నియోజకవర్గంలో 11 ప్రైవేటు ఆసుపత్రులు అనుమతులకు అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దోచుకుంటున్నాయని ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని వీటిపై డిఎంహెచ్వో తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అచ్చంపేటలో ఉన్న వంద పడకల ఆసుపత్రిలో తగిన సిబ్బందిని పెట్టి బడుగు బలహీన వర్గాలకు మెరుగైన వైద్యాన్ని అందించుటకు సహకరిస్తూ ప్రభుత్వ ఉద్యోగ పనిచేసిన డాక్టర్లే ప్రైవేటు హాస్పిటల్లను నిర్వహించడం చట్టబద్ధంగా విరుద్ధమని, ఇలా వ్యక్తిగత హాస్పిటల్ నిర్వహించేవారికి ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేసే అర్హత లేదని డిమాండ్ చేస్తూ మృతి చెందిన బాధితులకు కోటి రూపాయల రాష్ట్ర పరిహారం ప్రకటించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్చార్జి గాలిపూడి గీత, నాగర్కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారామోని నరేష్ యాదవ్, అచ్చంపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శైలజ, బలుమూరు మండల అధ్యక్షులు అమరేందర్ గౌడ్, అచ్చంపేట పట్టణ అధ్యక్షులు నిరంజన్,రమేష్ మరియు యాదవ సంఘం నాయకులు యాదవ బిడ్డలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అక్కన్నపేట్ మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలి

గౌరవెల్లి ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలిలి

మంద పవన్, సీపీఐ జిల్లా కార్యదర్శి.

సిద్దిపేట జిల్లా మీడియా టుడే ప్రతినిధి
కుంట సత్తయ్య ,నవంబర్ 3



అక్కన్నపేట్ మండలంలోని కుందన్ వానిపల్లి, చౌటకుంటతండా, గౌరవెల్లి గ్రామాల్లో ఎండిపోయిన వరి పంటలను ఈ రోజు సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ సీపీఐ బృందంతో కలిసి పరిశీలించారు. పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతుల ఆవేదనను ప్రభుత్వం వెంటనే గుర్తించాలని కోరారు.రైతులకు తక్షణ పంట నష్టపరిహారం అందించి, అక్కన్నపేట్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, గౌరవెల్లి ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బొడిగేపల్లి గ్రామాన్ని కూడా సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.

పశు సంపద సంరక్షణే ధ్యేయంగా దూడలకు నట్టల నివారణ కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,నవంబర్ 03:రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట మండలం కుంకుడుపాముల గ్రామంలో పశుసంపద సంరక్షణే ధ్యేయంగా దూడలకు నట్టల నివారణ మందులు వేసే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.?గ్రామ సర్పంచ్ గొలుసుల సత్తయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి దోమల ముత్తయ్య పాల్గొని దూడలకు నట్టల నివారణ మందుల ప్రాముఖ్యతను వివరించి,తగిన చికిత్స అందించారు.?ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొక్క శ్రీనివాస్ రెడ్డి,వలిగొండ పరశురాములు తదితర రైతులు పాల్గొన్నారు.

యువతలోని ప్రతిభను వెలికితీసేందుకే యువజన ఉత్సవాలు

అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్



నిర్మల్ పట్టణం: శాంతినగర్:మీడియా టుడే సబ్ ఎడిటర్ నవంబర్ 03, 2026

యువతలో దాగి ఉన్న సృజనాత్మకత, కళా నైపుణ్యాలను వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకే జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాథోడ్ రమేష్ అన్నారు.మంగళవారం సోఫీనగర్‌లోని స్థానిక జె.వి.ఎన్.ఆర్. ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు--2026లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక పోటీలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఇటువంటి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. స్వామి వివేకానందుని ఆశయాలు, సందేశాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని, ఆయన బోధనలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జానపద బృంద గానం, జానపద బృంద నృత్యం, నాటిక, చిత్రలేఖనం, కవితా రచన తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఆయా విభాగాల్లో ప్రథమ బహుమతి సాధించిన విజేతలు రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీల్లో నిర్మల్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సేవల శాఖ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ వినోద్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి, న్యాయ నిర్ణేతలు జోసఫ్ బాబురావు, ఎట్టెం రజిత, సౌమ్య, మధు, మెట్టు రవి, కొండూరు పోతన్న, విశ్వనాథ్ వర్మ, చెనిగారపు నాగరాజు, వేణుగోపాల్, ఎర్రన్న, రఫిక్, పేట కార్యదర్శి భూమన్న, రవీందర్, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడిని కరువు మండలంలో గుర్తించాలని సీఎంకు విజ్ఞప్తి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , నవంబర్ 03



ఎల్ నినో ప్రభావంతో కరీంనగర్ జిల్లా పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న చిగురుమామిడి మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, కరువు పరిస్థితుల కారణంగా ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఈ నేపథ్యంలో చిగురుమామిడి మండలానికి కూడా కరువు మండలాలుగా గుర్తించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి లేఖ రాసినట్లు తెలిపారు.ఎల్ నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ఆయా మండలాల్లో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడిందని, రానున్న రోజుల్లో తాగునీటి సమస్యలు సైతం ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయని మంత్రి తన లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఇప్పటికే రెండు మండలాలను మాత్రమే కరువు మండలాలుగా గుర్తించారని, మిగిలిన ఐదు మండలాల్లోనూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. చిగురుమామిడి మండలంలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని ఈ రెండు మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు.తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తమ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ ఆయా మండలాలు, గ్రామాల్లో ప్రజలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారని తెలిపారు.ప్రజలు,రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ జిల్లా పరిధిలోని చిగురుమామిడి మండలాలను కరువు మండలాలుగా గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నిరుపేదలకు అండగా మబ్బు అబ్బాస్ ఫౌండేషన్

ఆలేరు ఆర్సీ,నవంబరు03/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం రహీంఖాంపేట గ్రామానికి చెందిన గంధమల్ల ఉపేందర్ తండ్రి నర్సయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా నిలుస్తూ 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గంధమల్ల మహేష్, విజయ్, మచ్చగిరి, యాదగిరి, చింటూ, జశ్వంత్,సాయి, మధు,జగదీష్, యాదగిరి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నవంబరు15న నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

రైతు సంఘం అఖిలభారత జాతీయ 36వ రైతు మహాసభలు

సెప్టెంబర్15 నుండి18 వరకు నల్లగొండలో

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు,

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు



ఆలేరు ఆర్సీ, నవంబరు03/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం మంగళవారం రోజున సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మోటకొండూరు బస్టాండు ఆవరణలో రైతు సంఘం జాతీయ మహాసభల సందర్భంగా ఈనెల 15న నల్గొండలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగని జయరాములు మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు సంయుక్తంగా పాల్గొని మాట్లాడుతూ నవంబర్ 15న లక్ష మంది రైతులతో నల్లగొండలో భారీ ప్రదర్శన ఉంటుందని భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని రైతులు వ్యవసాయ కార్మికులు కర్షకులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో బీడు భూములకు సాగునీరు అందించే ప్రాజెక్టుల కోసం పోడు భూములకు పట్టాలు కౌలు రైతులకు న్యాయం చేయాలని పంట రుణాలు నాణ్యమైన ఎరువుల విత్తనాల సరఫరా చేయాలని నేటికి రుణమాఫీ అమలుకానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని పెండింగ్ రైతు భరోసా నిధులను ఇవ్వాలని వారు అన్నారు. పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలని వ్యవసాయానికి సబ్సిడీలను పెంచాలని రైతులను రుణ విముక్తులను చేయాలని రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.వివిధ అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ప్రభుత్వం చేసే భూ సేకరణకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని రైతుల పక్షాన నిరంతరం రైతు సంఘం పోరాటం సాగిస్తున్నారని ఎలినినో ప్రభావంతో రాష్ట్రమంతటా చలికాలంలో వేసవికాలాన్నీ తలపిస్తున్నదని వర్షాకాలంలో వేసిన పంటలు భూగర్భ జలాలు నీటిమట్టం తగ్గి తీవ్రంగా పంట నష్టపోయారని రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సిపిఎం పార్టీ మండల నాయకులు బందెల పోచయ్య సిహెచ్ రోమన్ వద్దేబోయిన మహేందర్ చెరుకు అనిల్ చీరాల ఉపేందర్ రైతులు బావండ్లపల్లి వెంకటేష్ పాపయ్య వంగపల్లి మచ్చగిరి అయిలరెడ్డి శ్రీనివాస్ రాములు యాదయ్య నరసింహ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు అభివృద్ధికి మరో మైలురాయి అయినా ఆడిటోరియం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

ఆడిటోరియం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి.. అధికారులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశం...

నాణ్యతలో రాజీ వద్దు.. అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే..

ప్రజలకు అందుబాటులో ఆధునిక వసతులు.. ఆడిటోరియం పనులపై ఎమ్మెల్యే సమీక్ష...



తొర్రూరు, నవంబర్ 3 (మీడియా టుడే)

పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం పనులను పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలపై సమీక్షించారు.ఆడిటోరియం నిర్మాణం పూర్తయితే పట్టణ ప్రజలకు, పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజా కార్యక్రమాలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఈ ఆడిటోరియం ఎంతో దోహదపడుతుందని తెలిపారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని, ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.తొర్రూరు పట్టణ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.ఎమ్మెల్యే వెంట.. మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు ముద్దసాని సురేష్, వార్డు కౌన్సిలర్లు సీనియర్ నాయకులు బాపు రెడ్డి, పెద్దగాని కళావతి సోమన్న, సంబంధిత అధికారులు, పార్టీ శ్రేణులు, యువజన నాయకులు, తదితరులు, ఉన్నారు..

జాతీయవాదుల సంగమం -- 2026లో పాల్గొన్న జగిత్యాల పూర్వ ఏబీవీపీ నాయకులు

జగిత్యాల గడ్డ రామన్న.. గోపన్న.. జిత్తన్న అడ్డ!

జగిత్యాల మీడియా టుడే-నవంబర్ 3



హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయవాదుల సంగమం -- 2026 కార్యక్రమంలో జగిత్యాల పట్టణానికి చెందిన పూర్వ ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బీవీపీ పూర్వ జాతీయ కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు గారు బీజేపీ కర్ణాటక రాష్ట్ర సహ ఇన్‌చార్జిగా జాతీయ స్థాయి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల పూర్వ విద్యార్థులు, ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు, జాతీయవాదుల ఆధ్వర్యంలో ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. కాసం వెంకటేశ్వర్లు గారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల నుంచి పాల్గొన్న పూర్వ ఏబీవీపీ నాయకులు తమ విద్యార్థి దశ నాటి జ్ఞాపకాలను, ఉద్యమ ప్రస్థానంలోని అనుభవాలను నెమరువేసుకుంటూ ఆత్మీయంగా కలుసుకున్నారు. జగిత్యాల ప్రాంతం నుంచి ఏబీవీపీలో పనిచేసిన నాయకులు ఒకే వేదికపై కలుసుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ముదిగంటి రవీందర్ రెడ్డి , పైడిపల్లి సత్యనారాయణ రావు, ాజూ రాజు, పుప్పాల సత్యనారాయణ, రాజ మనోహర్ రెడ్డి, మ్యాన మహేష్, బేజ్జంకి సంపూర్ణ చారి, బొనగిరి దేవయ్య, అన్నల్దాస్ మురళీ, పిల్లి శ్రీనివాస్, గంద్ర ప్రసాద్ రావు, శివ ప్రసాద్, జున్ను రాజేందర్, సిరిసిల్ల వేణుగోపాల్, మోత్కూరు సుధీర్, కట్ట విజయ్, భూమయ్య, శోభన్, ఒరగంటి చంద్రశేఖర్, బిట్టు, మద్దం మల్లేష్, చింత అనిల్, పదం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.జగిత్యాల గడ్డపై మొదలైన పరిచయాలు.. కాలం గడిచినా చెక్కుచెదరని అనుబంధాలు.. జాతీయవాద భావజాలంతో సాగిన ప్రయాణానికి ఈ సంగమం మరో మధుర జ్ఞాపకంగా నిలిచింది.

గద్వాలలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

పాన్‌షాపులు, బహిరంగ మద్యపానంపై ప్రత్యేక నిఘా

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (నవంబర్ 03)



గద్వాల పట్టణంలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ ,శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్,పట్టణ ఎస్ఐ కే. శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు బృందం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పాన్‌షాపులను తనిఖీ చేసి, అనుమానాస్పద కార్యకలాపాలపై ఆరా తీసింది.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని సీఐ,ఎస్ఐ తెలిపారు.

డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఉద్యోగ అవకాశాలు

టాస్క్ -- లర్నెట్ స్కిల్స్ ఆధ్వర్యంలో 30 రోజుల జీఈఈటి శిక్షణాకార్యక్రమం"

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే నవంబర్ 3:

డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతలో ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించి, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (ాూాఖ), లర్నెట్ స్కిల్స్ సంయుక్త ఆధ్వర్యంలో +జుజు (+తీుఎబఖ్వ జుఎజూశ్రీశీఖుఎఱశ్రీ‌ఎ జుఅష్ట్రుఅఎవవవత ఎతీుఅఱఅఱఅగ్ర) ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమానికి డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల యువత అర్హులని పేర్కొన్నారు.శిక్షణ వ్యవధి 30 రోజులు ఉంటుందని తెలిపారు.శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ద్వారా ధ్రువీకరణపత్రాలుఅందజేయడంతో పాటు,శిక్షణ అనంతరం ప్రత్యేక ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.అంతేకాకుండా ప్రతి అభ్యర్థికి రూ.1,500/- విలువైన లర్నర్ కిట్‌నుఉచితంగాఅందజేయనున్నారు.శిక్షణా కేంద్రం: టాస్క్ ప్రాంతీయ కేంద్రం,జయశంకర్ విగ్రహంసమీపంలోభూపాలపల్లి.కావున అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈసువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని నిర్వాహకులు కోరారు.మరిన్ని వివరాలకు కోఆర్డినేటర్ నగేష్ 8074031962 సంప్రదించండి.

అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలే

కరువు మండలంగా ప్రకటించిన ప్రకటించాలని సర్పంచుల ఏకగ్రీవ తీర్మానం

సమావేశంలో బి ఆర్ ఎస్ బిజెపి సర్పంచుల నిరసన

ఇందిరమ్మ కమిటీని రద్దు చేయాలని సర్పంచులకే పూర్తి బాధ్యతలు ఇయ్యాలని ఆందోళన

ప్రభుత్వ వైద్య అధికారి సమావేశానికి రాకపోవడం పట్ల పలువురు సర్పంచులు అభ్యంతరం

విద్యుత్ తీగలు తొలగించలని పలు సర్పంచులు ఆలోదన వ్యక్తం చేశారు

సర్వ సభ సమావేశం టిఆర్ఎస్ బిజెపి సర్పంచులు

సైదాపూర్ లో కరువు మండలంగా ప్రకటించాలని ఏకగ్రీవం తీర్మానం చేయాలి

సర్పంచులను అరెస్టుపై బి ఆర్ ఎస్ అభ్యంతరం డి. పి ఓ. వినతి పత్రం అందజేత


మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 3



సైదాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సర్వసభ సమావేశంలో పలువురు సర్పంచులు సైదాపూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు ఈ సమావేశానికి మండల స్పెషల్ ఆఫీసర్ గా జిల్లా పంచాయతీ అధికారి వి జగదీశ్వర్లు ఏకగ్రీవ తీర్మానం ద్వారా కలెక్టర్కు ప్రభుత్వానికి పంపించి వెంటనే సైదాపూర్ కరువు మండలంగా ప్రకటించాలని సర్పంచులు తెలిపారు. అనంతరం బి ఆర్ఎస్ మధ్య ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులపై ఎంపికపై తీవ్రస్థాయిలో రాజకీయ సంఘటనలపై చోటుచేసుకుంది. ప్రభుత్వం వెంటనే చేసిన ఇందిరమ్మ ఇల్లా కమిటీ వల్ల స్థానిక సర్పంచులు అధికారులు తగ్గుతున్నాయని ప్రజా ప్రతినిధులు మండిపడుతున్నారు. ఈ కమిటీలో కాంగ్రెస్ కార్యకర్తలకే ప్రాధాన్యత ఇస్తూ, స్థానిక గ్రామపంచాయతీలను, గ్రామ సభలను విమర్శిస్తున్న సర్వ సభ సమావేశంలో రాసా బాస జరుగుతుంది. ఈ కమిటీలను రద్దు చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. లబ్ధిదారుల ఎంపిక లాటరీ విధానాన్ని పక్కనపెట్టి కాంగ్రెస్ నాయకులు తమ నచ్చినట్టు లిస్టులు తయారు చేస్తున్నారని అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ నేతలు ధర్నాలు నిరసన చేపట్టారు. సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకల్లు జరిగాయని నిరుపేదలు పేదలు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ పేరుతో ఇబ్బంది పెడుతున్నారని డిపివో ఎదట సర్వసభ సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు టిఆర్ఎస్ చెందిన సర్పంచులు సమావేశంలో నేలపై కూర్చుండి నిరసన తెలుపుతున్న సందర్భంలోనే సభ ముగింపు చేసి చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ ఎంపిడిఓ యాదగిరి తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్ మండల సిబ్బంది సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

గణపురం లో రక్తపింజర

భూపాలపల్లి /గణపురం మీడియా టుడే నవంబర్ 3



గణపురం మండల కేంద్రంలో పరకాల టు ములుగు వెళ్లే దారి లో మెయిన్ రోడ్డు సమీపంలో రక్తపింజర సుమారు మీటరు నర మీటర్ల పొడవుతో రహదారిపై రోడ్డు దాటు తుండగా గ్రామస్తులు చూసి భయాందోళనతో కర్రలతో కొట్టడం జరిగింది అక్కడున్న వారుపామును ఆసక్తితో చూడడం జరిగింది

మంత్రి సొంత నియోజకవర్గంలోనే సాగునీటికి శాపం!

చెల్లెపాడు ఎత్తిపోతల పథకం నిర్వీర్యం.. నెర్రెలుబారుతున్న 750 ఎకరాల ఆయకట్టు!

రూ.47 లక్షలతో శంకుస్థాపనకే పరిమితం.. నాలుగేళ్లుగా కానరాని పునరుద్ధరణ పనులు

మోటార్లు, వైర్లు దొంగలపాలు.. పట్టించుకోని అధికారులు

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై రైతుల తీవ్ర ఆగ్రహం



చిన్నంబావి, మీడియా టుడే నవంబర్ 03:

మంత్రి జూపల్లి కృష్ణారావు సొంత నియోజకవర్గంలోనే సాగునీటి పథకాలు నిర్లక్ష్యానికి బలవుతున్నాయి. చిన్నంబావిమండలంలోని చెల్లెపాడు ఎత్తిపోతల పథకం నిర్వహణ లోపాలు, ప్రభుత్వ నిర్లక్ష్యంతో పూర్తిగామూలనపడింది. నాలుగు గ్రామాలకు చెందిన సుమారు 750 ఎకరాలకుసాగునీరు అందించాల్సిన ఈ పథకం నేడు రైతులకు ఏమాత్రం ఉపయోగపడకుండా నిరుపయోగంగా మారింది. ఒకప్పుడు పచ్చని పంటలతో కళకళలాడిన ఆయకట్టుభూములు నేడు నీరందక నెర్రెలుబారుతున్నాయి. స్వర్గీయ రామచంద్రరావు చొరవతో నెదర్లాండ్స్ సాంకేతికపరిజ్ఞానంతో ఈ ఎత్తిపోతల పథకాన్నినిర్మించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పథకం పునరుద్ధరణకు చర్యలు చేపట్టి, 2019 మార్చి 5న రూ.47 లక్షలతో పనులకు శంకుస్థాపన చేసినప్పటికీ నేటికీ పనులుపూర్తిస్థాయిలో ముందుకు సాగలేదు.శంకుస్థాపనలకే పరిమితమైన పాలనతో రైతులకు సాగునీరు అందని దుస్థితి నెలకొంది.మరోవైపు పంప్‌హౌస్‌లలో భద్రతకొరవడటంతో మోటార్లు, విద్యుత్ వైర్లు, విలువైన పరికరాలు దొంగలపాలవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఎస్సీ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షుడు మాదాసి/ మాదారి కురువ చిన్న మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం చెల్లెపాడు ఎత్తిపోతల పంప్‌హౌస్‌ను సందర్శించిన ఆయన పథకం దయనీయ పరిస్థితిని పరిశీలించారు. మంత్రి సొంత నియోజకవర్గంలోనే రైతులకు సాగునీరు అందించే పథకం శిథిలావస్థకు చేరడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.ఇప్పటికైనాప్రభుత్వం స్పందించి చెల్లెపాడుఎత్తిపోతల పథకాన్ని తక్షణమేపునరుద్ధరించి, 750 ఎకరాల ఆయకట్టుకు సాగునీరుఅందించాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్య వైఖరి కొనసాగితే రైతులనుసమీకరించి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని మాదాసి/ మాదారి కురువచిన్న మల్లయ్య హెచ్చరించారు.

ఉప్పుల ఉప్పయ్య జీవితం స్ఫూర్తిదాయకం

సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

మోతే నవంబర్ 3 (మీడియా టుడే-:)



సమ సమాజ నిర్మాణం కోసం ఉప్పుల ఉప్పయ్య ఎంతో కృషి చేశారని ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం మోతె మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన డీవైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకుడు ఉప్పుల ఉప్పయ్య సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.నిరుపేద కుటుంబంలో జన్మించిన ఉప్పుల ఉప్పయ్య అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటూ జీవితాంతం కమ్యూనిస్టుగా జీవించారని కొనియాడారు. సమాజంలో మార్పు రావాలంటే ప్రతి ఒక్కరికీ విద్య అందాలని, ముఖ్యంగా పేద కుటుంబాల పిల్లలు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన నిరంతరం తపించేవారని తెలిపారు. అనేకమంది విద్యార్థులకు చదువు చెప్పి విద్యావంతులుగా తీర్చిదిద్దారని, ఆయన కృషి, ప్రోత్సాహంతో పలువురు విద్యార్థులు నవోదయ పాఠశాలలు, గురుకులాల్లో ప్రవేశాలు పొంది ఉన్నత స్థాయికి ఎదిగారని గుర్తుచేశారు. ఎంతోమంది జీవితాల్లో విద్య ద్వారా వెలుగులు నింపిన వ్యక్తి ఉప్పయ్య అని అన్నారు.డీవైఎఫ్ఐ మోతె మండల అధ్యక్షుడిగా, కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యుడిగా ఉప్పయ్య బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహించారని పేర్కొన్నారు. ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం, ఉపాధి అందాలని పోరాటాలు చేసిన ప్రజా ఉద్యమ నాయకుడని కొనియాడారు. నిరుద్యోగ యువతకు తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని, దీనివల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటోందని ఉప్పయ్య ఆందోళన చెందేవారని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు, ఉద్యోగాలు లభించే వరకు నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేస్తూ అనేక పోరాటాలు చేశారనిగుర్తుచేశారు.సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రైతాంగం, కార్మికులు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై, వారికి నష్టం కలిగించే విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ప్రజా పోరాటాల్లో ఉప్పుల ఉప్పయ్య చురుకుగా పాల్గొన్నారని అన్నారు. పేదలు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, నిరుద్యోగ యువత హక్కుల సాధన కోసం తన శక్తిమేరకు కృషి చేశారని తెలిపారు. వ్యక్తిగత జీవితంలో అనేక కష్టాలు ఎదురైనా ప్రజా సమస్యలపై పోరాటాన్ని వీడకుండా, కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి చివరి వరకు జీవించారని పేర్కొన్నారు.ఉప్పుల ఉప్పయ్య మరణం సీపీఎం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య ద్వారా పేదల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే ఆయన ఆశయం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఉప్పయ్య ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని, ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం, ఉపాధి అందే సమాజ నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.సిపిఎం గ్రామ కార్యదర్శి కాంపాటి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, సిపిఎం మండల కమిటీ సభ్యులు కిన్నెర పోతయ్య, దోస పాటి శ్రీను, చర్లపల్లి మల్లయ్య, ఎర్ర బోయిన మల్సూర్, గుంట గాని ఏసు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వెలుగు మధు, సిరికొండ మాజీ ఎంపీటీసీ కాంపాటి వెంకన్న, ఎం సిపిఐ (యూ) జిల్లా నాయకులు వీరి వీరన్న, నాయకులు జిల్లపల్లి నాగయ్య, పొదపంగి ఈదయ్య, కాంపాటి గురవయ్య, మీసాల వెంకన్న, బానోతు గోలియా, రమేష్,కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

"ప్రజలకు అందుబాటులో.. అభివృద్ధి పథంలో ముందంజ"

మాల్ అభివృద్ధికి బెల్లి అశోక్ ప్రత్యేక చొరవ -పశువుల సంత ఆధునికీకరణకు అడుగులు..

అదనపు రేషన్ షాపు మంజూరుకు ఆర్డీవో హామీ -గ్రామాభివృద్ధే నా లక్ష్యం..

ఎన్ని అవరోధాలు ఎదురైనా వెనక్కి తగ్గేది లేదు: సర్పంచ్ బెల్లి అశోక్

యాచారం,నవంబర్3(మీడియా టుడే)



మాల్ గ్రామ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా గ్రామ సర్పంచ్ బెల్లి అశోక్ ముందుకు సాగుతున్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామపంచాయతీకి ఆదాయ వనరులను పెంపొందించే దిశగా ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, యాచారం ఎమ్మార్వో అయ్యప్పను కలిసి గ్రామంలోని పలు సమస్యలను వివరించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు .ముఖ్యంగా మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని పశువుల సంతలో గుంతలు ఏర్పడటంతో వ్యాపారులు, రైతులు, పశువుల కొనుగోలుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సంతలో మట్టి పోసి చదును చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి గ్రామాభివృద్ధి పనుల్లో భాగంగా నిబంధనల ప్రకారం మట్టి పోసి చదును చేయడంలో తప్పులేదని ఎమ్మార్వోకు సూచించినట్లు తెలిపారు.మాల్ పశువుల సంత గ్రామపంచాయతీకి ప్రధాన ఆదాయ వనరుగా ఉందని, వేలం ద్వారా ఏడాదికి సుమారు కోటి రూపాయల వరకు ఆదాయం సమకూరే ప్రాధాన్యత కలిగిన సంత అని సర్పంచ్ వివరించారు. ఇలాంటి ఆదాయ వనరును మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయితే సంత అభివృద్ధి పనులను కొందరు మట్టి మాఫియా పేరుతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని, వాస్తవాలను అధికారులకు వివరించినట్లు పేర్కొన్నారు.

అదనపు రేషన్ షాపు మంజూరుకు విజ్ఞప్తి

మాల్, మాల్ మార్కెట్, కిషన్‌పల్లి ప్రాంతాల్లో రేషన్ కార్డుల సంఖ్య అధికంగా ఉండటంతో ప్రజలు రేషన్ సరుకుల కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సౌకర్యార్థం అదనంగా మరో రేషన్ షాపును మంజూరు చేయాలని కోరగా, తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.అనంతరం ఆర్డీవో ధ్రువీకరించిన జిరాక్స్ ప్రతులను యాచారం పోలీస్ స్టేషన్ సీఐకి అందజేశారు.

ప్రజలకు అందుబాటులో.. అభివృద్ధి పథంలో ముందంజ

ఈ సందర్భంగా సర్పంచ్ బెల్లి అశోక్ మాట్లాడుతూ.. మాల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని, వ్యక్తిగత విమర్శలు, దుష్ప్రచారాలకు భయపడకుండా ప్రజల కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా 24 గంటలూ అందుబాటులో ఉంటూ పరిష్కారానికి కృషి చేస్తానని, అవసరమైతే తన సొంత నిధులను సైతం వెచ్చించేందుకు వెనుకాడబోనని తెలిపారు. అతి తక్కువ వయస్సులో సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటికీ గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామలింగం, బట్టు ప్రియాంక లింగం, మాజీ సర్పంచ్ చిన్నోళ్ల జహంగీర్ పద్మజ, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొప్పరి శ్రీనివాస్, ఈశ్వర్, సిద్దగోని యాదయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గిరి గలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త గుండ్లపల్లి మురళి, కానమోని శివ, బట్టు రాము, గొల్లపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ రైతు బహిరంగ సభకు రైతులంతా తరలిరావాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే ,నవంబర్ 3 రామన్నపేట ప్రతినిధి



రామన్నపేట మండలం నవంబర్ 15వ తేదీన నల్లగొండలో నిర్వహించే అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభల సందర్భంగా జరిగే రైతు బహిరంగ సభకు గ్రామీణ ప్రాంతాల రైతులంతా అధిక సంఖ్యలో తరలిరావాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, రామన్నపేట మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం పిలుపునిచ్చారు.అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇస్నిళ్ల,దుబ్బాక గ్రామాల్లో రైతులతో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారం కోసం,రైతుల హక్కుల సాధన కోసం జరిగే ఉద్యమాల్లో రైతులు భాగస్వాములు కావాలని కోరారు.వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రైతులంతా ఐక్యంగా తమ గొంతుక వినిపించాలని అన్నారు.నవంబర్ 15న నల్లగొండలో జరిగే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి గన్నేబోయిన విజయభాస్కర్,దుబ్బాక గ్రామ సర్పంచ్ గట్టు నర్సింహా,మండల కమిటీ సభ్యులు మేడి గణేష్ రైతు సంఘం నాయకులు మేడబోయిన శ్రీనివాస్,వల్లమళ్ళ నర్సింహా,గుడిసె లింగస్వామి,గుండాల బిక్షం,పుట్టల ఉదయ్ కుమార్, గాదె పరమేష్,గుండాల నరేష్, కొమ్ము నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఏబీఎల్ ఆడిట్ విజయవంతం

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (నవంబర్ 03)



గద్వాల ఐడీఓసీ కార్యాలయంలోని జిల్లా స్థాయి నీటి పరీక్షా ప్రయోగశాల (మిషన్ భగీరథ ఇంట్రా)లో జరిగిన ఎన్ఏ బీఎల్ (నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ క్యాలిబ్రేషన్ లేబొరేటరీస్) మంగళవారం నిర్వహించిన తనిఖీ కార్యక్రమం విజయవంతమైంది. డా.కేబీ.మంజూరన్ ల్యాబ్లో నీటి నాణ్యత పరికరాలతో పాటు అన్ని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ల్యాబ్ సూపర్ వైజర్ ఆఫీసర్ డి.కృష్ణ చైతన్య,క్వాలిటీ మేనేజర్ రాంభూపాల్ రెడ్డి, టెక్నికల్ మేనేజర్ నరేష్ కుమార్,డిప్యూటీ క్వాలిటీ మేనేజర్ జగదీష్,శాంపిల్ కలెక్టర్ అన్వర్ అహ్మద్, ల్యాబ్ అసిస్టెంట్ దేవేందర్ రెడ్డి, అటెండర్లు రామచందర్ మునీశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని

తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే పంటల సాగును ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ కలెక్టరేట్ మీడియా టుడే సబ్ ఎడిటర్ నవంబర్ 03, 2026

ఎల్నినో ప్రభావంతో భవిష్యత్తులో వర్షపాతం తగ్గి నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, రైతులు తక్కువ నీటితో సాగు చేసుకునే ఉద్యానవన పంటల వైపు మొగ్గు చూపేలా అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రస్తుతం సాగవుతున్న ఉద్యానవన పంటలు, వాటి విస్తీర్ణం, రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, సూక్ష్మ సేద్య పద్ధతుల అమలుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఎల్నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి వినియోగాన్ని తగ్గించుకుంటూ వ్యవసాయం చేసేలా ప్రోత్సహించాలన్నారు. సంప్రదాయ పంటలతో పాటు ఉద్యానవన పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలపై రైతులకు వివరించాలని సూచించారు. ముఖ్యంగా బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాలని తెలిపారు. తక్కువ నీటితో పంటలకు అవసరమైన తేమను అందించడం ద్వారా నీటిని పొదుపు చేయడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యానవన పంటలు సాగు చేసేందుకు ఆసక్తి చూపే రైతులను గుర్తించి, వారికి అవసరమైన సాంకేతిక సలహాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, బిందు సేద్య పరికరాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, గ్రామాల వారీగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రైతులు నీటి లభ్యత, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో మార్గదర్శనం చేయాలని స్పష్టం చేశారు.రైతులు తక్కువ నీటితో స్థిరమైన ఆదాయం పొందేలా ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్ తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఏడు విభాగాల్లో ఖాళీలు.. ఈ నెల 5వ తేదీ వరకు దరఖాస్తులకు అవకాశం

మర్కుక్, నవంబర్03 (మీడియా టూ డే):



మర్కుక్‌లో నూతనంగా ప్రారంభమైన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో బోధనేతర సిబ్బంది నియామకాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం మర్కుక్‌లో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించగా, పాఠశాల నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించారు.ఈ నియామకాల్లో భాగంగా ఒక సంగీత ఉపాధ్యాయుడు, ఒక కళలు మరియు చేతివృత్తుల ఉపాధ్యాయుడు, ఒక ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యా పరిజ్ఞాన విభాగం వాలంటీర్, ఒక వ్యాయామ ఉపాధ్యాయుడు, ఒక కంప్యూటర్ ఆపరేటర్, ఒక గ్రంథాలయ నిర్వాహకుడు, ఇద్దరు భద్రతా సిబ్బంది పోస్టులను భర్తీ చేయనున్నారు.సంగీత ఉపాధ్యాయ పోస్టుకు సంగీతంలో డిప్లొమా లేదా గుర్తింపు పొందిన ధ్రువపత్ర కోర్సు పూర్తి చేసిన వారికి అర్హత ఉండగా, మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత కల్పించనున్నారు. కళలు, చేతివృత్తుల ఉపాధ్యాయ పోస్టుకు సంబంధిత విభాగంలో డిప్లొమా లేదా ధ్రువపత్ర కోర్సు పూర్తి చేసి ఉండాలి. ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞాన విభాగం వాలంటీర్ పోస్టుకు ఉపాధ్యాయ శిక్షణలో డిప్లొమా, బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ లేదా ఉపాధ్యాయ శిక్షణ ధ్రువపత్రం కలిగి ఉండాలి. కంప్యూటర్ ఆపరేటర్ పోస్టుకు కంప్యూటర్లతో కూడిన వాణిజ్య శాస్త్రంలో డిగ్రీ లేదా కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ డిగ్రీ అర్హతగా పేర్కొన్నారు.అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 5వ తేదీ సాయంత్రంలోగా తమ దరఖాస్తులను సమర్పించాలని నిర్వాహకులు సూచించారు. ఉద్యోగాలకు సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తుల సమర్పణ తదితర సమాచారానికి సమతా ఎంటర్‌ప్రైజెస్ మానవ వనరుల విభాగం ప్రతినిధి తిరుపతిని 9866591126 నంబరులో సంప్రదించాలని తెలిపారు.అలాగే అభ్యర్థులు తమ దరఖాస్తులను సమతా ఎంటర్‌ప్రైజెస్.ఎస్‌డీపీఎల్‌టీఏజీమెయిల్.కామ్ అనే ఈ-మెయిల్ చిరునామాకు పంపవచ్చని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డుపై అఖిలపక్ష నేతల సమరశంఖం

శాశ్వత పరిష్కారం కోసం 108 రోజుల ఉద్యమ కార్యాచరణ

ప్రభుత్వం స్పందించకుంటే చెత్త లారీలను అడ్డుకుంటాం: తోటకూర వజ్రేశ్ యాదవ్



మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి, పన్నాల వివేకానంద రెడ్డి (నవంబరు,03):

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి అఖిలపక్షం కదం తొక్కింది. ఏళ్ల తరబడి ప్రజలను వేధిస్తున్న దుర్వాసన, పర్యావరణ కాలుష్యం, అనారోగ్య సమస్యలపై పార్టీలకతీతంగా పోరాటానికి సిద్ధమైంది. ప్రజా సంఘాలు, జేఏసీలు, కాలనీ సంక్షేమ సంఘాలను కలుపుకొని 108 రోజుల కార్యాచరణ ప్రణాళికతో ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. దశలవారీగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి సమస్యకు శాశ్వత పరిష్కారం సాధించాలని నిర్ణయించింది. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం నాగారంలోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జేఏసీ ప్రతినిధులు, ప్రజా సంఘాలు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు సమావేశంలో పాల్గొని సమస్య తీవ్రత, పరిష్కార మార్గాలపై చర్చించారు.

24 ఏళ్లుగా తప్పని కాలుష్య కష్టాలు:

ఈ సందర్భంగా తోటకూర వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ,.. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, వేలాది మంది ప్రజల జీవనానికి, ఆరోగ్యానికి సంబంధించిన కీలకమైన ప్రజా సమస్య అని పేర్కొన్నారు. 2001--02లో ఐదు మున్సిపాలిటీల చెత్త నిర్వహణ కోసం ప్రారంభమైన యార్డు ప్రస్తుతం రాష్ట్రంలోని పలు ప్రాంతాల చెత్తను స్వీకరించే స్థాయికి చేరిందన్నారు. రోజుకు సుమారు 10 వేల నుంచి 12 వేల మెట్రిక్ టన్నుల చెత్త వస్తోందని తెలిపారు. దాదాపు 24 ఏళ్లుగా మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు కాలుష్య సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పులు, ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, వివిధ పార్టీల అధ్యక్షులు, న్యాయ నిపుణులు, కుల సంఘాల ప్రతినిధులను కలిసి సమస్య తీవ్రతను వివరించనున్నట్లు చెప్పారు. అఖిలపక్ష ప్రతినిధి బృందానికి ముఖ్యమంత్రితో సమావేశమయ్యేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరనున్నట్లు వెల్లడించారు.

నగరం చుట్టూ ఆధునిక శుద్ధి కేంద్రాలు:

డంపింగ్ యార్డుకు ప్రత్యామ్నాయంగా నగరం చుట్టూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చెత్త శుద్ధి, పునర్వినియోగ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నాయకులు సూచించారు. ఒక్కో కేంద్రానికి 15 నుంచి 20 ఎకరాల స్థలం కేటాయించి, రోజుకు సుమారు 2 వేల మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేసే సామర్థ్యంతో నిర్మించాలని ప్రతిపాదించారు. వ్యర్థాల నుంచి ఎరువులు, విద్యుత్తు, ఇతర ఉపయోగకరమైన ఉత్పత్తులను తయారు చేసే విధానాలను అమలు చేయాలని కోరారు. సీపీఎం నాయకుడు పి. సత్యం మాట్లాడుతూ,.. హైదరాబాద్ నగరంలో రోజుకు సుమారు 12 వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందని, నిర్వహణ లోపాల వల్ల గాలి, భూగర్భ జలాల కాలుష్యంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. నగరం చుట్టూ నాలుగు నుంచి పది ప్రాంతాల్లో ఆధునిక వ్యర్థాల శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ, రాంకీ సంస్థలకు నిధులు వెచ్చిస్తున్నప్పటికీ చెత్త పునర్వినియోగం ఆశించిన స్థాయిలో జరగడం లేదని విమర్శించారు.

కాలుష్యంపై సమగ్ర విచారణ జరపాలి:

సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్ మాట్లాడుతూ,.. రాజకీయ సంకల్పం ఉంటే డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించడం సాధ్యమేనన్నారు. వరంగల్, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో చేపట్టిన చర్యలను ఉదాహరణగా ప్రస్తావించారు. డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల్లో అనారోగ్య సమస్యలు, మరణాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని, మరణాలకు గల కారణాలను తెలుసుకునేందుకు అవసరమైన చోట పోస్టుమార్టం పరీక్షలు నిర్వహించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించనున్నట్లు చెప్పారు. నగరం చుట్టూ పది రీసైక్లింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల్లో దుర్వాసన, కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, బోరుబావుల నీటి నాణ్యతపైనా ఆందోళనలు ఉన్నాయని నాయకులు పేర్కొన్నారు. పశువులకు తాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజారోగ్యంపై కాలుష్య ప్రభావాన్ని శాస్త్రీయంగా పరిశీలించి, పర్యావరణ పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

స్పందించకుంటే చెత్త లారీలను అడ్డుకుంటాం:

108 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేయడం, ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేయడం, ప్రజా ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టాలని సమావేశంలో ప్రతిపాదించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే జవహర్‌నగర్‌లోకి ఒక్క చెత్త లారీని కూడా రానివ్వకుండా అఖిలపక్షం ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుంటుందని వజ్రేశ్ యాదవ్ స్పష్టం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించి డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్, సీపీఐ మాస్‌లైన్ నాయకుడు గడ్డం సదానందం, సీపీఎం నాయకుడు పి. సత్యం, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు మారం లక్ష్మారెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వేముల మహేశ్ గౌడ్, దమ్మాయిగూడ జేపీసీ చైర్మన్ శంకర్ నాయక్, జవహర్‌నగర్ జేపీసీ కన్వీనర్ షేక్ షావలీ, జేఏసీ నాయకులు సామిరెడ్డి, సంజీవరెడ్డి, స్వర్ణ, కేపీ చారి, తెలంగాణ రక్షణ సమితి పార్టీ అధ్యక్షురాలు మేక లలిత యాదవ్, ముప్పు రామారావు, శాంతి కోటేశ్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, ఆర్. స్వప్న విజయ్ రెడ్డి, ప్రణీత శ్రీకాంత్, రెడ్డి శెట్టి శ్రీనివాస్, మేకల కావ్య, మల్లేశ్ యాదవ్, కొండల్, కృష్ణారావు, పంగ హరిబాబు, శ్రీకాంత్ రెడ్డి, సదానంద, శంకర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు పాండాల అనురాధ, యాదగిరి గౌడ్, మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, వసుపతి రమేశ్ గౌడ్, హరి గౌడ్, శ్రీహరి గౌడ్‌తో పాటు పలువురు అఖిలపక్ష, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

24వ పద్మశాలి దసరా మేళా విజయవంతం

సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు: పున్న గణేష్ నేత - రాజకీయాల్లో సముచిత ప్రాధాన్యం దక్కాలి

అవకాశాలను అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో రాణించాలి

ఉన్నత రాజకీయ పదవుల సాధనకు సంఘాలన్నీ ఐక్యంగా పనిచేయాలి

పద్మశాలి దసరా ఉత్సవ మేళాలో చండూరు మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం



న్యూస్ రిపోర్టర్: జె. నరేందర్‌మీడియా టుడే రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఎల్బీనగర్, నవంబర్ 3 (మీడియా టుడే):

పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో నవంబర్ 1న హరిణి వనస్థలి ఆవరణలోని అనన్య ఎకో పార్కులో నిర్వహించిన 24వ పద్మశాలి దసరా మేళా ఘన విజయం సాధించిందని సంఘం అధ్యక్షుడు పున్న గణేష్ నేత తెలిపారు. మేళా విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా పున్న గణేష్ నేత మాట్లాడుతూ.. మేళా నిర్వహణ కోసం సంఘం సభ్యులంతా నెల రోజులపాటు సమష్టిగా శ్రమించి ఏర్పాట్లు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన పద్మశాలి సంఘాల జాతీయ, రాష్ట్ర, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, రాజకీయ ప్రముఖులు, మహిళా, యువజన, చేనేత సంఘాల ప్రతినిధులు, దాతలు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు.మేళాకు హాజరైన వేలాది మందికి అన్నదానం ఏర్పాటు చేసిన కర్నాటి మనోహర్ నేత, ఆయన కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నృత్య ప్రదర్శనలు చేసిన చిన్నారులు కృతి, ఖ్యాతి, లాస్య, రంగన్న బృందాన్ని అభినందించారు. మహిళలు, చిన్నారులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందించిన పడాల రవీందర్‌ను ప్రత్యేకంగా అభినందించారు.పద్మశాలిల ఐక్యతే సమాజ అభివృద్ధికి పునాది అని, ఐకమత్యంతోనే రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించగలమని చండూరు మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అన్నారు. రాజకీయాల్లో పద్మశాలి సమాజానికి సముచిత గుర్తింపు, ప్రాధాన్యం దక్కాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎక్కడ ఏ అవకాశం వచ్చినా దాన్ని అందిపుచ్చుకొని ఉన్నత పదవులను సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆదివారం ఎల్బీనగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి దసరా ఉత్సవ మేళాకు ఆయన తన సతీమణితో, ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ సొసైటీ న్యూఢిల్లీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ కర్నాటి వజ్రమ్మతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ.. పద్మశాలీలు కేవలం సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ పదవులకే పరిమితం కాకుండా ఎమ్మెల్యే, ఎంపీ తదితర ఉన్నత రాజకీయ పదవులను సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ఇందుకోసం కుల సంఘాలన్నీ రాజకీయాలకు అతీతంగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఐక్యతతోనే రాజకీయ ప్రాధాన్యం

రాజకీయాల్లో పద్మశాలీలకు అవకాశాలు కల్పించేందుకు ప్రాంతీయ సంఘాలతోపాటు అఖిల భారత పద్మశాలి సంఘం కూడా ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. పద్మశాలి సమాజానికి చెందిన వ్యక్తులు ఏ రాజకీయ పార్టీ నుంచి పోటీ చేసినా సంఘాలన్నీ వారికి అండగా నిలిచి ప్రోత్సహించాలని సూచించారు. రాజకీయాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారుతున్నాయని, ఈ పరిస్థితులను అధిగమించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ పరస్పర సహకారంతో ముందుకు రావాలన్నారు. సంఘాల మధ్య సమన్వయం, నాయకుల మధ్య ఐక్యత, యువతకు ప్రోత్సాహం ఉంటేనే పద్మశాలి సమాజం మరింత ఉన్నత స్థాయికి చేరుతుందని ఆకాంక్షించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి సముచిత గౌరవం

కొత్తపేట చౌరస్తాలో నిర్మిస్తున్న టిమ్స్ ఆసుపత్రికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే ప్రాంతంలో కొండా లక్ష్మణ్ బాపూజీ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే సంకల్పంతో నాలుగేళ్లుగా కృషి చేస్తున్న 33 ఎల్బీనగర్ పద్మశాలి సంఘం నాయకుడు గణేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విగ్రహ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు.


జాతీయ స్థాయిలో పద్మశాలి మహిళకు గుర్తింపు

తన సతీమణి కర్నాటి వజ్రమ్మ గట్టుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షురాలిగా ఎన్నికైన అనంతరం తెలంగాణ దేశీలీడర్‌గా పోటీ చేసి విజయం సాధించారని, తాజాగా న్యూఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో ఆల్ ఇండియా హ్యాండ్లూమ్స్ సొసైటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా ఎన్నిక కావడం పద్మశాలి సమాజానికి గర్వకారణమని వెంకటేశం పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, వారి విజయాలు మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని అన్నారు.పద్మశాలీలు కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా వ్యాపార, వృత్తి, విద్యా రంగాల్లోనూ రాణించి ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. మన సమాజంలోని వ్యక్తులు ఉన్నత స్థానాలకు ఎదిగినప్పుడే సమాజానికి తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ పద్మశాలి జాతి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని కర్నాటి వెంకటేశం మేళా విజయవంతానికి సహకరించిన సంఘం కార్యవర్గ సభ్యులు, మహిళా, యువజన కమిటీల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేళా చైర్మన్ కౌకుంట్ల రవితేజ, ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ, సంఘం ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారుపిలుపునిచ్చారు. అనంతరం కర్నాటి వెంకటేశం, కర్నాటి వజ్రమ్మ దంపతులను పద్మశాలి సంఘం ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

మన్సూరాబాద్ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జే నరేందర్ మీడియా టూడే న్యూస్ తేదీ: 01-11-2026, మన్సూరాబాద్, హైదరాబాద్

మన్సూరాబాద్ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికమన్సూరాబాద్ పద్మశాలి సంక్షేమ సంఘం ఎన్నికలు ఈరోజు శ్రీ గంజి సత్తయ్య గారి నివాసంలోఏకగ్రీవంగా జరిగాయి.గత వారం శ్రీ గంజి సత్తయ్య గారి అధ్యక్షతన ఏర్పాటైన 5 గురు సభ్యుల సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గం వివరాలు:- వ్యవస్థాపక అధ్యక్షులు: శ్రీ గంజి సత్తయ్య- గౌరవ అధ్యక్షులు: శ్రీ గంజి వెంకటేశం- అధ్యక్షులు: శ్రీ రుద్ర లక్ష్మీ నరసింహ్మ - ముఖ్య ఉపాధ్యక్షులు: శ్రీ గంజి సుధాకర్- ఉపాధ్యక్షులు: శ్రీ అప్పం సుదర్శన్, శ్రీ గుర్రం రమేశ్, శ్రీ మారం నర్సింహా- ప్రధాన కార్యదర్శి: శ్రీ గజం సత్యనారాయణ- కోశాధికారి: శ్రీ సీత వెంకటేశం- కార్యదర్శులు: శ్రీ శిరందాసు యాదగిరేందర్, శ్రీ గుర్రం శ్రీనివాస్, శ్రీమతి చిక్కా భారతమ్మ- సంయుక్త కార్యదర్శులు: శ్రీ కొంపల్లి సుదర్శన్, శ్రీ వనం సంతోష్ కుమార్ - కార్యనిర్వాహక కార్యదర్శులు: శ్రీ వనం జగదీశ్వర్, శ్రీ ఏలే సత్యనారాయణ- కార్యవర్గ సభ్యులు: శ్రీ వంగరి సుధాకర్, శ్రీ రావోలు వెంకటేశ్వర్లు, శ్రీ చిట్టిప్రోలు శ్రీనివాస్- ముఖ్య సలహాదారులు: శ్రీ జెల్ల కోటిలింగం, శ్రీ దొంత యాదగిరి- గౌరవ సలహాదారులు: శ్రీ గంజి శ్యాంసుందర్, శ్రీ వసం నర్సింహా, శ్రీ పొట్టబత్తిని జ్ఞానేశ్వర్ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శ్రీ రుద్ర లక్ష్మీ నరసింహ గారు మాట్లాడుతూ,



మన్సూరాబాద్ లో పద్మశాలీల ఐక్యత కోసం, సంక్షేమ కార్యక్రమాల కోసం కృషి చేస్తామని తెలిపారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ, పెద్దలందరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బండ్లగూడలో 33 కెవి విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు చేయి తలిగి యువకుడు మృతి

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, నవంబర్ 3 :



జే పి కాలనీ డివిజన్ లోని బండ్లగూడ గ్రామంలో ప్రమాదవశాత్తు 33 లెవెన్ కె.వి విద్యుత్ వైర్లు చేతికి తగిలి యువకుడు మృతి చెందిన సంఘటన పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన పురుషోత్తం, గౌతమ్ కుమార్ లు అన్నదమ్ములు బండ్లగూడలో నివాసం ఉంటూ స్థానిక పారగాన్ కంపెనీలో లేబర్ కార్మికులుగా పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం 7 గంటలకు అన్న పురుషోత్తం విధులకు వెళ్లగా, గౌతమ్ కుమార్ (19) ఇంటి వద్దనే ఉన్నారు. ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో సెటిల్ ఆడుతుండగా, కాక్ ఇంటి పైన పడింది. దాన్ని తీసుకువచ్చేందుకు ఇంటి పైకి ఎక్కగా ప్రమాదవశాత్తు గౌతమ్ కుమార్ చేయి 33 లెవెన్ కె.వి విద్యుత్ వైర్లకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి పురుషోత్తంకు సమాచారమిచ్చారు. ఈ మేరకు పటాన్ చెరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 3 (మీడియా టుడే)



మిర్యాలగూడ నియోజకవర్గంలో రాబోయే ఎల్‌నినో ప్రభావం వల్ల తలెత్తే వాతావరణ మార్పులు, వ్యవసాయ రంగం, ప్రజల జీవన పరిస్థితులపై పడే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. మిర్యాలగూడ మండలం, అడవిదేవులపల్లి మండలాల్లో నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సమావేశాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎల్‌నినో ప్రభావం నివారణ చర్యలు అనే అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో ఎదురయ్యే వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంపై పడే ప్రభావాన్ని తగ్గించేందుకు రైతులకు అవసరమైన అవగాహన కల్పించాలని, సాగునీరు, తాగునీటి లభ్యత, విద్యుత్ సరఫరా, పశు సంవర్ధక, వైద్య ఆరోగ్య శాఖల పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు సమిష్టిగా భాగస్వాములై పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీహరి ని పరామర్శించిన సరితా తిరుపతయ్య

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (నవంబర్ 03)



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గద్వాల మండలం గోనుపాడు గ్రామమనికి చెందిన ఎ. శ్రీహరిని గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఽ ౧+ూ+ణజఖీూ చైర్‌పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీహరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. శ్రీహరి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ సింగారం అంజి(6వ వార్డు) బొట్టు అంజి (8వ వార్డు) ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యువ రైతుల ఆత్మీయ కలయిక



రాయికల్-మీడియా టుడే-నవంబర్ 3:

రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో మంగళవారం జిల్లాలోని పలు మండలాల యువ రైతుల సమ్మేళనం జరిగింది. ఇందులో జిల్లా ఉద్యానవన, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఉద్యానవన పంటలకు నీటి అవసరం తక్కువ మరియు నిత్య ఆదాయం ఉంటుంది. యువ రైతులు జిల్లాకే ఆదర్శం అని... మీరు చేస్తున్న కృషి నిజంగా ఆదర్శమని అన్నారు. జాతీయ ఉత్తమ మహిళా రైతు బండారి విజయ వెంకటేష్ ను మల్లపూర్ మండలం ముత్యంపేట, సిర్పూర్... కోరుట్ల మండలం ధర్మారం...సారంగపూర్ మండలం పెంబట్ల, లక్ష్మీదేవిపల్లి, ఆలూరు రైతులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫరెవల్ మిత్రబృందం, డిఏఓ భాస్కర్, డిఎచ్ఓ లత, నాబార్డ్ డిడిఎం దిలీప్, సైంటిస్ట్ తిరుపతి, ఏఓ ముక్తేశ్వర్, ఎచ్ఈఓ అన్వేష్, మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, రాజు, తిరుపతి, శేఖర్, ఆదిరెడ్డి, మల్లారెడ్డి, గంగారెడ్డి, సతీష్, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

రాయికల్-మీడియా టుడే-నవంబర్ 3:




రాయికల్ మండలం అల్లీపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి హైజంప్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్, పిడి కృష్ణప్రసాద్ లు తెలిపారు. ఈ నెల 3 నుండి 5 వరకు ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పాఠశాలల అథ్లెటిక్స్ పోటీలలో భాగంగా అండర్ 17 బాలికల విభాగంలో హైజంప్ లో శశిప్రియా రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, ఉపాధ్యాయులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

చిల్కానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి

- రెండు కాలనీల మధ్య రోడ్డు కనెక్టివిటీకి అడ్డంకులు

తొలగించాలని జోనల్ కమిషనర్‌కు వినతి

మీడియా టుడే,ఉప్పల్, నవంబర్ 03:



చిల్కానగర్ కుమ్మరికుంటలో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తాకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రెండు కాలనీల మధ్య ఉన్న రోడ్డు కనెక్టివిటీకి అడ్డంగా ప్లాట్ యజమాని కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నారని, గతంలో రోడ్డు కోసం స్థలం వదిలిపెట్టిన ప్రాంతంలో తిరిగి నిర్మాణం చేపడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులను పంపించి పరిశీలన అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, మాస శేఖర్, శ్యామ్, బంటి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ఎవరి ఘనత.. ప్రజల సమస్యలకు ఎవరిది బాధ్యత!

- నాచారం, హెచ్ఎంటీ నగర్ చెరువుల పనులపై కాంగ్రెస్--బీఆర్ఎస్ మధ్య క్రెడిట్ పోరు

- పదేళ్లలో ఏం చేశారు? ఇప్పుడే అభివృద్ధి గుర్తుకొచ్చిందా? అంటూ కాంగ్రెస్ ప్రశ్నాస్త్రాలు

- దోమలపై యుద్ధం చేస్తామన్న హామీ నుంచి మౌలిక వసతుల వరకు నేతలకు నిలదీతలు

- అభివృద్ధి పోరులో బీజేపీ ఎక్కడ? గతంలో గళమెత్తిన నాయకులు ఇప్పుడు ఎందుకు మౌనం?

ప్రత్యేక రాజకీయ విశ్లేషణ





మీడియా టుడే,ఉప్పల్, నవంబర్ 3:

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి నాచారం డివిజన్‌లో అభివృద్ధి పనుల చుట్టూ రాజకీయ వేడి రాజుకుంది. నాచారం పటేల్‌గుంట చెరువు, హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు అభివృద్ధి పనులతో పాటు డ్రైనేజీలు, రోడ్లు, పారిశుధ్యం వంటి స్థానిక సమస్యలు రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధానికి కారణమవుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ అభివృద్ధి పనుల ఘనత తమదంటే తమదని చెప్పుకుంటున్నారు. అయితే ఈ రాజకీయ మాటల మధ్య ప్రజలకు ఎదురవుతున్న అసలు సమస్యల పరిష్కారం గురించి స్పష్టత కావాలన్న అభిప్రాయం స్థానికంగా వినిపిస్తోంది.

నిధులు మావంటే మావంటున్న నేతలు!

చెరువుల అభివృద్ధికి నిధులు తమ ప్రయత్నాల వల్లే వచ్చాయని బీఆర్ఎస్ నాయకులు చెబుతుంటే, కాంగ్రెస్ నాయకులు మాత్రం ప్రస్తుత ప్రభుత్వ కృషి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారం, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ప్రయత్నాల వల్లే పనులు ముందుకు సాగుతున్నాయని పేర్కొంటున్నారు. మరోవైపు పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు చేయని అభివృద్ధి ఇప్పుడు ఎందుకు గుర్తుకొచ్చిందని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. దీనికి బీఆర్ఎస్ నాయకులు తమ హయాంలో చేపట్టిన పనులు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రయత్నాలను ప్రస్తావిస్తున్నారు. అయితే ప్రజలకు కావాల్సింది ఎవరి పేరు శంకుస్థాపన బోర్డుపై ఉంటుందన్నది కాదు. పనులు ఎప్పుడు మొదలవుతాయి? ఎప్పుడు పూర్తవుతాయి? వాటి వల్ల తమకు ఎలాంటి ప్రయోజనం కలుగుతుంది? అన్నదే ముఖ్యం. నిధుల ఘనతపై ఉన్న శ్రద్ధ పనుల నాణ్యత, గడువుపై కూడా ఉంటే ప్రజలకు మరింత మేలు జరుగుతుంది.

చెరువుల చుట్టూ ప్రచారం.. కాలనీల్లో సమస్యల సంగతేంటి?

నాచారం పటేల్‌గుంట చెరువు, హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు అభివృద్ధి పనులు స్వాగతించాల్సినవే. కానీ ఒక డివిజన్ అభివృద్ధిని రెండు చెరువులకే పరిమితం చేయలేం. కాలనీల్లో రోడ్ల పరిస్థితి, భూగర్భ డ్రైనేజీ, వర్షపు నీటి కాలువలు, మ్యాన్‌హోళ్ల నిర్వహణ, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, చెత్త తొలగింపు, పారిశుధ్యం వంటి సమస్యలపైనా దృష్టి పెట్టాలి. రాఘవేంద్రనగర్ డ్రైనేజీ సమస్య, హెచ్ఎంటీ నగర్ చెరువు పరిసరాల్లో చెత్త, దుర్వాసన, స్నేహపురి కాలనీలో వర్షపు నీరు నిలిచే సమస్యలు స్థానికంగా చర్చకు వస్తున్నాయి. ఇలాంటి సమస్యలపై ప్రజలు ఎవరిని సంప్రదించాలి? ఏ నాయకుడు బాధ్యత తీసుకుంటారు? అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపించేది ఎవరు? అన్న ప్రశ్నలు సహజంగానే ఎదురవుతున్నాయి. చెరువుల అభివృద్ధి పేరుతో సమావేశాలు, ప్రకటనలు, శంకుస్థాపనల సందడి కనిపిస్తున్నప్పుడు.. కాలనీల్లోని డ్రైనేజీ సమస్యలపై కూడా అదే స్థాయిలో చొరవ ఎందుకు కనిపించకూడదు? ప్రజలకు కావాల్సింది ప్రచార కార్యక్రమాలు కాదు.. రోజువారీ ఇబ్బందుల నుంచి ఉపశమనం.

దోమలపై యుద్ధం చేస్తామన్న హామీ ఏమైంది?

గతంలో మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ప్రచార సమయంలో చేసిన 'నన్ను గెలిపిస్తే దోమలపై యుద్ధం చేస్తా' అనే హామీని ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రస్తావిస్తున్నారు. ఆ హామీ మేరకు దోమల సమస్య ఎంతవరకు తగ్గిందని ప్రశ్నిస్తున్నారు. దోమల నివారణ అంటే అప్పుడప్పుడు ఫాగింగ్ చేయించడం మాత్రమే కాదు. మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడటం, డ్రైనేజీలను శుభ్రం చేయడం, ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవడం కూడా అవసరం. గతంలో ఇచ్చిన హామీలైనా, ప్రస్తుతం చేస్తున్న ప్రకటనలైనా ప్రజలకు కనిపించే ఫలితాలతోనే వాటి విలువ తెలుస్తుంది.

బీజేపీ నాయకులూ.. మీ గొంతు ఏమైంది?

ఇక బీజేపీ స్థానిక నాయకత్వం వైఖరిపైనా ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా చెరువులు, డ్రైనేజీలు, స్థానిక అభివృద్ధి సమస్యలపై బీజేపీ నాయకులు కూడా గళమెత్తిన సందర్భాలు ఉన్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య విమర్శలు కొనసాగుతున్న సమయంలో బీజేపీ నాయకులు కూడా తమ అభిప్రాయాలను వెల్లడించారు. మరి ఇప్పుడు అదే సమస్యలు కొనసాగుతున్నప్పుడు వారి స్వరం ఎందుకు వినిపించడం లేదు? సమస్యలు పరిష్కారమయ్యాయా? లేక రాజకీయ చర్చ తగ్గడంతో నాయకుల చొరవ కూడా తగ్గిందా? బీజేపీ నాయకత్వం ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. సమస్య ఉన్నప్పుడు ఆందోళన చేయడం, ప్రకటనలు ఇవ్వడం ఎంత ముఖ్యమో.. సమస్య పరిష్కారమయ్యే వరకు దాని వెంటపడటం కూడా అంతే ముఖ్యం. ప్రజా సమస్యల విషయంలో ఏ పార్టీకి మినహాయింపు ఉండకూడదు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల తరఫున మాట్లాడాల్సిన బాధ్యత అందరికీ ఉంది.

మూడు పార్టీలకూ ఒకటే ప్రశ్న.. ప్రజలకు కనిపిస్తున్న అభివృద్ధి ఏది?


కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి పనుల పురోగతిపై బాధ్యత తీసుకోవాలి. బీఆర్ఎస్ గత పాలనలో చేసిన పనుల వివరాలు చెప్పడంతో పాటు, ఇప్పుడు ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా పోరాడాలి. బీజేపీ కూడా గతంలో లేవనెత్తిన అంశాలను మధ్యలో వదిలేయకుండా వాటి పరిష్కారం కోసం తన పాత్రను కొనసాగించాలి. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడానికి రాజకీయ వేదికలు చాలానే ఉంటాయి. కానీ ప్రజల సమస్యల పరిష్కారానికి మాత్రం ప్రకటనలతో పని జరగదు. చెరువుల అభివృద్ధి పనులు పూర్తవ్వాలి. డ్రైనేజీ సమస్యలు తగ్గాలి. రోడ్లు బాగుపడాలి. చెత్త తొలగించాలి. దోమల బెడద నియంత్రణలోకి రావాలి. ఇవే ప్రజలకు కావాల్సిన కనీస సౌకర్యాలు. నాయకులు ఒకరినొకరు ప్రశ్నించుకోవడం తప్పు కాదు. కానీ అదే ప్రశ్నలను ప్రజలు కూడా అడిగితే సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉండాలి. ఎవరు నిధులు తెచ్చారు? ఎవరు శంకుస్థాపన చేశారు? ఎవరు ప్రచారం చేసుకున్నారు? అన్న చర్చలకంటే.. ఎవరు పని పూర్తి చేయించారు? ఎవరి హయాంలో ప్రజలకు సమస్యల నుంచి ఉపశమనం కలిగింది? అన్నదే ముఖ్యం. రాజకీయ పార్టీల జెండాలు వేరైనా, ప్రజల సమస్యలు మాత్రం ఒక్కటే. ఆ సమస్యల పరిష్కారంలో ఎవరు ముందుంటారు? ఎవరు మాటలకే పరిమితమవుతారు? అన్నది ప్రజలు గమనిస్తూనే ఉంటారు. అభివృద్ధి ఘనత కోసం పోటీ పడే నాయకులు.. ఆ అభివృద్ధి ఫలితాలను ప్రజల గడపదాకా తీసుకెళ్లడంలోనూ అదే పోటీ చూపించాలి. సురేష్ ఇడపాకమీడియా టుడే, మేడ్చల్ జిల్లా బ్యూరో ప్రత్యేక రాజకీయ విశ్లేషణ । జర్నలిస్టు

మూడు రోజుల్లో పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియను యుద్ధ ప్రాతివదికన పూర్తి చేయాలి

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 3 (మీడియా టుడే):

మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై నియోజకవర్గంలోని సర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వీడియో కాల్ ద్వారా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టి, రాబోయే మూడు రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని నాయకులు, ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తూ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి అత్యధిక ఓట్లు సాధించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ నెల 6వ తేదీన మిర్యాలగూడ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




పర్యటించనున్నారని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు వెల్లడించారు. మిర్యాలగూడ నియోజకవర్గ రూపురేఖలు మార్చేలా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి నాయకుడు, ప్రజాప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాచారం అభివృద్ధికి రూ.2.50 కోట్ల నిధులు

- పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన


మీడియా టుడే,నాచారం, నవంబర్ 03:



ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం డివిజన్ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. సుమారు రూ.2.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, కమ్యూనిటీ హాల్, స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. హనుమాన్ నగర్, సంస్కృతి హిల్స్, భక్త సమాజం, భవాని నగర్, శ్రీనగర్ కాలనీల్లో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఆకస్మిక గాలి వానలు, ఎల్‌నినో ప్రభావంతో రైతులకు నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే


మిర్యాలగూడ, నవంబర్ 3 (మీడియా టుడే):



మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రస్తుతం కురుస్తున్న ఆకస్మిక గాలి వానలు, రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ, విద్యుత్ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఆకస్మికంగా వీస్తున్న ఈదురుగాలులు, కురుస్తున్న వర్షాల వల్ల పంటలకు కలుగుతున్న నష్టాన్ని ఎప్పటికప్పుడు గుర్తించాలని, రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు గాలివానల సమయంలో విద్యుత్ అంతరాయాలు, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు, ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం, ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యత అని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి


కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్03(మీడియా టుడే):



తెలంగాణ విజన్ సెంటర్ ఆసిఫాబాద్, డాక్టర్ ప్రభాస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని తవక్కల్ ఆప్టికల్స్ సెంటర్ వద్ద ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి , మున్సిపల్ చైర్మన్ ఆకాష్ , వైస్ చైర్మన్ ఎండి అహ్మద్ లతో కలిసి రిబ్బన్ కత్తిరించి శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ శిబిరంలో పాల్గొనే రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడమే కాకుండా, అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా చేయనున్నట్లు తెలిపారు. వెనుకబడిన మారుమూల జిల్లా ప్రాంతంలో ఇలాంటి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా ప్రతి మంగళవారం జిల్లా కేంద్రంలోని తవక్కల్ ఆప్టికల్స్ సెంటర్ వద్ద ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు. అంతకముందు నిర్వాహకులు ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి అహ్మద్, కౌన్సిలర్ బాలకృష్ణ లకు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బాలకృష్ణ, నేత్ర వైద్య సహాయక నిపుణులు బి. రవీందర్, వివిధ ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మూగజీవులకు నట్టల నివారణ మందుల పంపిణీ.

మహబూబ్ నగర్, నవంబర్ 3: (మీడియా టుడే):




-మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ గ్రామ పంచాయతీ పరిధిలో ఆవు దూడలకు, గేదె దూడలకు నట్టల నివారణ మందులు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశు సంవర్ధక కార్యక్రమంలో భాగంగా వెటర్నరీ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పశువులకు నట్టల వల్ల వచ్చే వ్యాధులు రాకుండా ముందస్తుగా ఈ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భగవంత్ రెడ్డి. ఉపసర్పంచ్ గుముడాల చెన్నయ్య, వెటర్నరీ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు. రైతులు తమ దూడలను తీసుకువచ్చి మందులు వేయించుకున్నారు. పశు పోషణపై రైతులకు అవగాహన కల్పించి, ప్రభుత్వం అందిస్తున్న పశు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు.

మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన

- మాదాపూర్‌లో కొనసాగుతున్న స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో

మీడియా టుడే, ఉప్పల్,నవంబర్ 3:



మాదాపూర్ మినీ శిల్పారామంలో కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో సందర్శకులను ఆకట్టుకుంటోంది. కాశ్మీర్, ఉత్తరప్రదేశ్, ఈశాన్య రాష్ట్రాలు, కర్ణాటక, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన చేనేత వస్త్రాలు ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయి. ఎక్స్‌పోలో భాగంగా మంగళవారం శ్రీమతి సాయి గౌరి శిష్య బృందం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన విశేషంగా అలరించింది. గణేశ పంచరత్నం, నారాయణతే నమో నమో, కృష్ణ శబ్దం, శివ పాదం, కళ్యాణ రామ, మహిషాసుర మర్దిని తదితర నృత్యాంశాలను చిన్నారులు అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. ఈ ప్రదర్శనలో వేదశ్రీ, కార్తీక, అనీషా, సహస్ర, అభిరామ్, శ్రీరామ్, నవ్య, ఇషాన్వి, అదితి, త్రిశిక, జూషిత, రియా, అన్విక, అనన్య తదితరులు పాల్గొన్నారు.